Sep 65

63
71
73 89



తొలిమాట

'జ్యోతి' అభిమానులలో కళాశాలల విద్యార్థినీ విద్యార్థులది గణించదగిన వర్గం. వారికి ప్రత్యేకావకాశమిచ్చే ఒక కొత్త శీర్షికను గురించిన ప్రకటన 20-21 పేజీలలో చూడండి.

● ● ●

ప్రస్తుతం విద్యారంగంలో ఏర్పడిన అవ్యవస్థకు కారణాలు అందరికీ సుస్పష్టంగా కనబడుతున్నవే. అయినా, వాటిని గురించి ఎవరూ శ్రద్ధగా ఆలోచిస్తున్నట్టు, పట్టించుకుంటున్నట్టు లేదు. వాటిని పెద్దలకు, పిన్నలకు మరొకసారి జ్ఞాపకం చేయడానికి ఈ సంచికలో ప్రయత్నం జరిగింది. (9 వ పేజీ)

● ● ●

సమకాలిక జీవితాన్ని తమ సిద్ధాంతాలతో, ఉన్నమాలతో ప్రభావితం చేయడానికి వ్యర్థ ప్రయత్నాలు చేసిన, చేస్తున్న మనిషులు నేటి భారతదేశంలో పెక్కుమంది వున్నారు. వారిలో స్మరణీయమైన అంశాలవలెనే, విస్మరణీయమైనవి కూడా వుంటాయి వారిని గురించిన శీర్షిక ఈ సంచికతో ప్రారంభమవుతున్నది (15 వ పేజీ)

● ● ●

వచ్చే సంచికలో ప్రారంభమయ్యే కొత్త శీర్షిక గ్రంథ సమీక్ష. ప్రచురణకర్తలు తమ కొత్త ప్రచురణలను సమీక్షార్థం పంపవలసిందిగా ప్రార్థన. త్వరలో ఇటువంటిదే మరొక శీర్షిక కూడా ప్రారంభించాలని ఆలోచన వున్నది.

వి. వి. రాఘవయ్య

సచిత్ర మాసపత్రిక

బకింగ్‌హామ్‌పేట పోస్టు, విజయవాడ-2.

విడిప్రతి వెల: 75 పైసలు – సంవత్సర చందా: 9 రూపాయలు

సంపుటి 3 సెప్టెంబరు 1965 సంచిక 9



ఈనెల విశేషాలు

ముఖచిత్రం : పి. ఎ. పి. వారి

"మనుషులు - మమతలు"లో కొన్ని దృశ్యాలు



మేనేజింగ్ ఎడిటరు : వి. వి. రాఘవయ్య

ఆర్ట్ ఎడిటర్ : బాపు

సంపాదక వర్గం :

నండూరి రామమోహనరావు, ముళ్ళపూడి వెంకటరమణ, వి. ఎ. కె. రంగారావు, రావి కొండలరావు.

ఉత్తరాయణం

ఈ అణుయుగంలో, మానసికంగా ఆవేదనతో రెపరెపలాడుతున్న భిన్న మనస్తత్వాలకు. "కాగితం పువ్వు" కథ— ఒక మలయమారుతం. కథా గమనం బాగుంది. ముఖ్యంగా చివర యామిని పరివర్తన, ఆ సమయంలో శైలేంద్ర వ్యక్తిత్వం నిరూపించిన ఉత్తరం కథకి ప్రాణంపోశాయి.

కారాపాద శ్రీనివాస్, ఖమ్మంమెట్టు.

ఈ నెల జ్యోతిలోని కథలు హృదయ వీణ మీటినట్లు వున్నవి. "కాగితం పూవు" కథ మొదటినుండి చివరి వరకు బాగానే వున్నప్పటికి ముగింపు మాత్రమే చెప్పుకోతగ్గంత బాగులేదు. "ఎఱ్ఱచీర" రచించిన శ్రీరంగం రాజేశ్వరరావుగారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు. కార్టూనులు నవ్వు పుట్టించేటట్లు వున్నవి. 6వ పేజీలోని కార్టూను ప్రతి ఒక్కరిని కడుపు ఉబ్బించేటట్లు నవ్వించ గలదు. మొత్తానికి ఈ మాసపు సంచిక చాలా ఆకర్షణీయంగా వున్నదని చెప్ప వచ్చును.

కె. మనోహరబాబు, సికిందరాబాదు.

"కాగితం పువ్వు" నన్ను ఎంతగానో ఆకర్షించింది. కథ ప్రారంభం నుండి అంతం వరకు నా గురించే వ్రాసినట్లుగ వుంది. నా హృదయంలోని బాధను, భావాలను నేనే స్వయంగ ప్రకటించినట్లుగ చదివినంతసేపు అనుభూతిని పొందితిని. యామిని భర్త నుండి వెళ్ళిపోయినందుకు శైలేంద్ర బాధపడుతూ కుముదినికి చెప్పిన మాటలు నిజముగ హృదయమును కదలించి వేచినవి.

టి. స. మూర్తి, హైదరాబాదు.

ఈ మధ్యప్రదేశ్‌లో జీవించే మాకు జీవితంమీద ఆశ కలిగించేవి రెండు. (1) మీ జ్యోతి (2) ఐ. సి. హెచ్. లో కాఫీ.

బాబ్జీ, జబల్పూరు.

బాపు గారి మధ్య తొందరగా వేసేస్తున్నారల్లేవుంది. కాని ఆగస్టు సంచికలో మీరు ప్రచురించిన "ఎఱ్ఱ చీర" కథకు వారు వేసిన బొమ్మ చాలా చక్కగా వుంది. కథ కూడా కొత్త శైలితో, చాలా అందంగా వుంది. రచయితకు, మీకు అభివందనాలు. గణపతిశాస్త్రిగారి "సానెట్లు" బావుంటున్నాయి. ఇంకా కొన్నాళ్లు వేస్తారనే ఆశ.

జి. రమేష్ చౌదరి, వాల్తేరు.

ఆగస్టు జ్యోతి 'గెటప్' చాలా ముచ్చటగా ఉంది. "మార్గదర్శి" సీరియల్ బాగానే ఉంది. కథలలో చెప్పుకో తగ్గది "కాగితంపువ్వు." కథ వాస్తవానికి దగ్గరగా ఉంది. రచయిత్రి శైలేంద్ర, యామిని పాత్రలను చక్కగా పోషించారు. ఇకపోతే "ఎఱ్ఱచీర" కథ చెత్తగా ఉందని తెలియ జేయడానికి విచారిస్తున్నాను. కథలో పటుత్వం లేదు.

శ్రీమతి నిర్మలారావు, విశాఖపట్టణం.

"కాగితం పువ్వు" కథ నిజంగానే బావుంది సుమండీ! కాని, ఆ పేరే వింటే సార్ – మరీ అతక్కుండా. రెండో కథ ఉంది చూశారూ — "నాంచారమ్మ" అదీ బాగానే ఉంది. బావుగా రేవింటి మరీ అందరినీ "బాబ్జీ" అనేస్తున్నారు. దీపావళి సంచిక కోసం ఎదురుచూస్తూ ఉంటాం

వై. రాంబాబు అండ్ కాయి.
హైదరాబాద్.

"కాగితం పువ్వు" చాల బాగా ఆకర్షించింది. నిజ జీవితంలో జరిగే సంఘటనలాగా ఉన్నది "మార్గదర్శి" మెడికల్ కాలేజీ విద్యార్థులకు, విద్యార్థినులకు మార్గదర్శక మౌతున్నది. సరిక్రొత్త పంథాలో నడుస్తున్నది. రచయితకు అభినందనలు.

జి. కాంత, సీతారాంపురం,

ఆగస్టు "జ్యోతి" చాల బాగున్నది. సీరియల్ "మార్గదర్శి" ఎన్నిసార్లు చదివినా, మళ్ళీ మళ్ళీ చదవాలనే వుంది. శ్రీరంగం రాజేశ్వరరావు గారు వ్రాసిన "ఎఱ్ఱచీర" కథ, వై. రఘునాధరావుగారు వ్రాసిన "నాంచారమ్మ" నన్ను మురిపించినవి. రచయితలకు నా అభివందనలు. మంచి కథలు, సీరియల్స్ ప్రచురిస్తున్న మీకు నా శుభాకాంక్షలు.

వి. శ్రీవాణి, విశాఖపట్నం

బాపు కార్టూన్లు ప్రత్యేకాకర్షణగా వెలువడిన ఈ నెల జ్యోతి గెటప్ చాల బాగుంది. రఘునాధరావుగారి "నాంచారమ్మ" కథ మణిపూస. "కాగితం పువ్వు" కథ చదువుతూంటే పాత చింతకాయ పచ్చడి గుర్తుకు వచ్చింది. తతిమ్మావి చదువ తగ్గట్టుగా, సరదాగా వున్నవి


కనకదుర్గ, హైదరాబాద్.

ఆగస్టు సంచిక పూర్వపు సంచికల కంటె బాగుందని చెప్పక తప్పదు. జోకులు, కార్టూనులు నవ్వించి గిలిగింతలు పెట్టాయి. శ్రీ శ్రీరంగం రాజేశ్వరరావు వ్రాసిన "ఎఱ్ఱ చీర" కథ ప్రస్తుతం యువతీయువకుల అభిలాషకు ఒక చిహ్నం. ఈ రచయిత మనసులో భావాన్ని తగురీతిగా వ్యక్తపరచలేనందుకు విచారిస్తున్నా. ముఖ్యంగా ఈ కొత్త రచయితలకు ప్రోత్సాహమిస్తున్న "జ్యోతి"కి నా మనఃపూర్వక ధన్యవాదాలు.

"ఆనందమోహనక్రిష్ణ" వైజాగ్.

ఆగస్టు నెల సంచికలో "ఏదైనా సరే నే కథ వ్రాయాలి" అను హాస్య కథ బాగా వ్రాశారు పి. రాజ్యలక్ష్మిగారు. కార్టునులు చాలా బాగున్నాయి. ఆర్. సూర్యనారాయణ గారి "కలగూర గంప", "నాంచారమ్మ" కూడా చాలా బాగున్నాయి.

కె. ఆనందరావు, పాయకరావుపేట



ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఢిల్లీ ఎర్రకోటవద్ద సైనిక వందనం స్వీకరిస్తున్న ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి.

తప్పెవరిది?

విద్యార్థులదా ?.... విద్యాలయాలదా ?....

ఆగస్టు నెల పత్రికలలో మన విద్యార్థులు మరోకసారి పతాక శీర్షికల కెక్కారు. ఒకచోటకాదు, పెక్కుచోట్ల—కలకత్తా, పాట్నా, ఇండోర్, హైదరాబాదు మొదలైన నగరాలలో—విద్యార్థులు చేసిన అలజడి మొత్తం దేశానికి దిగ్భ్రాంతి కలిగించింది. ఒకచోట ట్రాము ఛార్జీల హెచ్చింపుకు నిరసనగా, మరొకచోట చదువు ఫీజును హెచ్చించినందుకు అసమ్మతిగా, ఇంకొకచోట డిటెన్షన్ విధానానికి వ్యతిరేకంగా, ఏదో కారణాన్ని పురస్కరించుకుని విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన, అల్లర్లు సాగించారు; అధికారులకు ఎదురు తిరిగారు. విద్యార్థులైతేనేం, వారికి వెనుక మద్దతుగావున్న కొన్ని సంఘ వ్యతిరేకశక్తులైతేనేం, ట్రాములను, బస్సులను, కార్లను తగులబెట్టారు. దుకాణాలనుదోచుకున్నారు. ప్రశాంత పౌర జీవితాన్ని స్తంభింప జేశారు.

ఇవి చాలా శోచనీయమైన సంఘటనలే; ఆందోళనకరమైనవే. సందేహం లేదు. విద్యాభ్యాసంమీద, విజ్ఞానార్జనమీద యావత్తు దృష్టిని, శక్తిని కేంద్రీకరించవలసిన ఈడులో, భావి పౌర జీవితానికి సుస్థిరమైన పునాదులు వేసుకోవలసిన లేత వయసులో విద్యార్థులు ఈ విధంగా పెద్దలను ధిక్కరించి, క్రమ శిక్షణను ఉల్లంఘించి, శాంతి భద్రతలకు భంగకరంగా ప్రవర్తించడం ఎంతైనా బాధాకరమే. నిజమే.

తప్పెవరిది?

కాని, ఈ పరిస్థితికి పూర్తిగా

రాజకీయ శాస్త్రావరణం

విద్యార్థులే కారకులా? వారిలో క్రమశిక్షణ నానాటికి సన్నగిలుతున్నది. ఇందుకు బాధ్యత అంతా వారిదేనా? వారి విద్యాస్థాయి క్రమేణా పడిపోతున్నది. ఈ లోపం వారిలోనే వున్నదా?

ఈ ప్రశ్నలను సానుభూతితో, సావధానంగా ఎవరూ ఆలోచించడం లేదు. విద్యాస్థాయి పడిపోతున్నదని, క్రమశిక్షణ నేలపాలవుతున్నదని నాయకుల నుంచి వినాయకుల వరకు అంతా వేదికలపై ఉపన్యాసాలు దంచేవారే. అయినా అందుకు కారణాలను ఓపికగా ఆలోచించే తీరిక ఎవరికీ లేదు. అందుకు పరిష్కార మార్గాలను ఆలోచించే కోరిక ఎవరికీ లేదు. ఇదొక విషవలయంగా సాగిపోతున్నది.

క్రమశిక్షణ, విద్యాస్థాయి తగ్గిపోవడానికి విద్యార్థుల బాధ్యత కొంతవరకు వుండవచ్చు. తమ స్వార్థ ప్రయోజనాలకోసం వారిలో అశాంతిని, అసంతృప్తిని రెచ్చగొడుతున్న రాజకీయ వర్గాలు కూడా కొన్ని వుండవచ్చు. కాని ప్రస్తుత పరిస్థితికి ప్రధాన బాధ్యతను పాలకవర్గం వహించక తప్పదు. పాలకవర్గం విద్యా విధానాలే, లేక విద్యావిధాన రాహిత్యమే ఇందుకు కారణమని చెప్పక తప్పదు.

విద్యాలయాలా ! విద్యకు లయాలా !

విద్యాలయం ఒకప్పుడు విద్యకు ఆలయంగా వుండేది. ఇప్పుడది విద్యకు లయంగా మారిపోయింది. కొన్ని మినహాయింపు లుండవచ్చు గాని, హెచ్చు భాగం మన విద్యాలయాలలో - ప్రాథమిక పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు — విద్యాభ్యాసానికి తగిన వాతావరణం కరవైపోయింది. సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో సాధ్యమైనంత ఎక్కువగా విద్యాభివృద్ధిని సాధించే పేరాశతో పాఠశాలలను, కళాశాలలను, విద్యార్థుల సంఖ్యను పెంచివేయడం జరిగింది. ఇది మంచిదే. కాని, అందుకు తగిన వసతులు, సదుపాయాలు మాత్రం మన ప్రభుత్వాలు కల్పించలేకపోయాయి. విద్యార్థులకు చాలినన్ని క్లాసురూములుండవు; చాలినంతమంది ఉపాధ్యాయులుండరు; ఉన్నవారికి విద్యాబోధనకు కావలసిన ప్రాథమిక అర్హతలైనా వుండవు; అర్హతలున్నవారికి కూడా ఉదరపోషణకు చాలిన జీతాలుండవు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సకాలంలో, సరసమైన ధరలకు అందవు. ఆ పుస్తకాలు, వుంటే విద్యార్థులకు అందుబాటులో లేని స్థాయిలో వుంటాయి; లేకపోతే తప్పుల తడకలై వుంటాయి. ఆ పుస్తకాలకంటె ముందుగా 'గైడ్' పుస్తకాలు మార్కెట్‌లోకి వస్తాయి. విద్యార్థులు అసలు పుస్తకాలను మానివేసి గైడ్ పుస్తకాలనే అభిమానిస్తారు. అదొక భారీ వ్యాపారంగా సాగిపోతున్నది. దాన్ని అరికట్టాలనే ఆలోచన అధికారులకు రాదు.

పెట్టుబడిలేని వ్యాపారం పన్నులేని ఆదాయం

ఉపాధ్యాయులు క్లాసు రూములలో చెప్పేదేమీ వుండదు. చెప్పడానికి తగిన వాతావరణం అక్కడ వుండదు. యాభై, అరవై, డబ్బయికి తగ్గని సంఖ్యలతో విద్యార్థులుండే క్లాసులో వారు సావధానంగా వినేట్లు చెప్పగలిగిన శక్తియుక్తులు ఉపాధ్యాయులకు వుండవు. ఆ వాతావరణంలో ఏం చెప్పినా విద్యార్థుల తలకెక్కడం కష్టం. అందుచేత ట్యూషన్ వ్యాపారం ప్రారంభమవుతుంది. విద్యార్థులు టీచర్ల ఇళ్ళకు వెళ్ళి పెద్ద పెద్ద జీతాలిచ్చి ట్యూషన్ చెప్పించుకుంటూరు. క్లాసులలో పాఠాలు చెప్పడంకంటె ఇదే లాభసాటిగా తయారయింది. ఫలానా సబ్జక్టులో విద్యార్థి ఉత్తీర్ణుడు కావడానికి ఆ సబ్జక్టుకు సంబంధించిన టీచరు వద్దనే చేరాలి. ఇటీవల పెట్టుబడిలేని ఈ ట్యూషన్ వ్యాపారంలో వేలకు వేలు డబ్బు సంపాదించి (ఆదాయపు పన్ను బాధ లేకుండా) చర స్థిరాస్తులను ఏర్పరచుకొన్న లెక్చరర్లు, టీచర్లు చాలామంది ఉన్నారు. ఈ సంగతి ప్రభుత్వానికి, విశ్వ విద్యాలయాధికారులకు తెలి

యదా! తెలిస్తే ఈ వ్యాపారం మాన్పించి క్లాసులలోనే సరైన కోచింగ్ ఇప్పించే ఏర్పాటు ఎందుకు చెయ్యరు? కనీసం విద్యార్థులైనా ఈ విషయంలో ఆందోళన చెందక పోవడం, చెయ్యక పోవడం శోచనీయం. వారికి విద్య రావడంకంటె పరీక్ష ప్యాస్ కావడం ముఖ్యం. ప్రశ్నా పత్రాలను ఈ మధ్య కొను గోలుచేసి లాభసాటి వ్యాపారం సాగించిన ఉదంతం ఒకటి శాసన సభలో ప్రస్తావనకు వచ్చింది. ఇలా ప్రస్తావనకురాని ఉదంతా లెన్నో జరిగి పోతూనే వున్నాయి.

విద్యానాథుడు లేడు!

ఇంకా పై స్థాయికి వెళ్ళి చూసినా, పరిస్థితి ఇంతకంటె ఆశాజనకంగా కనబడదు. మన రాష్ట్రానికి విద్యానాథుడు లేడు. శ్రీ పి. వి. జి. రాజు అస్వస్థులై ఏణ్ణర్థం దాటింది. ఇప్పటి వరకు వారి స్థానంలో మరొకరిని నియమించే ఆలోచన కార్యరూపం ధరించలేదు. ఎన్నెన్నో పరి

పాలనా బాధ్యతలతో, చిక్కులతో, చికాకులతో, ఎన్నికవివాదం సమస్యతో తల మున్కలవుతున్న ముఖ్యమంత్రే విద్యాశాఖను చూస్తున్నారు. వారికి అన్ని పనులతోపాటు అదొక పని. ఎన్నని, ఎంతకని చూడగలరు?

అవ్యవస్థిత వ్యవస్థ

రాష్ట్రంలో మూడు విశ్వవిద్యాలయాలున్నాయి. మూడింటివి మూడు దార్లు. వాటిమధ్య సమన్వయంలేదు. ఒకదానిలో మూడేళ్ళ డిగ్రీ కోర్సుకు డికెన్షన్ పద్ధతి లేదు. మిగతావాటి కున్నది. ఇలాగే మరెన్నో విభిన్న విధానాలు. వైస్‌ఛాన్సలర్ల నియామకం, రిజిష్ట్రార్ల నియామకం, సెనెట్, సిండికేట్‌ల సభ్యత్వం నుంచి దైనందిన పరిపాలనా వ్యవహారాలవరకు అన్నీ రాజకీయాలమయమే. అన్నీ అవకతవకలే.

ఇంత గందరగోళంలో మన విద్యావ్యవస్థ అవ్యవస్థితంకాక ఏమవుతుంది? విద్యార్థులకు చదువుపై శ్రద్ధ, గురువులపట్ల, అధికారులపట్ల, పౌర విధులపట్ల గౌరవ ప్రపత్తులు ఎలా కలుగుతాయి?

తాను చదవడం దేనికోసం? విజ్ఞానార్జనకోసం కాదు, అత్తెసరు మార్కులతో పరీక్షలు ప్యాసవడం కోసం. పరీక్ష ప్యాసవడం దేని కోసం? ఉద్యోగంకోసం. ఉద్యోగం సులభంగా దొరుకుతుందా? చెప్పడం కష్టం. దొరికిన ఉద్యోగానికి, తాను నేర్చిన చదువుకు సంబంధం వుంటుందా? ఉండదు. చదువు దారి చదువుది. ఉద్యోగం దారి ఉద్యోగానిది. ఈ పరిస్థితిలో విద్యార్థికి చదువుమీద శ్రద్ధ ఎందుకుండాలి?

బ్రిటిష్ కాలంనాటి విద్యా విధానమే ఇంకా కొనసాగుతున్నది. మనకు వృత్తి విద్యలకు, సాంకేతిక విద్యలకు వసతులు లేవు ఉన్నత విద్య పేరతో కళాశాలల వ్యవస్థ వున్నది. అది విద్యార్థులను నిర్మాణాత్మకమైన, సృజనాత్మకమైన కృషికి ప్రోత్సహించేదికాదు. కేవలం గుమాస్తాలను తయారుచేసే యంత్రాంగం. ఒక లక్ష్యం, ఒక గమ్యం, ఒక ప్రయోజనం లేని వ్యవస్థ. అందరూ దానికే ఎగబడతారు. విద్యాధికుల శాతం పెరుగుతున్నది. కాని దేశానికి అది ఏ విధంగా నూ ఉపయోగపడడంలేదు— పైగా నిరుద్యోగాన్ని, నిరుత్సాహాన్ని పెంచుతున్నది.


లోపం ఎక్కడుంది!

ఈ వ్యవస్థలోనే, ఈ విధానంలోనే ఏదోలోపం వున్నది. దాన్ని సంస్కరించాలి. సమూలంగా మార్చివేయాలి. మూలమట్టంగా ప్రక్షాళితం చేయాలి. విద్యార్థులకు విద్యార్జనకు తగు వాతావరణం కల్పించకుండా, విద్యా ప్రయోజనమేదో తెలియనివ్వకుండా, విద్యా ఫలితాన్ని అందనివ్వకుండా చేస్తున్నంత కాలం క్రమశిక్షణ తగ్గిపోతు

న్నదని, విద్యాస్థాయి పడిపోతున్నదని వారిని నిందించడం అనవసరం. అందుకు బాధ్యత మన పెద్దలదే, నాయకులదే, ప్రభుత్వాలదే.

ఇటీవల హైదరాబాదులో జరిగిన సంఘటనలు విషాదకరమైనవే. తీవ్రంగా గర్హించదగినవే. కాని, వాటిని మాత్రమే గర్హించి, వాటికి మూలకారణాలైన నేటి విద్యావిధానం లోని లోపాలను, అవ్యవస్థను, అవినీతిని గర్హించకుండా వుండడం క్షంతవ్యం కాదు. ఈ పరిస్థితిని మెరుగుపరచడానికి కృషి చేయక పోవడం అంతకన్నా క్షంతవ్యంకాదు.

□□□



మరువదగిన మనీషి (1)

విశ్వనాథ సత్యనారాయణ గారంత మనీషి మళ్ళీ మరొకరు జన్మించ లేదు.

అని ఆయన భక్తుల గాఢ విశ్వాసం. వారి సంఖ్య చెప్పుకోదగింది కాదుగాని, గొంతుకలు మాత్రం పెద్దవి. వారి చెక్క భజన పదిమందినీ ఆకర్షిస్తుంది. అందుచేత వారు కొద్దిమందైనా చాలామంది వున్నట్టు భ్రమ కలిగిస్తారు.

ఆయన భక్తులు తమ నమ్మకాన్ని తమకే వుంచుకుంటే బాధలేదు; ఇతరులపై కూడా దాన్ని రుద్దుతారు. ఆయన వ్రాసిన ప్రతి అక్షరం అక్షరమని, ప్రతి పద్యం హృద్యమని దబాయిస్తారు. వారికి ఆయన ప్రతి పుస్తకం మస్తకంపై ధరించవలసింది గానే కనబడుతుంది. ఆయన తిరోగమనం పురోగమనంలా, ఆయన చేసే రాద్ధాంతాలు సిద్ధాంతాలుగా కనిపిస్తాయి. ఒక్కముక్కలో చెప్పాలంటే వాంకి విశ్వనాథ చెప్పిందే వేదం.

ఇంతటితో సరిపుచ్చితే కూడా బాధ లేదు. ఆయన్ని గొప్పవాణ్ని చేయడంకోసం ఇతరులను తూలనాడతారు. ఎవరెవరు కుకవులో, అకవులో నిర్ణయించివేస్తారు. ఈ విషయంలో వారు గురువును మించిన శిష్యులే.

ఒక రకంగా విశ్వనాథ వారు కాన్యూట్ రాజు లాంటివారు. కాన్యూట్ కి సముద్రంమీద మల్లే విశ్వ

నాథ వారికి చరిత్రమీద చెప్పలేనంత కోపం. ఎందుకంటే అది ఆయన కోరుతున్నట్టు వెనక్కి నడవడంలేదు. తన సహజ గుణాన్నిబట్టి ముందుకు పోతోంది. ఇదే ఆయనకి నచ్చనిది ఇక ఇది పనికాదనుకుని గత చరిత్రమీద విరుచుకు పడ్డారు. చేతిలో పనికనక, దాన్ని తమ ఇష్టం వచ్చినట్టు, తమ నమ్మకాల ప్రకారం తిరగ రాసేస్తున్నారు. చరిత్రకు సంబంధించినంత వరకు ఆయన కల్పనాశక్తికి జోహారనక తప్పదు.

విశ్వనాథ వారిలో సర్వాంటెజ్ గ్రంథంలోని హీరో లక్షణాలుకూడా కనిపిస్తాయి. వర్ణాశ్రమాలతో, రాజరికంతో విలసిల్లిన పూర్వకాలం ఆయన దృష్టిలో స్వర్ణయుగంలా భాసిస్తుంది. సగం ఆ యుగంలోనే జీవిస్తారు. దాన్ని భ్రష్టంచేస్తున్న గాలిమరలను రాక్షసులుగా భావించుకుని కలం దూసి చీల్చి చెండాడుతారు. ఆయన దృష్టిలో ఆయన వేదాలను పునరుద్ధరిస్తున్న అపర మత్స్యావతారం.

ఒకటిమాత్రం ఒప్పుకోనక తప్పదు. వ్యుత్పత్తిలో గాని, ఉత్పత్తిలో గాని ఆయన్ని మించగలవారు తెలుగు దేశంలో కొల్లలుగా లేరు అంతేకాదు; ఆయన కొన్ని మంచి రచనలుకూడా చేయకపోలేదు. బండెడు పుస్తకాలు వ్రాసినతరువాత వాటిలో కొన్ని మంచివి, గొప్పవి వుండకుండాపోవు. అవి కూడా, ఎప్పుడో తమ చిన్నతనంలో, తమ నీడనుచూసి తమ అసలు పరిమాణంగా భ్రమించనిరోజులలో వ్రాసినవి. ఏకవీర వంటి నవల, అనార్కలీ వంటి నాటకం, కిన్నెరసాని పాటలు వంటి గేయం, శశిదూతం, ఋతుసంహారం, శృంగారవీధి వంటి కావ్యాలు వారి మనీషకు తార్కాణాలు; ఏనాటికీ శిరోధార్యాలు. ఆ తరవాత వ్రాసిన వాటిలో ఆయన శక్తికంటె వ్యక్తి ఎక్కువగా భాసించింది. ఆయన భావుకత్వపు జీవన్నది మృత సిద్ధాంతాల ఎడారిలో ఇంకిపోవడం తెలుగు సాహిత్యంలోని గొప్ప ట్రాజెడీలలో ఒకటి. ఆయన అవిచ్ఛిన్నంగా కొనసాగించిన రచనా వ్యవసాయం పురాణ వైర గ్రంథాలవంటి పిచ్చిమొక్కలలో పర్యవసించడం ఒక ట్రాజీ-కామెడీ. వాటిని సాధ్యమైనంత త్వరగా మనం మరచిపోయినా తెలుగు వాఙ్మయానికి వాటిల్లే ప్రమాదం లేదు.

త్వరలో తమ సప్తతితమ జన్మదినోత్సవం జరుపుకోనున్న విశ్వనాథ వారికివే నా శుభాకాంక్షలు.

—సవ్యసాచి

రావి కొండలరావు



కంగారూ కన కంగారూ

కనకంగారు గుమ్మం దిగేటప్పటికే కాస్త జల్లు ఆరంభించింది. ఐనా, ఆయన 'ఇదేంచేస్తుందిలే' అని చప్పరించేసి కాలు సారించసాగాడు. కాస్సేపటికి జల్లు వానగా మారింది. పరధ్యానంగా వున్న కనకంగారు ఎడం చెయ్యి పైకెత్తి కుడిచేత్తో గొడుగు తెరవబోయారు. చేతిలో గొడుగు లేదన్న సంగతి మరుక్షణంలోగాని ఆయనకు అర్థంకాలేదు,

ఇదే నా భార్య దగ్గరవున్న అవస్థ. వాన వచ్చేట్టుంది- గొడుగివ్వమన్నానా- అంతలోనే మరిచిపోయింది అని గట్టిగానే అన్నాడు—పేరుకు స్వగతమే ఐనా. వానగోలలో ఆ మాటలు ఎవరికీ వినిపించలేదు. ఎదురుగా కారు వస్తున్నట్టు 'కారు కూత' వల్ల తెలుసుకుని—ఒకక్షణం ఆయన రోడ్డుపక్కగా ఆగాడు. ఆ ఆగటంలో చొక్కావేపు చూసుకున్నాడు. అది పూర్తిగా తడిసిపోయింది. పంచె జీరాడుతూ కిందనంతా బురద కొట్టుకుంది. కనకంగారు 'హుఁ' అన్నాడు - వానమీదా, రోడ్డుమీదా, భార్యమీదా, బురదమీదా అన్నింటిమీదా కలిసొచ్చేట్టు. ఇహ

లాభం లేదని, పక్కనే ఉన్న అరుగు ఎక్కి నించున్నాడు.

కనకంగారి ఆలోచనంతా తన భార్యమీదకు మళ్ళింది. దానికి మతిమరుపు ఎక్కువయిపోయింది. ఎంతమంది డాక్టర్లకు చూపించినా ఫలితం కనిపించలేదు. దీనితో తాను వేగలేకపోతున్నాడు. వంటపొయ్యిమీద ట్రంకుపెట్టె పెట్టింది మొన్న. "అదేమిటీ అంటే— "అన్నం గిన్నెకాదూ" అని అడిగింది. స్నానం చేస్తూ చేస్తూ బయటకు వచ్చేసి అట్లాగ వీథిలోకి బయల్దేరబోతుంది. పౌడరుడబ్బాతో తలదువ్వుకుంటుంది – దువ్వెనతో ఒళ్ళురుద్దుకుంటుంది– సబ్బుతో వంట చేస్తుంది! ఒక్కొక్కప్పుడు తననే గుర్తుపట్టదు. "నేనేనే" అంటూ తను ఎంతదగ్గరగా కనిపించినా "ఎవరు?" అని అడుగుతుంది. అర్థంలేని ఈ మతిమరపుతనానికి ఏం చెయ్యాలో తనకేం అర్థంకాదు. ఈ మనిషితో ఇట్లాగే జీవితమంతా గడపవలసిందే — అని నిట్టూర్చాడాయన. ఇంకా కాస్సేపు ఆయన అట్లాగే ఆలోచించి, వానమాట ఎట్లా వుందని అరుగు మీదనుంచి చేతిని ఓసారి ముందుకు చాచాడు. చెయ్యి తడిసినట్టులేదు. కనకంగారు పరధ్యానం నుంచి తేరుకుని కళ్ళు బాగా పెద్దవిచేసి చూడగా—ఫెళ్లుమని ఎండ కనువిస్తున్నది. "ఈ వాన ఎప్పుడో ఆగిపోవడం, ఎండ రావడం కూడా జరిగిపోయా యన్నమాట— అదిగో, దాని ధ్యాసలో పడితే నాకూ పరధ్యానమే" అన్నాడు అరుగు దిగుతూ.

కనకంగారు ఏదో చిన్న మీటింగు వుంటేను బయల్దేరాడు. దారిలో ఈ అవాంతరం వచ్చింది. మీటింగు ప్రారంభమే అయిపోయిందో, లేక అయిపోయిందో అనుకున్నాడు. టైము ఎంతయిందో చూసుకున్నాడు. "ఛ ఛ—నా భార్య విషయం ఆలోచిస్తే చాలు—అన్నీ మరిచిపోతాను" అని తిట్టుకున్నాడు.

మరో పావుగంటలో కనకంగారు మీటింగు ప్రదేశానికి చేరుకున్నాడు. అర్గనైజర్లు హడావిడిగా తిరుగుతున్నారు తప్ప—మీటింగు కనిపించలేదు! "ఈ వర్షం నాప్రాణం తీసింది. ఇంకేముంది అంతా ఐపోయింది— బల్లలూ, కుర్చీలూ లాగేస్తున్నారు. అని వెనక్కు తిరిగి "బ్యాడ్జిమనిషి' ఒకడు కనిపిస్తే "ఎంతసేపయిందండీ మీటింగయిపోయి?" అని అడిగాడు కంగారుగా. "అయిపోవడమేమిటండీ ఇంక ప్రారంభంకాందే. మీటింగు ఆరు గంటలకు — యిప్పుడింకా నాలుక్కూడా కాలేదుగా" అన్నాడు బ్యాడ్జీమనిషి. మరోసారి కంగారుపడుతూ కనకంగారు నాలిక కరుచుకుని, "పొరపాటుగా చూసివుంటానండీ టయిమూ" అన్నాడు. బ్యాడ్జీమనిషి వినిపించుకోలేదు—అతని కంగారులో అతను అరుమైళ్ళదూరం వెళ్ళిపోయాడు.

కనకంగారు అయితే అయిందని వెనక సీట్లకుపోయి అక్కడ కూచు



న్నాడు. ఇప్పుడు మళ్ళా వెనక్కు పోవటం ఏమిటిలెమ్మనుకున్నాడు. ఎదురుగా చూసి– "ఓహో, బల్లలూ కుర్చీలూ వేస్తున్నారా – లాగేస్తున్నారనుకున్నాను, నయమే!" అనుకున్నాడు. ఇంకా రెండుగంటలసేపు ఇక్కడ ఒంటరిగా కూచోవాలి కాబోలు, ఎవరూ తోడైనా లేరు...

వేదిక దగ్గరగా ఎవరో ఒక మగాయనా, ఆడావిడా మాట్లాడుకుంటున్నట్టుగా కనకంగారు కళ్ళజోళ్ళోంచి కనిపెట్టి, అక్కడికిపోతే కాస్త కాలక్షేపం అవుతుందని బయల్దేరాడు. కనకంగారు అక్కడికివచ్చేసరికి, ఆవిడమాత్రం ఒక్కర్తే కూచుని వుంది. మగాయన అర్గనైజరులా వున్నాడు – హడావిడిగా ఎటో వెళ్ళిపోయాడు. ఆమె నలభైఏళ్ళ మనిషిలా వుంది. ఐతేనేం అందంగా ముస్తాబై దబ్బపండలే వుంది. కనకంగారికి మంచి కాలక్షేపం అనిపించి ఆమె పక్కగా రెండుకుర్చీల అవతల కూర్చుని మీసం ఓసారి సరిచేసుకుని, కళ్ళజోడు తీసి ఓసారి తుడిచి,

స్టూడెంట్లకు మాత్రమే

సరికొత్త శీర్షిక
సరికొత్త ఆకర్షణ

విద్యార్థులలో రచనాసక్తిని, శక్తిని ప్రోత్సహించే ఉద్దేశంతో 'జ్యోతి' ఒక కొత్త శీర్షికను ఆలోచించింది. దాని పేరు 'చిన్న చిన్న కథ'.

ఇది పోటీ శీర్షిక. దీపావళి (విడుదల తేదీ అక్టోబరు 20) సంచికతో మొదలుపెట్టి ప్రతి సంచికలోను ఈ పోటీ శీర్షిక వుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వవిద్యాలయాలకు, వాటి అనుబంధ కళాశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే ఇందులో పాల్గొనవచ్చు. రచనలు పంపేవారు తమ పూర్తి పేరు, చదువుతున్న తరగతి, కాలేజీ చిరునామా, 'చిన్న కథ పోటీకి' అనే గమనిక స్పష్టంగా వ్రాసి పంపాలి.

రచన పొడుగు 'జ్యోతి'లో రెండు పేజీలకుపైన, మూడు పేజీలకు లోపు మాత్రమే వుండాలి. రచన స్వకపోల కల్పితమై వుండాలి. పోటీలో నెగ్గని రచనలు త్రిప్పి పంపబడవు.

రచన చిన్నకథ రూపంలో వుండాలి. హాస్య, కరుణ, రౌద్ర, భయానక, బీభత్స — మీ ఇష్టం—నవరసాలలో ఏ రసస్ఫూర్తిని కలిగించే రచనయైనా పంపవచ్చు. నీరసంగా మాత్రం వుండరాదు. రసవంతంగా, శక్తివంతంగా, ఆ రెండు మూడు పేజీల పరిమితిలోనే మొదలు, తుది వుంటూ, తుదిలో వీలైతే చక్కని ట్విస్టుతో వుండాలి.

100 రూపాయల బహుమతులు

చిన్న చిన్న కథ

మొదటి బహుమతి కథకు 50 రూపాయలు, రెండు కన్సొలేషన్ బహుమతి కథలకు చెరి 25 రూపాయలు పారితోషికం.

రచనలు ప్రతి నెల ఒకటవ తేదీలోగా మాకు చేరాలి. మొదటి పోటీ దీపావళి సంచిక (నవంబరు, 69) లో ప్రారంభం. దానికి అక్టోబరు 1వ తేదీకల్లా రచనలు మాకు చేరాలి. ఆ తరవాత వచ్చిన వాటిని నవంబరు పోటీకి స్వీకరించము. డిసెంబరు పోటీకి నవంబరు 1వ తేదీకే రచనలు చేరాలి. అంటే ప్రతిసారి, రాబోయే సంచిక పోటీకి ఆ క్రిందటి నెల 1వ తారీకు వరకు వచ్చిన రచనలనే పరిగణించి, పరిశీలిస్తామన్నమాట. ఇది ముఖ్యమైన నిబంధన.

కాలేజీ స్టూడెంట్లు తమ రచనాశక్తిని (ఈ సమాసానికి రెండు అర్థాలూ—రచనలో శక్తి, రచనలో అశక్తి—వస్తాయి గావును) పరీక్షించుకోవడానికి ఇది మహదవకాశం. మూడు పేజీలు వ్రాయడం కష్టం కాదు కనుక, దాదాపు ప్రతివారు వ్రాయాలని కోరుతున్నాము. అయితే మూడు పేజీలలో ముచ్చటైన కథను వ్రాయడం కష్టం కనుక, బహుమతుల నిర్ణయానికి అంతిమ బాధ్యతను మటుకు 'జ్యోతి' సంపాదకులకే వదిలేయాలని మనవి.

మళ్ళీ తగిలించుకుని – తడిసిపోయి, ఎండుతున్న చొక్కాను ఓసారి సర్దుకుని ఆమెకేసి ఓరగా చూశాడు. ఆమె ఎటో చూస్తూ కనకంగారిని గమనించలేదు. శబ్దం చెయ్యాలని, రాని దగ్గు ఒకటి దగ్గాడు. ఆమె చూసింది–మరో నాలుగుదగ్గులయ్యాక.

'మీరు అర్గనైజరాండీ?' అన్నాడు కనకంగారు ఆమె కేసి చూస్తూ.

'కానండీ మీటింగుకోసం వచ్చాను' అన్నది.

కనకంగారు నవ్వి–'నేనూ దాని కోసమే వచ్చాలెండి. టైము జ్ఞాపకం లేదు. దానికి తోడు వర్షం కూడా వచ్చింది. శుభ్రంగా తడిసిపోయాను పాపం' అన్నాడు నవ్వుతూనే.

'పొడిగుడ్డలు వేసుకుని రావలసింది!' అన్నదామె.

'నిజమే, కాని మళ్ళా ఎక్కడ పోతానండీ–అందుకనే కూచున్నాను. ఇంకాసేపటికి ఆరిపోతాయి.'

'దీపాలా?' అందామె.

'కాదండీ గుడ్డలు' అని గొల్లున అరగంట నవ్వాడు కనకంగారు, ఆమె జోకు వేసిందని!

'మీటింగు ఆరు గంటలకని ఆహ్వానం అందిందనుకోండి. ఏదీ— మనకు లక్ష వ్యాపకాలు. పోనీ, మా ఆవిడ జ్ఞాపకంచేసి చెబుతుందేమో అనుకొంటే — ఆమె ఉత్త మతిమరుపు మనిషి. ఆహ్వానం వచ్చినట్టు కూడా తెలిసో లేదో ఆమెకు' అన్నాడు కనకంగారు.

'మతిమరుపే! ఎలా కాలక్షేపం చేస్తున్నారు బాబూ ఆవిడతో—' అందావిడ చిరాగ్గా.

'ఎలా అంటారేమిటి–చస్తున్నాను. ఏదీ — ఏదీ గుర్తుండదండీ—ఎన్ని మందులు, ఎంతమంది డాక్టర్లు—'

'సరిగ్గా నా ఖర్మకూడా అదేనండీ. మా వారికికూడా మతిమరుపు జబ్బే'. కనకంగారు ఏదో దొరికినట్టుగా లేచి, ఆమెకు మరికాస్త దగ్గరగా వెళ్ళి కూచుని — 'ఏమిటి ఏమిటి– మీరూ పడుతున్నారూ ఈ అవస్థ?' అన్నాడు నవ్వుతూ.

'మా ఆయన సంగతి అడక్కండి. ఆయనగారికంటె మీ ఆవిడగారు నయమనిపిస్తారు. ఆఫీసుకు వెళతానని పార్కులోకి వెళ్ళి కూచుంటారు. అర్ధరాత్రి వేళ లేచి ఆఫీసుకుపోవాలని బయల్దేరుతారు. బజారువెళ్ళి కూరగాయలు తీసుకురమ్మంటే – పక్కింటికి వెళ్ళి పేకదస్తాలు తీసుకొస్తారు. చచ్చిపోతున్నాను. ఏదీ గుర్తుండదు. ఏదీ జ్ఞాపకం వుండదు' అన్నదామె చిరాగ్గా.

'సరిగ్గా నా యిల్లాలూ అంతే. విడాకులిచ్చేసి ఇంకెవర్నయినా చేసుకుందామా అనిపిస్తుంది' అన్నాడాయన.

'నాకూ అలాగే అనిపిస్తుందండీ–చెప్పొద్దూ' అన్నదామె.

కనకంగారు తమాషాగా నవ్వి— 'జోకుకు అంటున్నాను సుమండీ— ఇలా మీరు మీ వారికీ, నేను మా ఆవిడకు విడాకులు ఇచ్చేసిన తర్వాత వాళ్ళిద్దరూ పెళ్ళి చేసుకోవాలిట!'

'ఇహ చూడాలి కాపురం' అని ఆమె కూడా గొల్లున నవ్వింది. కనకంగారు తన జోకు బాగా పేలినందుకు, ఇంకా నవ్వాడు.

'మతిమరుపు, మనిషిని ఎలా మార్చేస్తుందనుకున్నారు? అది వుండకూడదండీ' అన్నాడు కనకంగారు.

'మా ఆయనగారి బాధలు పడలేకే నేను ఈ మీటింగులుకనీ, వాటికనీ వచ్చేస్తూ వుంటాను.'

'చస్తామూ మరి'

'ఆరింటికి మీటింగుందని ఆయనతో చెప్పాను. అలాగే అన్నారు. వస్తారు—ఏ ఎనిమిది గంటలకో!' అని నవ్విందామె.

'ఎంత బావుందీ నవ్వు' అనుకున్నాడు కనకంగారు– తన భార్యకు విడాకులిచ్చేసి – ఈమెచేత ఆమె భర్తకూ ఇప్పించేస్తే – తనూ ఈమే... ఓహ్! కనకంగారి గుండె 'ఝల్లు'మని కంగారుగా కొట్టుకుంది. అయినా ఆ 'ఝల్లు' తియ్యగావుంది! ఆ ధ్యాసలోపడి, ఇటుతిరిగి చూసేసరికి అక్కడ కనిపించలేదు. కంగారుగా అటూ ఇటూ చూశాడు, ఆర్గనైజర్ల హడావిడి తప్ప ఇంకేంలేదు– సరే వస్తుందిలెమ్మనుకుని– ధీమాగా కుర్చీలో చతికిలబడ్డారు కనకంగారు.

కాస్సేపటికి ఆర్గనైజరు ఒకడు కంగారుపడుతూ వచ్చి – 'సార్ – మీతో యింతసేపూ మాట్లాడుతున్న కామేశ్వరమ్మగారుఎటు వెళ్ళారండీ?' అని అడిగాడు.

'నేను చూడలేదండీ – ఏం?' అన్నాడు ఇంకా కంగారుగా కనకంగారు.

'ఏంలేదులెండి– ఎటు వెళ్ళారోనని– అసలే ఆ కామేశ్వరమ్మగారు మతిమరుపు మనిషి' అంటూ వెతకడానికి కంగారుగా బయల్దేరాడు అర్గనైజరు.

'కామేశ్వరమ్మా!' అని కనకంగారు తపీమని లేచి గట్టిగా ఓ కేక పెట్టాడు — 'ఐతే ఆమె నా భార్యేనన్నా!'

□□□

● సింగిల్ టీచర్ స్కూల్ మాష్టారొకరికి భార్య పోవటంతో చాలా దిగులుపడి పై అధికారికి ఇలా సెలవుచీటీ వ్రాసి పంపాట్ట.

'అయ్యా! మా ఆవిడ హఠాన్మరణంవల్ల నాకు నెల రోజులు సెలవిప్పించ గోరుతున్నాను. మీరు ఈలోగా ఇంకెవర్నయినా పంపి ఈ లోటు భర్తీ చేస్తారని విశ్వసిస్తున్నాను.'



హిందోళ సౌందర్యం

పి. గణపతి శాస్త్రి

ఏమి యీ మాధుర్య ! మెంత లాలిత్యమ్ము !
మైమరపు తరగ నెమ్మది నలముకొని పొంగె !
ఈ దివ్య గాంధర్వ మెవ రాలపించిరో !
హేమంత రాకార్ధ్రి యామినీ వీథిలో.

గాలిలో తేలె హిందోళ కంకణరవళి
మేలి ముసు గోసరిలి హేలగా నటియించె :
లోలాలకల మౌక్తికాళి తళతళ లెగసె
జాలిగా మ్రోగె సుస్వర చరణకింకిణుల్ !

లీలావళిత మంథ రాలాపగతులలో
లోలోన నూగె తెలి జలతారు ఊయెలల్ !
తాళలయ లీనమై జాలవిహగము వోలె
వ్రేలె నా హృదయమే వివశ చైతన్యమై !

గాన మోహనర క్తిలో నయనపూర్ణిమా !
నీ నిరుపమాన రమణీయతా స్మృతికాంతి,
మానస సరోవరములో నిలిచినంతల్లో,
సోనలై ప్రవహించె నానంద బాష్పముల్ !

ఐశ్వర్యం!



బస్సు కిటకిటలాడుతోంది కొత్త సినిమా మొదటి ఆటలాగా. కండక్టరు జనాన్ని తోస్తోనే వున్నాడు చాకలి బుట్టలోకి మాసినబట్టలు కూరినట్టు. దిగేవాళ్లు లేకపోయినా ఎక్కేవాళ్ళని సర్దుతోనే వున్నాడు.

కొండమీద దేవుడి కల్యాణం. బస్సుల రాకపోకలకి అంతూపంతూ లేదు. భక్తుల ఇక్కట్లకి - తిరిగి వస్తోన్న గుళ్ళకి కూడా లెక్కా జమా లేదు.

'ఓయ్! ఓయ్!' అంటూ ఒగురుస్తూ పరిగెత్తుకొచ్చాడు షావుకారు. కదలబోయిన బస్సు కదలలేదు.

షావుకారు పుట్‌బోర్డుమీద కాలుపెట్టడం—'రైట్' అంటూ కండక్టర్ అనడం—బస్సు ఒక్క వూపుతో కదలడం — షావుకారు తృళ్ళిపడి నిలదొక్కుకోడం—అన్నీ ఏకకాలంలో జరిగి పోయాయి.

'ఏ. టోయ్! మడిసి పూర్తిగా ఎక్కక్కర్లేదూ?' అంటూ షావుకారు కొంచెం కోపం చేశాడు కండక్టర్ మీద.

'ఇహిహి ...! లేట్‌లో పోతంది సాక్ బండి! ఎల్లండి ... ఎల్లండి. ఆ కుర్రోడి పక్కన కూచోండి.' అంటూ ఓ మందహాసం విసిరి షావుకార్ని చల్లబరిచాడు కండక్టరు— షావుకారు కొట్లో కండక్టర్‌కి వంద రూపాయల పైనే అప్పు ఎకౌంటు వుంది.

షావుకారు రెండో మెట్టుకూడా ఎక్కి వస్తోంటే అప్పలకొండకి దడపుట్టింది. పాపం అప్పలకొండ నిజంగా నాగేశ్వర్రావులాగే వుంటాడు. అయినా వాళ్ళ మామ్మ మనవడి మంచిచెడ్డల మీద పెత్తనం తీసుకుని - సింహాద్రి అప్పన్నమీద తనకున్న భయభక్తులన్నీ కూడగట్టి - ఆ ముద్దుపేరు పెట్టింది.

పెరిగి పెద్దవాడై కాలేజీలో చదువుతోన్న అప్పలకొండకి తన పేరులో బొత్తిగా ముద్దు కన్పించ లేదు. ఓరోజు అమ్మాయిలు ఫక్కుమని నవ్వుకోడం విని యింటికి వెళ్ళి వెళ్ళగానే వాళ్ళ మామ్మమీద విరుచుకుపడ్డాడు.

'అసలు నీకేంహక్కుందీ' అన్నాడు వెళ్ళి వెళ్ళగానే.

'ఏవిట్రా? ఏవిటి? అసలు గొడవేంటీ?'

'అదే నేనడుగుతున్నాను. నీకెందుకీ వెధవ గొడవంటాను?'

'ఛా! ఛడవా! నోర్ముయ్! అసలు సంగతి చెప్పవేం?'

'నేనేం చెప్పను- నాపేరు మార్చేసుకుంటాను — ప్రదీప్ అని పెట్టేసుకుంటాను. కిషోర్ అని పెట్టేసుకుంటాను - లేకపోతే అక్కినేని నాగేశ్వర్రావని పెట్టేసుకుంటాను ఆఁ! అంతే!'

'అయ్యో! అయ్యో! అపచారంరా అప్పన్నా! ఇంకెప్పుడు అనమాకు'

'అంటాను, అంటాను — నువ్వు

ముప్పాళ రంగనాయకమ్మ

కూడా నన్ను సురేష్ అని పిలు. తెలిసిందా? లేకపోతే నేను పలకను"

"ఒరేయ్! అప్పన్నా!"

"ఎందుకూ?"

"లెంపలేసుకో! సింహాద్రి దేవుడికి కోపం జాస్తీ! వెర్రి వెర్రి వేషాలేస్తే పరీక్ష పోగొట్టేగల్డు."

హడలిపోయాడు అప్పలకొండ. దీనంగా చూశాడు మామ్మకేసి.

టపటపా లెంపలు వాయించుకున్నాడు.

"పోనీ మామ్మా! ఆ పేరే వుంచుకుంటాలేవే!"

"నాకు చెప్పటం కాదు. దేవుడికి చెప్పిరా!" అంది మామ్మ

బయల్దేరాడు అప్పలకొండ — "పోనీలే, పేరులో ఏముంది? అంది పెరల్‌బక్కో కాబోలు. బాగా చెప్పింది. పేరులో ఏముంది? అందంలో వుందిగానీ. 'జేబులో అద్దంతీసి ఓసారి చాటుగా అందం చూసుకుని ధైర్యంగా బస్సెక్కాడు. అప్పటికి కొంచెం చోటు దొరికింది.

'కొంచెం జరగవయ్యా కుర్రోడా' అన్నాడు షావుకారు అంటూనే సగం ఒళ్ళోకి కూర్చున్నాడు,

అప్పడంలా అణిగి కెవ్వుమని అరవబోయిన అప్పలకొండ చిరునవ్వే నవ్వుతూ— 'ఫర్వాలేదు లెండి. ఫర్వాలేదు లెండి' అనేసి ఓ బెత్తెడు చోటు యిచ్చేసి స్టైల్‌గా కాలుమీద కాలు వేసుకుని సీటు చివర అని పడీ పడకుండా కూర్చున్నాడు.

నిజానికి గొప్ప త్యాగధనం సంపాదించటానికి బస్సు ప్రయాణం చాలు. చాలనుకున్నాడు అప్పలకొండ.

కండక్టర్ తోసుకొంటూ గెంటుకొంటూ జనాన్ని చీల్చుకొంటూ పద్మవ్యూహంలో జొరబడుతున్న అభిమన్యు కుమారుళ్ళా వచ్చాడు.

షావుకారు పర్స్‌తీసి డబ్బులిచ్చాడు.

అప్పలకొండ దూరంగా సీటులో కూర్చున్న అందమైన ఆడపిల్లకేసి చూస్తున్నాడు— "అవును. చాలా బ్యూటిఫుల్‌గా వుంది. పేరు చారులత అయితే బావుంటుంది. లేకపోతే జానకి అయినా బాగానే వుంటుంది. జానీ అని పిలవచ్చు తను. ఈరోజుల్లో అంతా అలాగే పిల్చుకొంటున్నారు."

బస్సు మళ్ళా ఆగింది. బిలబిల్లాడుతూ వచ్చి పడ్డారు జనం. చారులతకీ అప్పలకొండకీ అడ్డంనిల్చి కలలలోకం చెదరగొట్టేశారు. వెధవజనం! ఇళ్ళలో వుండేవాళ్ళకన్నా ప్రయాణాలు చేసేవాళ్ళే ఎక్కువ. బొత్తిగా ఇండియాలో పాప్యులేషన్ పాపంలా పెరిగిపోతోంది. ఛ. ఈ గవర్నమెంటు ఎందుకూ పనికిరాదు. ఆఖరికి మనుషుల్ని కూడా చంపలేదు: తను దిగేక ఈ బస్సు మీద ఒక్క బాంబువేస్తే సరి. అరెరె! జానకి కూడా దిగాలి...

జనం వస్తూనే వున్నారు. ఎక్కుతూనే వున్నారు.

ఇద్దరు కుర్రాళ్ళు తోపుళ్ళాటకి షావుకారి ఒళ్ళో కూర్చుని మరీ లేచారు.

అప్పలకొండకి నవ్వొచ్చింది.

షావుకార్ని చూసి అణుచుకున్నాడు.

బస్సు కదిలింది... పోతోంది... పోతోంది...

ఇబ్బందిగా కదిలాడు షావుకారు. చేతులు అటూ ఇటూ వేశాడు.

కెవ్వుమన్నాడు.

అదిరిపడ్డాడు అప్పలకొండ.

"బాబోయ్! నా పర్సు! నా పర్సు! నా పర్సయ్యా! పర్సు!" అంటూ పొలికేకలు పెడుతున్నాడు షావుకారు.

కంగారుతో చిందులుతొక్కాడు. అప్పలకొండ కాళ్ళు విరగదొక్కాడు. అయినా సహించుకుంటూ చిరునవ్వు నవ్వాడు- వెధవది. కోపం తెచ్చుకుంటే బావుండదు. చారులత చూస్తుంది. "వెదకండి! అదే వుంటుంది. సరిగ్గా చూడండి!" అన్నాడు ధైర్యంచెప్తూ. "ఛ! వూరుకోవయ్యా! నీ బోడి సలహా నువ్వూను. ఇంకా ఎక్కడ వెదకమంటావ్? ఎవడో కొట్టేశాడు. కాస్త వెతికిపెట్టరాదూ?" అంటూ కస్సుమన్నాడు షావుకారు.

అప్పలకొండ లేచి నుంచున్నాడు తప్పు గ్రహించుకుని- "వెతికేస్తాను. చెప్పండి. ఎక్కడ వెదకను?" వీరావేశంతో షావుకారు లాల్చీజేబులో చేతులెట్టి కెలికిపారేశాడు- అప్పలకొండ చేతులు రెండూ విసిరికొట్టాడు షావుకారు. "అయ్యా! డ్రయివరుబాబూ! కాస్త బస్సు ఆపుదూ! నా పర్స్ కనబట్టంలేదయ్యా! ఏవయ్యో కండక్టరూ! అలా నించుని చద్దెం చూస్తావేంటి? నలుగుర్నీ సోదా చెయ్యవయ్యా! వందరూపాయలపైనే వున్నాయి." ఏడుపుమొహం పెట్టాడు షావుకారు.

జాలేసింది అప్పలకొండకి.

"ఎవరికన్నా పర్సు దొరికితే యిచ్చెయ్యండోయ్ బాబూ! షావుకారు మంచి బహుమతి యిస్తారెండి." అంటూ అరిచాడు కండక్టరు.

"దొరకటం ఏమిటయ్యా? నేనేం పారేసుకున్నానా? నీకు టిక్కెట్టు డబ్బులిచ్చి జేబీలో పెట్టేసుకున్నాను చూశావుకాదూ? ఏ దొంగ ముండాకొడుకో కాజేసి కూచున్నాడు. మీదినుంచీ కుర్రప్పిల్లలాగా పరిగెత్తారు. నాది నాకివ్వటానికి బహుమతీ ఒకటా? బహుమతీ!" అంటూ గోలపెట్టాడు షావుకారు.

చారులత కర్చీపు అడ్డం పెట్టుకుని నవ్వుతోంది.

అదిచూసి అప్పలకొండ కూడా నవ్వు తెచ్చుకున్నాడు. "నువ్వు కూడా నవ్వు తెచ్చుకో" అన్నట్టు

షావుకారు కేసి చూశాడు. 'ఏంటయ్యా! నీ ఇకిలింపూ నువ్వూనూ! పర్సుపోయి నే నేడుస్తోంటే...' షావుకారు విదిలింపుతో అప్పలకొండ బిక్క మొహం వేశాడు.

షావుకారు మీదనుంచి గుర్రప్పిల్లల్లా లంఘించిన కుర్రవాళ్ళకి పౌరుషం వచ్చింది — 'మాకేం భయమా? మూసుకోవయ్యా! నువ్వే చూస్కో!' అంటూ ఉక్కు గుళ్ళలాంటి సంచులు రెండూ షావుకారు పొట్టమీదికి గిరవాటెట్టారు. మళ్ళా ఓ బుట్ట వచ్చిపడింది. వాటి వెనకే ఓ తట్ట వచ్చిపడింది.

'వెదుక్కో, వెదుక్కో, బస్సంతా వెదికేసుకో.'

ఆశకొద్దీ — సంతోషంకొద్దీ — షావుకారు సద్దివంది సంచులూ— తట్టలూ—బుట్టలూ కెలికి కెలికి పారేశాడు.

అప్పలకొండ కూడా చాలా సాయం చేశాడు.

'ప్చ్! లేనట్టుంది షావుకారుగారూ!' నుదురు తడుంకున్నాడు చెమటకోసం.

'ఊహూ! వున్నట్టు లేదు' బిక్క మొహం వేశాడు షావుకారు. 'అయ్యో! అయ్యో! నీళ్ళ ధారేనా! వంద రూపాయలు ... వంద రూపాయలు ... కండక్టరుబాబూ! ఏంటీ అన్యాయం' అంటూ ఘొల్లుమన్నాడు.

షావుకార్ని ఓదార్చటం తన కర్తవ్యం అనుకున్న కండక్టరు తోరణంలా వేల్లాడుతున్న జనాన్ని గెంటుకుని... తోసుకుని ఇవతలి ఒడ్డుకి వచ్చాడు.

'షావుకారుగారూ! మీ రల్లా అధైర్యం పడమాకండి. దిగే వోళ్ళనందర్నీ సూద్దాం దేవుడికి మొక్కుకోండి. అదే దొరుకుద్ది.'


'అందుకే గాదంటయ్యా కొండకి పోతున్నాను. దొరికితే ఇస్తాను. లేకపోతే లేదు దేవుడికి మాత్రం నే నెక్కడ తప్పుకు రానూ?' మొండికేశాడు షావుకారు.

'అద్గదీ! ఆ మాటమీదుండండి. దొరికినా పోయినా అది దేవుడి సొమ్మేకదా?'

షావుకారుకి ఏడవాలో నవ్వాలో తోచలేదు.

అప్పలకొండకి మాత్రం కొంచెం భయం వేసింది. 'దేవుడి మొక్కు ఎగ్గొట్టచ్చునా? అమ్మో! దేవుడే వస్నాచేస్తే—కిచు కిచుమని అరవాల్సిందే?' అనుకున్నాడు.

కండక్టరు ఓ అడుగు వెనక్కివేసి అందరూ చూస్తోండగా చటుక్కున



పైకి తొంగిచూస్తోన్న పర్సు తీశాడు— అప్పలకొండ జేబులోంచి.

తెల్లబోయాడు అప్పలకొండ.

అమాంతం కండక్టర్ని కావలించుకున్నాడు షావుకారు.

'ఉండండి. వుండిండి. ఊపిరాడనివ్వండి' అంటూ పెనుగులాడాడు కండక్టరు.

'అరె! ఎలా దొరికింది?' విస్మయంగా అన్నాడు అప్పలకొండ.

'దొరకదూ? తమరు సరిగ్గా దాచుకోలేదు లెండి—' ఛలోక్తి విసిరా రెవరో.

'అదేమిటండీ? నేను తియ్యందే!'

'చాల్లేవయ్యా! నోరు మూసుకో. ఎముకలో సున్నం లేకుండా తన్నిగల్ను. పక్కన చేరి కూచుని ఇదానీ ఎత్తు? పైగా నా జేబులే వెతుకుతావా? నాకు సాయం చేసినట్టు నటిస్తావా? నన్ను కంగారు పడద్దని ఓదారుస్తావా? దొంగ భడవా!... భడవానీ...' అంటూ రంకెలు వేశాడు షావుకారు.

బిక్క చచ్చిపోయాడు అప్పలకొండ.

"ఏం విచిత్రం. కుర్రాడేమో మెరికలా వున్నాడు. ఎదవ బుద్ధి."

"అలా టిప్పుటప్పుగా నేకపోతే ఎవరు దగ్గర కూచోనిస్తార్లే."

"అయినా ఇండియాలో పిక్ పాకెట్స్ ఎక్కువై పోయారండీ! గవర్నమెంటులా ఏడుస్తోంది."

"పట్టుమని పద్దెనిమిదేళ్ళుండవు. ఎంత ఒడుపుగా తీశాడయ్యా! మనం కూడా నేర్చుకుంటే బతికిపోతాం."


"ఆఁ ఆఁ ఆపెద్దమనిషి గాబట్టి ఈవు చీరకుండా ఒగ్గేశాడు."

బావురుమని ఏడ్చెయ్యబోయాడు అప్పలకొండ.


కిక్కురుమనకుండా తల దించేసుకున్నాడు.

దేవుడు తోడుగా తను పర్సు తియ్యలేదే! అది తన జేబులోకెలా వచ్చింది? పర్స్ తెరిచి నోట్లు లెక్క పెట్టుకున్నాడు షావుకారు. చెక్కు చెదరలేదు. ఇకిలిస్తూ – అందరికేసీ చూశాడు. గట్టిగా పట్టుకుని మళ్లా జేబులో పెట్టుకుని– అదిమిపట్టుకుని కూచున్నాడు. పర్స్ దొరికిన సంతోషంతో ఆలోచిస్తోంటే షావుకారుకి కొంచెం అనుమానం వచ్చింది. ఇందాక పర్స్ దాచినపుడు తన చెయ్యి యిరుకు జేబులోకి వెళ్ళినట్టు తోచిందస్సలు!

□□□



నా కారు డ్రైవింగ్



అప్పుడే కాఫీలయ్యాయి. క్రితం రోజు మెయిల్లో వచ్చిన మా తమ్ముడు, మావారు కబుర్లు చెప్పుకుంటూ ముందు వరండాలో కూర్చున్నారు.


ఉదయం ఏడుగంటలవేళ. చల్లటి గాలితో వాతావరణం ప్రశాంతంగా ఉంది. కొత్తగా కొన్న ఫియట్ కారు ఇంటిముందు నిగ నిగ లాడుతోంది. అంతకు ముందున్న పాత స్టాండర్డు స్థానంలో కొత్త ఫియట్ వచ్చి వారం రోజులైంది.

అప్పుడే పని పూర్తిచేసుకొని వచ్చిన నేను కారునుగురించిన బావ, మరదుల సంభాషణను వింటూ వరండా తిన్నెమీద కూర్చున్నాను. నన్నుచూచి మా తమ్ముడంటున్నాడు; "అక్కకు డ్రైవింగ్ నేర్పేయ్ బావా! నీ కిబ్బందిలేకుండా ఎక్కడకు కావాలన్నా తనే వెళుతుంది".

"ఆహా! రద్దీగా ఉన్న రోడ్డుమీద నడవడానికే భయపడే మీ అక్కేనా కారు డ్రైవ్ చేసేది" అన్నారు నా ధైర్యసాహసాల నెరిగిన మావారు.

మావాడు నావైపు తిరిగి "ఏం అక్కా! నీకు తీరిక యెక్కువేకదా! చక్కగా డ్రైవింగ్ నేర్చుకోకూడదూ? బావకు శ్రమ తప్పించిన దానవూ అవుతావు, నీవూ ఎక్కడికెళ్ళాలన్నా ఒకరితో ప్రమేయం లేకుండా వెళ్ళనూవచ్చు" అన్నాడు.

కాని నా ధైర్యంమీద నాకే నమ్మకంలేదు. సహజంగా నే ఏ విషయంలోనైనా ధైర్యం తక్కువ నాకు. అలాంటిదానికి ఈ వన్నెలో డ్రైవింగ్



లాంటివి వస్తాయనే నమ్మకం నాకెప్పుడూ లేదు. అయినా, ఆ క్షణాన మాత్రం వీళ్ళందరికీ పెద్ద తెలివితేటలు, ధైర్యసాహసాలు మొదటినుంచీ ఉండేనా యేమిటి, డ్రైవర్లయ్యారు; ధైర్యం చేసి నేర్చుకుందాం; డ్రైవింగ్ ఎందుకురాదో అనే ఒక అభిలాష కలిగింది. దాంతో మావాడితో 'మీా బావ నేర్పెట్టయితే తప్పకుండా నేర్చుకుంటాను' అన్నాను, మనసులో కారు డ్రైవ్ చేసే ఆడవాళ్ళను గుర్తు చేసుకుంటూ.

'నీకా గుండె ధైర్యం ఉండాలే గాని నేర్పడానికి నాకేమీా అభ్యంతరంలేదు' అన్నారు మావారు.

ఇంతలో మావాడు 'షడుగో అక్కా! నీవు డ్రైవింగ్ నేర్చుకొని కారులో నన్ను తీసుకొని మనింటివద్ద నుంచి పేరీస్ కార్నర్‌వరకు నీవే డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళివస్తే నీకు వెయ్యి రూపాయలిస్తాను; ఇదే పందెం' అన్నాడు. వాడూ మొదటి నుంచి నా ధైర్య సాహసాలు బాగా తెలిసినవాడు గనుక, నా పిరికితనం మీాద అంత ధైర్యంగా పందెం పెట్టాడే అనే దుగ్ధతో నాకు డ్రైవింగ్ ఎందుకు రాదో చూదామనే ఒక పట్టుదల కలిగింది. అది ధనాపేక్ష కంటె ముఖ్యంగా ధైర్యంగా డ్రైవింగ్ నేర్చుకొని పందెం నెగ్గాలనే పట్టు.


'సరే రేపటినుంచే నాకు డ్రైవింగ్ నేర్పండి' అని మా వారితో అన్నాను

'ఓ! అలాగే రేపుదయమే లేచి బీచ్ రోడ్డుకు వెళ్ళి అక్కడ మొదలు పెడదా'మని ముహూర్తం నిశ్చయించారాయన.

'అయితే నా వేయి రూపాయలు ఖాళీ అన్నమాట. ఎందుకైనా మంచిది ఇప్పటినుంచే జాగ్రత్త పడతాను! రేపే హుండీ ఒకటి పెట్టి రోజూ కొంత దాన్లో వేస్తూంటాను. మీారు గెలిచాక చదివించుకోవాలిగా మరి' అంటూ నవ్వాడు మా తమ్ముడు. ఆ ఆ రాత్రి మెయిల్లో వాడుపనులున్నాయంటూ వెళ్ళిపోయాడు. మర్నాడు తెల్లవారు జామున నాలుగున్నరకే లేచి, స్నానం వగైరా నా పనులు ముగించుకొని, మా వారిని నిద్ర లేపాను. బీచ్ రోడ్డుకు వెడదాం లెండంటూ.

'ఏమిటి నిజంగా డ్రైవింగ్ నేర్చుకుంటావా?' అన్నారు మా వారు.

'ఇంకా సందేహమా? లేవండి, లేవం'డంటూ తొందర పెట్టాను. ఇక తప్పదనుకుంటూ లేచి వారి పనులు ముగించుకొని 'సరే పద' అన్నారు,



ఆరున్నర తరువాతగాని పక్కమీాద నుంచి లేవని శ్రీవారు పాపం. ఇద్దరం బయలుదేరి కారు తీసుకొని బీచ్ రోడ్డుకు వెళ్ళాము. వెడుతూ దారిలో కారు ఎలా నడిపేదీ, యాక్సిలరేటర్ అంటే ఏదో, క్లచ్ అనగా యేమిటో, గియర్సు, బ్రేక్సు వగైరా ఎప్పుడు ఎలా ఉపయోగించాలో జాగ్రత్తగా వివరించి, స్టీరింగ్ నా చేతి కిచ్చారు మా వారు. అన్నీ శ్రద్ధగా గమనించి, వారు పక్కన ఉండి నేర్పుతూండగా స్టీరింగ్‌ముందు కూర్చొని కాళ్ళు క్లచ్‌మీాద, యాక్సిలరేటర్‌మీాద పెట్టి స్టీరింగ్ తిప్పటం మొదలు పెట్టాను. ఇక చూడండి. ఆ వెడల్పాటి రోడ్డుమీాద పాములా మెలికలు తిరుగుతూ అష్ట వంకర్లుగా నడవడం మొదలు పెట్టింది కారు.

'అలా కాదు. తిన్నగా పోనీయాలి' అంటారు మా వారు.

'నే నేం చేయను. ఇటు తిప్పుతూంటే అటు పోతుందేమిటి' అంటాను నేను.

అలా ప్రారంభమైంది నా డ్రైవింగ్ మొదటి పాఠం. మొత్తానికి ఎలాగయితే నేం ఒక గంటసేపు మా ఇద్దరి కృషితో కొంతవరకు దారికి వచ్చింది మొదటిపాఠం

అలాగే పట్టుదలతో ప్రతిరోజూ తెల్లవారు జామున శ్రీవారిని వేళ్ళలేపి, నిద్రబద్ధకం వదిలించి బీచ్ రోడ్డున తీసికొని వెళ్ళి డ్రైవింగ్ ప్రాక్టీస్ చేస్తూండేదాన్ని. రోజు రోజుకు అభివృద్ధి ఉండటంవల్ల,

ఎస్. సుగుణాదేవి

● ఇద్దరు స్నేహితులు తిరపతి కొండమీంచి కార్లో దిగ వస్తున్నారు. పాములా మెలికలు తిరిగిన రోడ్డుమీద మలుపువచ్చినప్పుడల్లా వెనక సీట్లో కూర్చున్నవాడు హడిలి పోతున్నాడు. కారు నడుపుతున్న వాడితో "కాస్త నెమ్మదిగా పోనియ్యవోయ్, భయమేస్తోంది" అన్నాడు.

"నేను చేసినట్టు చెయ్, భయం పోతుంది" అన్నాడు కారు నడిపేవాడు.

"ఏమిటది?"


"మలుపొచ్చినప్పుడల్లా కళ్ళు గట్టిగా మూసుకో."

భయంతీరి, ఫరవాలేదు నేర్చుకోగలననే సంతృప్తి అయితే కలిగింది గాని మధ్యలోనె నేర్పేప్పుడు మాత్రం మా గురువుగారి విసుగు చీకాకు చూడాలి. "నీ కెక్కడొస్తుంది డ్రైవింగూ? హాయిగా నిద్రపోయే వాడిని నా నిద్ర అనవసరంగా పాడు చేస్తున్నావే గాని నీవీ జన్మలో నేర్చుకోలేవు" అని విసుక్కునే వారు ఏమైనా పొరపాట్లు జరిగినప్పుడు. అలా అన్నప్పుడల్లా ఉడుకుబోతుతనంతో మరింత పట్టుదల శ్రద్ధ చూపించే దాన్ని.

మధ్యమధ్య "నన్నెందుకు బాధ పెడతావు. డ్రైవర్ని పంపిస్తాను గాని నేర్చుకో. నా నిద్ర చెడగొట్టి నన్ను వేధించకు" అని కోపగించుకుంటూండేవారు. "నా నో సెన్స్. డ్రైవరు పక్కన కూర్చొనా, నేను నేర్చుకొనేది. వీల్లేదు. ప్రొద్దుట నిద్ర చెడుతుందనుకుంటే పోనీ సాయంత్రం వేళల్లోనైనా సరె, మీరే నేర్పి తీరాలి. నేర్చుకొని నేను పందెం గెలవాలి", అంటూ మొండికేసే దాన్ని.

ఎలా అయితేనేం, నేను అప్పుడప్పుడూ బెదిరిస్తూనే నేను డ్రైవింగ్ నేర్చుకోవాలనే కుతూహలం వారికి కూడా కొంత ఉండటం వల్లనైతేనేం నా పోరు పడలేకయితేనేం, చివరకు ఓపిక తెచ్చుకొని నేర్పేవారు పాపం.

అలా విశాలమైన బీచ్ రోడ్డున ప్రశాంతమైన ఉదయంవేళ సముద్రపు గాలిలో స్టీరింగ్ తిప్పుతూ కారు డ్రైవింగ్ నేర్చుకుంటూంటే, అప్పుడే డ్రైవింగ్ అంతావచ్చేసినట్టూ హాయిగా గాలిలో తేలిపోతున్నట్టూ విమానంలో ఎగిరిపోతున్నట్లు అనిపించేది ఆవేళప్పుడు ఆప్రదేశంలో నాలాగే డ్రైవింగ్ నేర్చుకోవడానికి కారుకు "ఎల్" బోర్డులు తగిలించుకొని వచ్చే చాలామంది ఆడవాళ్ళను, మగవాళ్ళను చూస్తూండేదాన్ని. కొంత మంది కొద్ది కొద్ది దెబ్బలు తిన్న కార్లతో తిరిగిపోతూంటె భగవంతుడి దయవల్ల నాకలాంటి పొరపాట్లు జరగనందుకు సంతోషపడేదాన్ని.



కొత్తగా నేర్చుకొనే మగవాళ్ళను చూస్తుంటే వాళ్ళకంటె నేనే బాగా డ్రైవ్ చేస్తున్నానని గర్వపడేదాన్ని. అలాంటప్పుడు మరింత జాగ్రత్త చూపెట్టేదాన్ని.

కాని అలా ప్రాక్టీస్ చేసేటప్పుడు ఎదురుగా కార్లు, బండ్లు సైకిళ్లు వగైరాలు భూతాల్లాంటి బస్సులు, లారీలు వస్తున్నప్పుడు మాత్రం ఇంకేముంది–అవి అమాంతంగావచ్చి కారు మీద పడిపోయాయనే భ్రమ కలిగేది. ఆ భయంతో అలాగే స్టీరింగ్ వదిలేయాలనిపించేది. కాని అవి దాటి పోగానే "హమ్మయ్య" అనుకొనే దాన్ని. మధ్యమధ్య రోడ్డువక్క కుర్రవాళ్ళు "పొంబళ కారు ఓడర పార్" అనుకుంటూంటే విని నవ్వుకుంటూ డ్రైవింగ్ నేర్చుకోడం చాలా సరదాగానే ఉండేది. అప్పుడప్పుడు గియర్సు మార్చేప్పుడు తికమక పడుతూంటేనూ, ఆపమన్నచోట బ్రేకు సరీగా వేయలేకపోయినప్పుడూ మాత్రం మా గురువుగారు "ఇక నా కారు ఖాళీనే, నీ డ్రైవింగ్‌తో" అనేవారు. అప్పుడు మాత్రం నా మనసు కొట్టుకునేది. నిజంగా అంత ఖరీదూ పెట్టికొన్న ఇంత చక్కని కారూ పాడైపోతుందేమో, ఇక రేపటినుండి మాత్రం డ్రైవింగ్ వద్దు అనిపించేది. కాని మర్నాడు తెల్లవారు తూండగా అన్ని మర్చిపోయి మళ్ళీ శ్రీవారిని లేపే దాన్ని. ఒక్కోసారి నేర్పుతూవారు బాగా విసుక్కున్నప్పుడు ఛీ! ఏమయినాగానీ ఇక కారు ముట్టుకో గూడదు అనిపించి అప్పుడే స్టీరింగు వదిలేసి "ఫోండి నాకు డ్రైవింగూ వద్దు ఏమీ వద్దు నేను నేర్చుకోను, మీరు నేర్పనూవద్దు"అమ్మనే దాన్ని. ఏమిటో మధ్యలో వారిని ఉద్ధరిస్తు

న్నట్టు. మళ్ళీ మంచి మాటలతో చెప్పించుకొని బయల్దేరే వాళ్ళం. ఏం విసుక్కున్నా వారుచాలా నేర్పుతోను ఓర్పుతోనూ నేర్పేవారు.

ఇలా పదిహేనురోజుల ప్రాక్టీసుతో బాగా రష్‌గావుండే పేరిస్ కార్నర్, మౌంట్ రోడ్డు లాంటిచోట్ల మాత్రం బీచ్‌రోడ్డున డ్రైవ్ చేసినట్టు చేయలేకపోయినామిగతా రోడ్లమీద బాగానే డ్రైవ్ చేయగలిగేదాన్ని. ఇక చివరిరోజు తిరిగి వచ్చేప్పుడు మా వారు 'ఇక నీకి డ్రైవింగ్ చాలే రేపటి నుండి మాత్రం దయచేసి నా నిద్ర చెడగొట్టకు. నేనిక తెల్లవారు జామున లేచి రాలేను. కావాలంటే మనింటివద్ద రోడ్డు రష్‌గా ఉండవు గాబట్టి, ఇక నీవే ప్రాక్టీస్ చేసుకో' అంటూ పేచీ పెట్టారు.

దానికి తగినట్టుగానే ఆ రోజు అనుకోని సంఘటన ఒకటి జరిగింది. మేము ఉండేది కోడంబాకంలో అవటంవల్ల ప్రతిరోజు డ్రైవింగ్ నేర్చుకోవడానికి వెళ్ళేప్పుడూ, వచ్చేప్పుడూ చిన్న గేటు దాటి వెళ్ళవలసి వచ్చేది. లెవెల్ క్రాసింగ్ దగ్గరకు రాగానే స్టీరింగ్ మా వారికిచ్చేదాన్ని డ్రైవింగ్ సీటు మార్చుకునేవాళ్ళం. ఆరోజు కూడా ఎప్పటిలాగానే మేము అక్కడకు చేరుకునేప్పటికి గేటు వేసివుండటంవల్ల కారు ఆపి, ఇక స్టీరింగ్ మా వారిని తీసుకోమన్నాను. కాని వారు ఇక మిగిలిన ఆ కొంచెం భయంకూడా తీర్చి గేటు దాటించాలనే ఉద్దేశ్యంతో 'ఫరవాలేదు, ఏమీ భయపడకు' అన్నారు. ఎంత చెప్పినా ఆయన వినలేదు.

మేమిద్దరం అలా వాదించుకుంటూండగానే గేటు తెరిచారు. మా ముందున్న కార్లన్నీ వెళ్ళిపోతున్నాయి. ఎలాగో ధైర్యంచేసి కారు స్టార్ట్ చేశాను సరిగ్గా గేటు దాటబోయే సమయానికి ఒక గేటుమూసి రెండో గేటు కూడా మూయబోతున్నారు. త్వరగా గేటుదాటాలనే తొందరలో ఆదేమాదిరి తొందరతో ఎదురుగా వచ్చే సైకిలును గమనించలేదు నేను. ఇంతలో ఆదుర్దాతో మా వారు 'బ్రేకు, బ్రేకు' అంటూ సడెన్‌గా బ్రేక్ నొక్కి స్టీరింగ్ పట్టుకున్నారు ఖంగారుగా నేను పక్కకు తిరిగి చూస్తే ఏముంది, మా కారుతో ఢీకొనటంవల్ల ముందు చక్రం అష్టవంకర్లుపోయిన సైకిలును లేవదీసుకుంటూ సైకిలుమీదనుంచి పడటంవల్ల దెబ్బ తగిలిన చేతిని సవరించుకుంటూ ఒకతను కనిపించాడు. ఇదంతా క్షణంలో జరిగిపోయింది. నాకు ఒకటే ఖంగారుతో మతిపోయినట్లయింది. గేటుమూసే హడావుడిలో ఎలాగో కోడంబాకంవైపు మేము, మాంబళంవైపు అతనూ గేటు దాటాము. ఇదంతా చూసిన పోలీసు కానిస్టేబుల్ కేసు వ్రాసుకోవాలంటూ తయారయ్యాడు.


తీరా దగ్గరకు వచ్చాక అతను మమ్మల్ని బాగా ఎరిగిన వాడవటంవల్ల 'ఎల్' బోర్డును చూచి నవ్వుతూ

కేసు వ్రాయకుండా సైకిలతనికి మాత్రం రిపేర్‌కని అతను కోరిన యిరవై రూపాయలు మా చేత ఇప్పించి పంపించాడు. సైకిలతను కూడా మంచివాడవటంతో ఇరవై రూపాయలతో మమ్మల్ని వదిలిపెట్టి వెళ్ళిపోయాడు. పాపం దెబ్బతిన్న కొత్త సైకిల్నీ అతన్ని చూచి ఒకపక్క జాలివేస్తున్నా పైకిమాత్రం 'యల్' బోర్డులు చూచైనా జాగ్రత్త పడక్కర్లా' అని నా తప్పేమీ లేదన్నట్లు దబాయించబోయాను. కాని మావారు 'చాల్లే! ఇక అపు. చేసిన ఘనకార్యం చాలక ఇంకా దబాయింపు కూడాను పైగా' అన్నారు కోపంగా.

'ఇందులో నా తప్పేమీ లేదు. నేను ముందే చెప్పాను గదా! విన్నారా మీరు' అన్నాను నేను. వారింకేమీ అనలేక ఊరుకున్నారు. ఈ గొడవలతో ఇంటికి చేరుకునేప్పటికి చాలా పొద్దెక్కింది అంతే, ఇక ఆ రోజుతో మళ్ళీ కారుజోలికి పోలేదు.

ఆ తరువాత రెండుమూడు నెలలకు మా తమ్ముడు వచ్చాడు. వేసవి సెలవు లవటంవల్ల మా చెల్లెలు, మా అక్క కూతురు కూడా అప్పుడు మాయింటివద్దే ఉన్నారు. అంతలో తిరుపతిలో జరిగే మా బంధువుల అమ్మాయి పెండ్లికి ఆహ్వానం వచ్చింది. స్కూలుఫైనలు పరీక్షల్లో ప్యాసైతే తిరుపతి వస్తానని వెంకటేశ్వర స్వామితో చెప్పుకుందట మా అక్క కూతురు. సరే ప్యాసై పి.యు.సి. పరీక్షలు కూడా వ్రాసింది గాని ఆ మ్రొక్కుమాత్రం అలాగే ఉంది. రిజల్ట్సు రాకముందే ఆ మొక్కుబడి చెల్లించుకోవాలని ఉంది ఆ పిల్లకు. ఎలాగూ తిరుపతిపెండ్లికి వెళుతున్నాం గదా అన్నీ కలసి వస్తాయి వేసవి కాలం తిరుపతి కొండలమీద అందరం నాలుగురోజులు కులాసాగా గడపవచ్చని అందరం కలసి బయలుదేర కారు తీసుకొని తిరుపతి వెళ్ళాము.

అక్కడ పెండ్లి చూచుకొని మా అక్కగారమ్మాయి మ్రొక్కుబడి స్వామికి చెల్లించి సరదాగా నాలుగు రోజులు కొండమీద గడిపాము. అయిదవరోజు తెల్లవారు జామున లేచి బయలుదేరి తిరుగు ప్రయాణమైనాము. కొండ దిగి తిరుపతి దాటి కొంతదూరం వచ్చాక డాష్‌బోర్డు క్రింది భాగంలో కొన్ని కాగితాలమధ్య నుంచి రెండు 'ఎల్' బోర్డుల అట్టముక్కలుతొంగిచూడటం ముందుసీటులో కూర్చుని ఉన్న మా తమ్ముడు గమనించి వాటిని బైటకు లాగాడు. 'ఏమిటీబోర్డులు' అన్నాడు. 'మీ అక్కతో నీవు డ్రైవింగ్ విషయంలో పందెం వేశావుగా, అప్పుడు కొన్నాళ్ళు డ్రైవింగ్ నేర్చుకుందిలే మీ అక్క' అన్నారు మా వారు. 'నిజంగానా ?' అన్నాడు. 'నిజమే' నన్నారు, శ్రీవారు కాని ఎందుకో మా వాడికి మాత్రం నేను కారు డ్రైవింగ్ నేర్చుకున్నానంటే నమ్మకం కలగలేదు. నమ్మక నా వైపు తిరిగాడు. అవునన్నాను.



అయినా నమ్మలేదు. సందేహం తీరక మళ్ళా పందెం మొదలు పెట్టాడు.

'సరే చూస్తాను అక్కా! నీవు డ్రైవింగ్ నేర్చుకున్నమాట నిజమయితే ఈ రోడ్డుమీద నేను చెప్పిన చోటునుండి ఒక్క ఫర్లాంగు మాత్రం నీవు డ్రైవ్ చేయి. నేను నమ్ముతాను' అన్నాడు.

'ఏమి పందెం' అన్నాను నేను నవ్వుతూ.

'యాభై రూపాయలిస్తాను' అన్నాడు నేను నేర్చుకోలేదనే నిశ్చయంతో పాపం. మావారు వింటూ నవ్వుతూ 'ఓడిపోతావోయ్' అన్నారు. అయినా నమ్మలేదు మావాడు.

'ఆల్ రైట్. అతని ఇష్టం వచ్చిన చోట ఆపండి' అన్నాను నేను ధైర్యంగా. 'సరే' అని అతను ఆపమని చెప్పినచోట కారు ఆపారు మావారు. వెనుకసీటునుంచి దిగివచ్చి డ్రైవింగ్ సీటులో కూర్చున్నాను నేను. పదిహేనురోజులు పట్టుదలతో ప్రాక్టీస్ చేసిఉన్నానేమో డ్రైవ్ చేస్తూంటే ఫర్లాంగుకాదు, నాలుగు ఫర్లాంగులు వెళ్ళినా నాకు ఆపాలని లేదు. మావాడు ఆశ్చర్యంతో అప్పటికిగాని నమ్మలేదు. 'ఓడిపోయాను' అని వప్పుకుని, డ్రైవింగ్ జోకులు, అవీ ఇవీ చెబుతూ ఎంత దూరం వెళ్ళిందికూడా మర్చిపోయాడు.

అలా ఇంచుమించు నాలుగైదు మైళ్ళు వెళ్ళడంతో 'నగరి' దగ్గరకు వచ్చాము.

'ఇక ఊరిలోకొచ్చాం ఆపేస్తా' నంటాను నేను. 'వద్దు అలా కాదు. హొటల్‌కు వెళ్ళి కాఫీ తీసుకుందాము. అందాకా పోనివ్వ' మన్నారు, కృష్ణార్జునులలాంటి అబావ బావమరుదులిద్దరునూ. సాధారణంగా మేము ఎప్పుడు తిరుపతి వెళ్ళినా దారిలో 'నగరి'లో ఉన్న వాటిల్లో కాస్త శుభ్రంగాను రుచిగా ఉండే ఒక అయ్యర్ హొటల్లో సమయాన్ని బట్టి కాఫీ టిఫిన్ వగైరాలు అవసరానికి తీసుకుంటుంటాము. ఆ హొటల్ వరకుపోయి ఆపుకుందామని మా వాళ్ళు, బస్సులు, జనం రద్దీ చూచి 'ఆపేస్తా'నని నేను; అంటూ పోతూనే ఉండగా అక్కడి జనం వింతగా మా కారువైపు చూడటం గమనించాము మేము. జన సమ్మర్దం వల్ల కారు నెమ్మదిగా పోనిస్తున్నాను. ఇంతలో 'చూడరా వెంకయ్యా; నువ్వూ వున్నావు నేనూ ఉన్నాను, ఎందుకూ మనం? ఆడకూతురు కారు తోలుతున్నది. చూడరా ఏం జోరుగా తోలుతోందో చూడు' అనే మాటలు వినిపించాయి. అది విన్న మా వాళ్ళు మరింత ఉత్సాహంతో 'ఊ పోనీయ్, పోనీయ్' అంటూ నన్ను హెచ్చరిస్తున్నారు. కాని నాకు నవ్వాగడంలేదు. ఇంతలో హొటల్ దగ్గరకు చేరుకోవడంతో ఇక కారు ఆపాను. అందరం హొటల్లోకి వెళ్ళి అయ్యరిచ్చిన వేడి వేడి కాఫీ; టిఫిన్ తీసుకొని అలసట తీర్చుకొని బైటకు వచ్చాం. ఇక అక్కడి నుంచే మా వారి డ్రైవింగ్‌తో సరదాగా కబుర్లు, నవ్వులతో ఇంటికి చేరుకున్నాము

'మొత్తానికి కష్టపడి ధైర్యంగా డ్రైవింగ్ నేర్చుకొని ఇప్పటికి ఈ చిన్న పందెం గెలిచావుగాని అసలు పెద్ద పందెం ఉందిగా, అది గెలవాలి' అంటూ మా తమ్ముడు నేను అప్పటికి గెలిచిన యాభై రూపాయలు ఇచ్చాడు, పందెం పేరుతోనైనా నేను ధైర్యంచేసి డ్రైవింగ్ నేర్చుకున్నందుకు సంతోషిస్తూ.

ఆ రాత్రి మెయిల్‌కు అతను బెజవాడ బయలుదేరి వెళుతూ 'నేను మళ్ళీ వచ్చేప్పటికి వెయ్యిరూపాయల పందెం గెలవటానికి సిద్ధంగా ఉండాలి అక్కా! వస్తాను మరి!' అంటూ వెళ్లాడు.

నా కారు డ్రైవింగ్ అలా మా తమ్ముడి వేయి రూపాయల పందెంతో ప్రారంభమై యాభై రూపాయలు గెలవటంతో ఆగిపోయివుంది.

□□□



గతి తప్పిన కరుణ



సినిమా పన్నెండు గంటలకే అయిపోయింది. చప్రున కారు బైటికి తీసింది కరుణాదేవి. వ్యాసమూర్తి ఫ్రంట్ సీట్లోనే ఆవిడకొంచెం దూరంగా కూర్చున్నాడు.

"సినిమా నీకు నచ్చలేదా?"

"అబ్బే, నచ్చిందండీ—"

"నీకు క్రైమ్ పిక్చర్లంటే ఇష్టం గాబోలు—"

"అవీ యిష్టమే ననుకోండీ... కాని నే నింగ్లీషు పిక్చర్లెక్కువ చూడను."

— సాయంత్రం నాలుగున్నరకి ఆఫీసుకి ఫోన్ చేసింది కరుణాదేవి... "చూడూ, ఆ ఫర్నిచర్ కంపెనీ ప్రొప్రయిటర్ సికింద్రాబాద్‌లో ఉంటున్నాట్ట—ఇప్పు డైదింటికి వొస్తే మాట్లాడొచ్చంటున్నాడు. ఫోన్ చేస్తే, వెళ్ళి మాట్లాడదాం... ... నువ్వు పర్మిషన్ తీసుకుని బైటి కొచ్చేసి మీ ఆఫీసు గేటు దగ్గరే నుంచొని నా కోసం చూడు... ఇదుగో, కారు తీసుకు వచ్చెయ్యడమే... నిన్ను అక్కడే పికప్ చేస్తాను. ఆలస్యమా, అయితే కావచ్చు! నువ్వెవరికి జవాబు చెప్పాలోయ్, కుర్రాడా! ... ... అక్కడే తాజ్‌లో భోంచేసి ఏదేనా ఇంగ్లీషు పిక్చరకి వెడదాం; సిద్ధంగా ఉండు!" అంది—

"పన్నెండు దాటింది. మీ మెయిన్ గేటు మూసేస్తారు కాబోలు...?"

"ఔనండి. కాకపోయినా నేను రూముకి వెళ్ళట్లేదు."

"ఏం?"

"వరంగల్‌లో నా ఫ్రెండొకడు కాలేజీలో ట్యూటర్‌గా పనిచేస్తున్నాడండి. ఈ మధ్యనే పెళ్ళైంది... ఆవిణ్ణి తీసుకొని సైట్ సీయింగు కొచ్చాడు, హైద్రాబాదు... రూమ్ వాళ్ళకిచ్చేసి నేను ఫ్రెండ్స్ దగ్గర కాలక్షేపం చేసేస్తున్నాను, మొన్నట్నుంచీనూ..."

"ఐసీ—" కరుణాదేవి నవ్వింది. "గుడ్. అలా వుండాలి!"

"నిన్న మా కో-వర్కెయినీ జహీరుద్దీన్ ఇంట్లో పడుకున్నాను. ఇవాళ ఏ. సీ. గార్డ్స్‌లో నరసింగరావింటికి పోతాను ... అతను ఫేమిలీని పుట్టింటికి పంపేశాడు లెండి."

"ఏబ్సర్డ్. వెళితే వెళ్ళొచ్చుగాని ఈ అర్ధరాత్రప్పుడు అతన్ని డిస్టర్బ్ చెయ్యాలా, ఈ భాగ్యానికి—? మా బంగళాకొచ్చి, మా గెస్ట్‌రూమ్‌లో పడుకుని నిద్రపో ... పొద్దుటే కాఫీ తాగి కార్లో వెడుదువు గాని!—"

"మళ్ళీ మీ కెందుకండీ, అనవసరం శ్రమ?— ఏ.సీ. గార్డ్స్‌దార్లోనే కదండీ,— అక్కడ డ్రాప్ చెయ్యండి చాలు—"

"నథింగ్ డూయింగ్... ..."

కారు టేంక్ బండ్ ఎక్కింది. కరుణాదేవి ఆ అందమైన రోడ్డిచ్చిన ప్రోత్సాహాన్ని స్వీకరించి స్పీడ్ ఎక్కువ చేసింది. కాని సరిగ్గా మధ్యకొచ్చేసరికి రోడ్డుమధ్యని నిశ్శబ్దం తీసుకుంటున్న వో జంతువుని చూసి తక్కువ చెయ్యవలసివచ్చింది. తప్పుకొని మళ్ళీ జోరుగా నడపసాగింది.

అక్కడ, వుమెన్స్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్‌వారి స్టాల్ చాటున ఒక దృశ్యం వారిద్దరి దృష్టినీ ఆకర్షించింది... ఎవరో వొక జంట ... పక్కపక్కగా కూర్చున్నారు... ఇద్దరి మధ్యా చీమదూరే సందైనా లేదు. ఒకరి చుట్టూ వొకరు చేతులు వేసుకొని, ఒకరి చెంప ఒకరి కానించుకొని వున్నారు... కార్లు ఒస్తూనేవున్నాయి. ఆగకుండా పోతూనే ఉన్నాయి ... కార్లలో వెళ్ళే వాళ్ళకి మన సంగతే పట్టిందా అన్నట్టు వాళ్ళిద్దరూ ప్రపంచాన్ని మరిచి అలా కూర్చున్నట్టుంది.

వ్యాసమూర్తీ కరుణాదేవీ ఒకరి కళ్ళలో కొకరు చూసుకున్నారు.

వ్యాసమూర్తి మాట్లాడుదామని నోరు తెరిచాడు. కాని అతనికి మాట రాలేదు. నిస్సహాయంగా రెండోసారి ఆమె వేపు చూశాడు.

సీజన్లు, టైములు లేని మానవ ప్రేమను గురించి వొకటి రెండు వాక్యాలు; ప్రస్తుతం కనబడ్డ దృశ్యం మీద ఒక వ్యాఖ్య, కరుణాదేవి మస్తిష్కంలో నాట్యమాడాయి. ఆమె గొంతు సవరించుకుని అతని వేపు చూసింది... ... వెంటనే చూపు రోడ్డు మీదికి మళ్ళించుకొని, మాటలు గొంతులోనే ఉపసంహరించుకొంది. కాని ఆమె నోటు పక్కుమని నవ్వు

భమిడిపాటి రామగోపాలం

మాత్రం రాలిపోయింది. మరుక్షణంలో ఆమె మునివంట పెదవి నొక్కుకుంది.

• • •

బంజారా హిల్స్‌లో, కరుణా విల్లా'లో గెస్ట్ రూమ్‌లో వ్యాసమూర్తి కూర్చున్నాడు. అతనికి నిద్ర పోదామని లేదు నిద్రరానూ లేదు. ఒకసారి ప్రయత్నించాడు కాని, అదెంతో కృత్రిమంగా తోచి లేచి కూర్చున్నాడు. ఇక ఇప్పుడిప్పుడే ప్రయత్నించడు. నిద్రకంటే ముఖ్యమైనదేదో, అసాధారణమైనదేదో, జరగాలని అతని కనిపిస్తోంది...

నిద్రొచ్చేదాకా ఏదేనా రాసుకోవాలనుంది; ఇన్ని తెల్లకాయితాలు పడెయ్యండి—అని పుచ్చుకున్న లెటర్‌పాడ్‌లోని కొన్ని కాయితాలు టీపాయ్ కింద చిన్న చిన్న ముక్కలుగా, కొన్ని నలిగిపోయిన ఉండలుగా ఉన్నాయి. కొన్ని మాత్రం నీటుగా దీటుగా నిండిపోయి టీపాయ్ మీద వున్నాయి. వ్యాసమూర్తి వాటిని చదువుతూ, ఆలోచిస్తూ జ్ఞాపకాలు తెచ్చుకుంటూ, ముందుకి వెళ్ళడంకోసం వెనక్కి వెళ్ళే ప్రక్రియ సహాయం తీసుకొంటున్నాడు.

ఎనభై రోజులైంది; వ్యాసమూర్తి కరుణాదేవిని మొట్ట మొదటిసారి చూసి...

2

'రాజారావుగారు ఫారిన్ వెళ్ళేరు.' అంది కరుణాదేవి.

'నేను తమ కోసమే వొచ్చానండి—'

కరుణాదేవి ప్రశ్నార్థకంగా చూసింది.

'నన్ను హనుమంతరావుగారు పంపేరు... మీతో నా గురించి ఫోన్లో చెబుతానన్నారు...'

ఓహో, అతనా, నువ్వన్నట్టు చూసింది కరుణాదేవి. హనుమంతరావుగారు నిన్న ఫోన్‌లో — 'నీ దగ్గిరికో అబ్బాయిని పంపిస్తాను; అతనికి నీవల్ల ఓ ఉపకారం కావాలి; నాకు చేసినట్టే భావిస్తాను—' అన్నప్పుడా అబ్బాయి ఇంత ముదురుగా ఉంటాడని, ఇంత గడుసుగా మాట్లాడతాడని, ఇంత నిబ్బరంగా నించుంటాడని — అనుకోలేదు —అతనేదో చెప్పుకు పోతాడనీ, అలా చెప్పుకు పోకుండా వో నిమిషం ఆపాలనీ అనిపించిందామెకి.

'హనుమంతరావుగారు కేంప్ వెళతానన్నారు!...?'

'నిన్న జీ. టీ. లో వెళ్ళేరండి.'

'వాళ్ళమ్మాయి దెబ్బ్యకాల్చుకుందటనే; ఇప్పుడెల్లా వుంది?'

'కొంచెం నయమేనండి...'

'వంటమనిషి దొరకలేదన్నారు...?'

'లేదండి... ...డ్రైవరు వంటులే ఒండి పెడుతున్నాడంకానూ.'

ఇంకేమేనా అడుగుతారా అన్నట్టు చూస్తూ ఉండిపోయాడతను.

'గాజులక్ష్మీ!' అని కేకేసింది కరుణాదేవి ... అల్లంత దూరాన, ఆవతలి ద్వారాన రెండుమూడు రంగులు తళతళ లాడాయి.

'కాఫీ తీసుకు రా' అనేసి కూడా

'టీ తీసుకుంటారా ?', అని మృదువుగా అతన్ని సంప్రతించి

'ఏదైనా ఫర్వాలేదని అతనన్నాక

'ఇవన్నీ ఎందుకు లెండి, ఇప్పుడు' అనలేదు కదా అని

'ఫర్వాలేదనుకుంది — కరుణాదేవి.

'మీ పేరు ?'

'వ్యాసమూర్తి'

'అబ్బా! వ్యాసమూర్తే!' - గలగలా నవ్వింది కరుణాదేవి. 'ఏ వ్యాసమూర్తి ?'

'ఆదిరాజు వారు మా యింటి పేరు.'

'అది కాదు నే నడిగింది... ...' చమత్కారానికి తెచ్చుకున్న నవ్వు నిండుగా, హృదయ పూర్వకమై వొచ్చేసింది: 'భారతం వ్రాసిన వ్యాసుడా, భాగవతం వ్రాసిన వ్యాసుడా ?...'

ఆవిడ తనితో కులాసాగా మాట్లాడుతున్నందుకు సంబరపడి తనని తాను అభినందించుకున్నాడు. అందులో మునిగిపోయి 'ఇద్దరూ వొకరే కదండీ' అన్నాడు.

'ఇద్దరూ వొకరే... ...' నవ్వుతూ చూచుంది కరుణాదేవి. ఓన్. ఇంతేనా, అన్న హేళన లేకపోలేదు, ఆ నవ్వులో. తల ఆడించి 'కాని, ఇద్దరూ ఒకలెల్లా అవుతారు ?' అంది

చిక్కమొహం వేసేడు, వ్యాసమూర్తి. ఇదేదో సర్వీస్ కమీషన్ ప్రశ్న లాగే ఉంది ఒకవేళ. ఇదే వొస్తే ?

... మరుక్షణంలో అతను అవకాశం చిక్కబట్టుకొని చకచకా మాట్లాడేడు: తను గ్రాడ్యుయేట్; ఫస్ట్ క్లాస్; యూనివర్శిటీ రేంక్. స్పోర్ట్స్‌మన్; యన్. సీ సీ; కల్చరల్ ఎసోసియేషన్ జాయింట్ సెక్రటరీ. మెడల్స్; ప్రయిజెస్; మెరిట్ సర్టిఫికేట్స్. ప్రస్తుతం గ్రూప్-టూ సర్వీస్‌లో ఒక ఉద్యోగం కోసం ప్రయత్నం. వ్రాతపరీక్షలు చాలా బాగా వ్రాసేడు ఇంటర్వ్యూకి ఆరు రోజులుంది; మంచి రికమెండేషన్ ఉంటేనే మంచి ఉద్యోగం దొరుకుతుందంటున్నారు... ...

'... ... ఈ పని మీవల్లే కావాలని హనుమంతరావు గారన్నారండి'

'నోనో... రాజారావు గారైతే ఏమో కాని-నేనా'

'ఆ విషయం డిస్కస్ చేసేరండి. వారికంటే తమరు తల్చుకొంటేనే బాగా పని జరుగుతుందన్న నిశ్చయాని కొచ్చేరండి, హనుమంతరావు గారు...'

కాఫీలు వచ్చేయి. మాటలు ఆగేయి.



"–ఇంతాచేసి స్టేట్ గవర్నమెంట్లో ఉద్యోగానికా? రాజారావుగారైతే ససేమిరా కలగ జేసుకోరు. నేను కలగజేసుకున్నానని తెలిస్తే ఊరుకోరు కూడానూ. ఇంతకీ హనుమంతరావు గారికి మిమ్మల్ని స్టేట్ గవర్నమెంట్లో పెట్టవలసినంత ఇస్టేమొచ్చిందో... సరే ఇంటర్వ్యూ పదకొండో తారీకు నన్నారుగా. పదో తేదీ సాయంత్రం వోసారి కనిపించండి, మిమ్మల్నో చోటికి తీసుకువెళ్తాను–" అంది కరుణాదేవి.

వ్యాసమూర్తి లేచి నమస్కారం చేసేడు. "చాలా థేంక్సండీ" అన్నాడు. అతని మొహంలో చిరునవ్వు మెరిసింది. "హనుమంతరావు గారన్నట్టే జరిగిందండి, సరిగ్గాను. రాజారావు గారంటే పని జరగదని ముందే చెప్పారాయన. ఈ సమయంలో ఆయన ఫారిన్ వెళ్ళిపోయుండడం నా అదృష్టం..."

అతనలా వెళ్ళిపోగానే కరుణాదేవి ఫోన్ఎత్తి ఓ నెంబరుడయల్ చేసి "నేను తొందర పడుతున్నానా?" అనుకొని, నవ్వుకొని, మాట్లాడ సాగింది.

● ● ●

ఇంటర్వ్యూకు ముందు రోజున వ్యాసమూర్తి కరుణా విల్లాకు వెళ్లాడు. ఆవిడ కార్లో, వెనక సీట్లో కూర్చుని సర్వీస్ కమీషన్ మెంబర్గారింటికి వెళ్ళారు. మెంబర్ గారికి తెలుగు బాగా రాదు. ఉర్దూ లోనే వాళ్ళిద్దరూ ఏదో మాట్లాడుకుంటూ లోపలికి వెళ్ళారు. పది నిమిషాలయ్యేక వ్యాసమూర్తికి 'బా' ఒచ్చింది. మరో పది నిమిషాలకి మెంబర్గారి భార్య, కరుణాదేవి, మెంబర్గారూ, ఇవతలికొచ్చేరు.

వ్యాసమూర్తితో మెంబర్గారు ఒక్క వాక్యం కూడా మాట్లాడలేదు. కాని అతనికి తప్పకుండా ఏదో ఉపకారం చేసేటట్టు, అతని కళ్ళల్లోకి దయగా చూసేడు.

● ● ●

ఇంటర్వ్యూనాటి సాయంకాలం కరుణాదేవిని చూడడానికి వెళ్ళేడు వ్యాసమూర్తి. అతన్ని చాలా కరుణతో చూసిందావిడ. స్వయంగా టీ తెచ్చి యిచ్చింది. ఇంటర్వ్యూలో తనని పరీక్షించినవిధం, తనని అంతలేసి పెద్ద పెద్ద ఆఫీసర్లు గుర్తించిన విధం అతను వర్ణించి చెబుతూ వుంటే ఆమె చాలా ఉత్సాహంతో వింది.

తను హాల్లోకి వెళ్ళగానే అందరి మొహాలూ చిరునవ్వులతో కలకలలాడేయని వ్యాసమూర్తి చెప్పగానే ఆవిడ సోఫాలో వెనక్కి చేరబడి కాలుమీద కాలు వేసుకొంది.

● ● ●

ఉద్యోగానికి ఆర్డర్ వచ్చిననాడు వ్యాసమూర్తి మళ్ళీ కరుణా విల్లాకు వెళ్ళాడు. థేంక్స్ చెప్పాడు.

"నాకెందుకూ థేంక్స్!– మీ హనుమంతరావు గారికి చెప్పు" అందావిడ.

మా దగ్గరికి పంపించి నందుకు ఆయనకి థేంక్స్ చెప్పవలసిం దేనండి"

"ఉండు మరిచిపోకుండా ఈ థేంక్సు పార్టీ ఈయనక్కూడా యిద్దాం-" అంటూ కరుణా దేవి, మెంబర్‌గారి నెంబరు డయల్ చేసి ఫోన్‌లో మాట్లాడింది ... "విన్నావా? ఆయన కూడా నాకే థేంక్సంటున్నారు" అని నవ్వుతూ ఫోన్ పెట్టేసింది.

వ్యాసమూర్తి ఆశ్చర్యంగా చూశాడు.

"... మేం చేసిం దేముంది. మీరు పంపిన కేండిడేట్ అన్నిటా ఫస్ట్ రావడమే కాకుండా, మేం అడిగిందే తడవుగా అన్నిటికీ ఆన్సర్స్ చెప్పేడు. అంత బ్రిలియంట్ మేన్‌ని గవర్నమెంట్ సర్వీస్‌లో మా ద్వారా చేర్పిస్తున్నందుకు మీకు థేంక్స్ - అన్నాడోయ్, ఆయన!" అన్నది కరుణా దేవి.

వెంటనే లేచి "—ఇంకేమిటి, విశేషాలు?— నేను సికింద్రాబాదు వెళ్ళాలి. ఏమైనా మాట్లాడాల్సివుంటే పద, కార్లో కూర్చుని మాట్లాడుదువు గాని. మళ్ళీ కార్లో వచ్చేదువుగాని." అంది.

ఏం మాట్లాడ్డానికి లేకపోయినా సరే, ఆవిడతో కార్లో కూర్చుని ప్రయాణం చేసే అవకాశం పోదులుకోలేక వ్యాసమూర్తి ఆవిడ్ని అనుసరించేడు.

● ● ●

కంటోన్మెంట్‌లో ఎవరో మిలిటరీ ఆఫీసర్‌తో పదిహేను నిమిషాలు మాట్లాడిందావిడ. కారు డ్రైవరూ, వ్యాసమూర్తీ ఏకాంతంగా కైటు కూర్చోవల సొచ్చింది.

"చుట్టాలా; వారూ మీరూ?" అన్నాడు వ్యాసమూర్తి.

"ఎవడికి తెలుసు?" అని అటు తిరిగి బీడీ ముట్టించాడు డ్రైవరు. అంతే.

తిరిగి వచ్చేటప్పుడు టాంక్‌బండ్ ట్రాఫిక్ ఐలండ్ దగ్గర "కారిక్కడాపిస్తే నేనిలా గన్‌ఫౌండ్రీకి వెళిపోతానండీ" అన్నాడు వ్యాసమూర్తి.


"గన్ ఫౌండ్రీ కెందుకు?"

"నా రూమ్ అక్కడేనండి"

"ఊఁహూఁ, కారు అటు పోనీ వోయ్"

కాలేజ్ దగ్గర దిగి, వ్యాసమూర్తి రెండడుగులు వేసేడు. కారు ఫతేమైదాన్ రోడ్డు వేపు తిరిగి వెళ్ళిపోతూ ఉండడం ఆశ్చర్యంగా గమనించాడు. కారు వెళ్ళిపోడంలో ఆశ్చర్యం ఏమీ లేదు, కాని మొత్తం మీద ఏదో ఆశ్చర్యపడవలసింది జరిగినట్టుంది.

దక్షిణామూర్తి అతనూ అక్కడ ఢీకొట్టుకున్నారు.



3

"ఏంవోయ్! ఎటు చూస్తూ నడుస్తున్నావ్? ... ఇంకో రెండడుగులు వేసి ఆ స్టేట్ బ్యాంక్ దగ్గర ఇలా నడిచేవంటే చాలు ..." అన్నాడు దక్షిణామూర్తి నవ్వుతూ

"నాకు స్టేట్ బ్యాంక్ దగ్గర ఈ వేళప్పుడేం పనండీ-ఏదో తమలాంటి వాళ్ళకి తప్ప-" అన్నాడు వ్యాసమూర్తి తనూ నవ్వేస్తూ.

"అదే, అదే!- ఆ కార్లోంచి దిగిన వాడు ఇంకెలా మాట్లాడుతాడ్నే-! ఇంతకీ ఈవిడ్నెలా పట్టావ్?"

"పట్టడం ఏమిటి, నేనేం దయ్యాన్నా, శనినా?"

"దయ్యానివి కాకపోవచ్చుగాని, శనివి మాత్రం అవును!"

"అయితే అయ్యానుగానీ, ఇవాళ్టితో నా శని విరగడైపోయింది. గ్రూప్-టూ సర్వీసెస్‌లో నాకు సెలక్షన్ వచ్చింది. ఇవాళే ఆర్డర్సు వచ్చాయి ... ..."

"ఓఁ-అలా చెప్పు!- ఈవిడద్వారా వచ్చుంటుంది!" అన్నాడు దక్షిణామూర్తి ఆశ్చర్య పడకుండా.

"ఈవిడ, ఈవిడంటున్నా రేమి

టుండీ- ఎవరో పక్కనే ఉన్నట్టు!- ఆవిడ అప్పుడే బంజారాహిల్స్‌కి వెళ్ళిపోయుంటుంది!"

దక్షిణామూర్తి నవ్వేశాడు. "అబ్బో, అబ్బో! బంజారాహిల్స్! చాలాదూరం వెళ్ళిందన్నమాట, వ్యవహారం!- జాగ్రత్త సుమా! అక్కడ మేడల గోడలే కాదు; మనుషుల మనసులూ రాళ్ళమయంగా ఉండొచ్చు!" పరిహాసం మేళవించిన మందహాసం విసురుతూ, దక్షిణామూర్తి దక్షిణ హస్తంతో వ్యాసమూర్తి వీపుమీద ఓ బరువైన గుల్ల దెబ్బ వేసేడు.

దక్షిణామూర్తి ధోరణి చాలా ఎబ్బెట్టుగానే ఉంది అయినా సంతోషంలో, ఆనందాతిరేకంలో, తను నుంచి ఉద్యోగం సంపాదించేసన్న సంగతి నలుగురూ తెలుసుకుంటున్నారన్న గర్వంలో, గుర్తించికూడా పట్టించుకోలేదు వ్యాసమూర్తి.

తనకీ ఆవిడకీ పరిచయం కావడం, అదంతా పరాసగా చెప్పేశాడు.

దక్షిణామూర్తి డిప్లొమాటిక్‌గా నవ్వేడు.

"ఊఁహూఁ... హనుమంతరావు గారూళ్ళో ఉన్నారా?"

లేరు. "టూర్ ప్రోగ్రాంప్రకారం యివాళ రాజమండ్రిలో ఉంటారు. ఐదార్రోజుల్లో వొచ్చేస్తారు..."

"ఆయనేం చెప్పేరు నీతో, ఈవిణ్ణి గురించి?"

"ఏం చెప్పలేదు. ఫలానాచోట వాళ్ళిల్లు; ఆవిడకి నీ గురించి ఫోన్లో చెప్పాను, ఓసారి నువ్వెళ్ళి కనబడు, నీకు తప్పకుండా హెల్ప్ చేస్తుంది; అన్నారు-"

"ఆవిడ ఎవరూ ఏం కథా- ఇవేం చెప్పలేదూ-?"

"ఆవిడ డాక్టర్ రాజారావుగారి భార్య?"

"అది సరే లేవోయ్- అసలు సంగతేం చెప్పలేదన్నమాట... ... పోనీలే—నిన్నెలా చూస్తోంది?"

"చాలా దయగా చూస్తుంది—"

దక్షిణామూర్తి మళ్ళీ భావగర్భితంగా నవ్వాడు. "దయేమిటోయ్, వెర్రివాడా! దయ చాలారోజులై ఆవిడలో కొన్ని విడిచి వెళ్ళిపోయింది. ఆప్యాయంగా అను, ఇష్టం అను; ఇంకేదేనా అను- అందులో కరుణాదేవి గారా!- పేరుకి మాత్రం కరుణ!- చేసేపన్లు -"

"ఏం చేస్తుందేం?"

"ఏం చేస్తుందా?- మొగాళ్ళని ఆడిస్తుంది. మొగాళ్ళతో ఆడుకుంటుంది. నీక్కూడా అదృష్టం పట్టిందేమోనని!-?"

ఛీ ఛీ- ఏమిటండీ, మీ మాటలు?"

"ఊఁ హూఁ...ఏం, ఆవిడందంగా లేదా?"

"... ... ..."

"చెలాకీగా లేదా, కలువుగోరుతనంగా లేదా?- మొగాళ్ళని వెర్రివెధవల్నిచేసి పడేసేవి ఏమిటి లేవు, ఆవిడ దగ్గర?"

"నా కర్థం కావడం లేదు-"

"...మొదట్లో ఎవడికి మాత్రం అర్థమై ఏడిసింది గనక! నువ్వింకాక అన్నట్టు, ఆవిడ డాక్టర్ రాజారావు గారి భార్య అని మాత్రం అందరికీ అర్థమౌతుంది... ఆవిడకున్న పలుకుబడి అసలు రాజారావుగారి కుందా అని!- ఐ. సీ. యస్ ఆఫీసర్లు, గవర్నరు, మినిష్టర్లూ, హైకోర్టు జడ్జీనూ, గవర్నమెంట్ సెక్రటరీనూ, సర్వీస్ కమీషన్ మెంబరు, రివిన్యూ బోర్డు మెంబరూ, ఐ జి ఆఫ్ పోలీసూ, కార్పొరేషన్ మేయరూ — రిట్జ్, పెర్సిన్, రాక్ కేసిల లాంటి హొటళ్ళు—సవాయ్, మంజీాన్, లిడోన్, విశాకాజీన్‌లాంటి బార్లు— ఆవిడ మాట తీసెయ్యగల మహానుభావుడీ జంట నగరాల్లో లేడు నాయనా—అలాంటావిడతో పరిచయం అంటే అదృష్టంకాక మరేమిటి?"

వ్యాసమూర్తి కళ్ళు మెరిశాయి.

"—ఈవిడ మొదట్లో పిఠాపురం దగ్గర ఏ పూరుపించో వచ్చిందయ్యా. బాగా చదువుకుంది. ఆంధ్రా యూనివర్శిటీలో పోస్టు గ్రాడ్యుయేట్ — చదివిందో, ఒడ్డెక్కిందో తెలీదు... మామూలుగా మేరేజ్ కాలేదు. ఎవరితోటో వెళ్ళిపోయిందనీ, ఒక కొడుకో, కూతురో పుట్టడం కూడా జరిగిందనీ చెప్పుకుంటారు — పరమాత్ముడికి ఎరుక!—ఆనర్స్ చదువుతూ వుండగా ఒక పెద్ద ఎలక్ట్రికల్ ఇంజనీర్—రిటైరయిపోతూ ఉన్నాయన—ఈవిణ్ణి చేరదీసేడు—ఆయనతో ఎనిమిదేళ్ళుంది. ఆయన పోతో పోతో ఆస్తంతా ఈవిడపేర పెట్టి వెళ్ళాడు. డబ్బుచూసి అనేక మంది వెంటబడ్డారు...కొంచెం అనుభవం, బలం వచ్చేయిగా!—ఎవర్నీ చేరనియ్యలేదు ... ... అలా కొంత కాలం స్వేచ్ఛగా, పెద్ద పెద్ద వాళ్ళతో మాత్రం పరిచయం చేసుకొని, వాళ్ళతోనే తిరుగుతూ— అంతా అప్ మోస్ట్ సీక్రెసీతో అనుకో—గడిపేసింది ... రాజారావు

● పిచ్చాసుపత్రి కాపలాదారు ఆ రోజే తప్పించుకు పోయిన రోగిని వెతుక్కుంటూ దారిలో రైతు నడిగాడు ఎక్కడన్నా కనిపించాడా అని.

రైతు : "ఎలా వుంటాడు ఆ రోగి?"

కా. దా : "పొట్టిగా, సన్నగా సుమారు ౧౫౦ పౌన్లు బరువుంటాడు."

రైతు : "ఏమిటీ! అంత పొట్టిగా, సన్నగా వున్న మనిషి ౮౫౦ పౌన్లు బరువుంటాడా? నీ కేమన్నా మతిపోయిందా?"

కా. దా : "అదే నాకూ అర్థం గావటంలేదు, వాడు శుద్ధ పిచ్చి వెధవ."

గారి పరిచయం అయి ఆరేళ్ళయింది. ఈ ఆరేళ్ళయి ఆవిడ ఆడింది ఆటా పాడింది పాటా ... ఆయన కేమిటి, పెద్దవాడు! — ముగ్గురు కొడుకులున్నారు; ఒకడు యూ. కే. లోనూ ఇద్దరు అమెరికాలోనూ సెటిలైపోయేరు. ఇంకెవ్వరూ లేరు; లంకంత యిల్లూ, గంపంత ఆస్తీ కొండంత ప్రతిష్ఠా తప్ప! ... అలాంటప్పుడు ఈవిడ తటస్థ పడింది: తెలివీ, అందం, యౌవ్వనం, హుషారూ, మాట నేర్పరితనం వున్న మనిషి— ఇన్నేళ్ళకి మించి మొగవాణ్ణి సంతోషంలో వూగించడంలో వూరించడంలో ఆవిడకున్న చాకచక్యం లోకంలో చాలా అరుదంటారు ... ఆయన స్వర్గం అనుభవించి ఆనందపు లోతులూ, అనురాగపు టంచులూ చూసేడు ...అప్పుడిప్పుడు ఆవిడ చేసే పన్లు – అన్నీ కాకపోయినా కొన్ని – ఆయన కర్ణాకర్ణిగా వినేసరికి – చాలా బాధపడి: ఈవిడ ఎలాగైనా వదుల్తే బావుణ్ణురా అని చూస్తున్నాడు ... ఒకానొక సందర్భంలో డైవోర్స్‌కి లక్షరూపాయలు ఆఫర్ చేసేరని చెప్పుకుంటారు ...'


'ఇవన్నీ నా కెందు కండీ?– నే నేదో హనుమంతరావుగారు పంపేరు కదా అని వెళ్ళేను; ఆవిడ రికమెండ్ చేస్తే సెలక్షన్ ఒస్తుందన్నారు; ఒచ్చింది...!'

'అంతే అనుకుంటున్నావా? ... వెర్రినాయనా! ... అంత సులువా, ఆవిడ పంజరంలోంచి పరారై పారిపోతం! శ్లేష్మంలో పడ్డ ఈగ నయం! ఆవిడ కిష్టం ఉండనీ, ఉండకపోనీ: నీ కావిడ వెంట పడదామని పించేటంతవరకూ తెస్తుంది. నీ చేత యా మండీ అనిపించు కుంటుంది: నిన్ను ఏం వోయ్ అంటుంది. ఇవ్వండీ అని పదే పదే అడిగించుకుంటుంది; ఇస్తాను రేపురా అంటుంది. వెయ్యేళ్లు ఆశపెట్టి వేలిచుట్టూ తిప్పుకుంటుంది. ఒక్కొక్క మొగవాణ్ని ఒక్కొక్క బీర్ బాటిల్ కన్నా కనాకష్టంగా చూసి అవతల విసిరేస్తుంది ... తిరిగి చూసేసరికి పెంటపోగుమీద వుండడంతప్ప ఈ వెధవాయ గారు చేసేదేమీ వుండదు ...!'

ఏదో ఉపన్యాసం విన్నట్టుండడం దగ్గిర్నుంచీ ఎడ్వెంచర్ సినిమా చూసినట్టుండడం వరకూ అనుభవాలు పొందేడు వ్యాసమూర్తి. 'అలా ఎన్నాళ్ళు సాగుతుందండీ ఆవిడకి మాత్రం? ... ఇంతమంది నేడిపిస్తే యెంత పగ ప్రబల్తుంది!'

దక్షిణామూర్తి ఎగతాళిగా నవ్వాడు. మళ్ళీ మొహం ఓట్లించుకొని అన్నాడు: 'పగ! ... ఏర్పడ్డం ఎంతసేపు; ఏగానికి కొరగాకుండా ఎగిరిపోయి చావడమూ ఎంతసేపు! రాళ్ళు ఆవిడకి తగలవు; రక్తమూ మెదిఉండదు... చిరునవ్వుతో ఒదంబరం వంపేస్తుందిరా నాయనా! పలుకుబడి పళ్ళతోటలా వున్న మనిషికి పగే ఒక భయమా?'

–అప్పుడప్పు డీవిడకి కనబడి నా విశ్వాసాన్ని కృతజ్ఞతని తెలియజేస్తూ



వుండాలని గంటన్నర క్రితం చేసుకున్న నిర్ణయాన్ని తుడిచి అవతల పారేశాడు వ్యాసమూర్తి.

• • •

కాని, ఆవిడ వొదిలిందా? ...

... సరిగ్గా అదే రోజున– ఏదో కారు– గన్‌షా డ్రీ సందుల్లో గర్జించుకొంటూ గన్ పేల్చినట్టు బేక్ ఫైరింగు చేసుకుంటూ, తిరిగి తిరిగి, ఆఖరికి వ్యాసమూర్తి రూమున్న యింటి ముందు ఆగింది.

కింద– 'బ్రహ్మచారీ మఠ్'లో వుంటున్న సిద్దేశ్వర్ పర్షాద్‌ని 'వ్యాస్ మూర్తీ కహాఁ రహతే?' అని అడిగిన కరుణాదేవి కంఠస్వరాన్ని వ్యాసమూర్తి గుర్తుపట్టాడు. అంతే—గడ్డం గీస్తున్న అతని రేజర్ జారిపడ్డట్టయింది. అతను వూహించసాగాడు ... వాడు బహుశా ఆవిడ రూపానికి పరవశించి; చొరవకి ఆశ్చర్యపడి, అధికారానికి భయపడి; అవన్నీ చూసి నిర్ఘాంతపడి– నోటంట మాట రాక, ఒక వేలు పైకి చూపించి, 'ఊపర్' అన్నట్టు తల

యెగరేసి, పోగుటకతో, రాబోయిన మాటని మింగేసుంటాడు .. టైమ్ లేదు. మెల్లెక్కి ఆవిడ మేడమీదకొచ్చేస్తూ వుంటే, పేముతో తయారు చెయ్యబడ "మోడా" – తన రూమ్‌లోవున్న ఒకే ఒక ఫర్నిచర్ పీస్-ని ఖాళీ చెయ్యటానికి వ్యాసమూర్తి పడ్డ యాతన వర్ణనాతీతం ...దానిమీద గుండు సూదుల దగ్గర్నుంచీ బెండ గింజల వరకూ ఉన్నాయి.

"నమస్కారమండీ." అన్నాడతను; ఆవిడ ద్వారం అవతల కనబడగానే.

"నమస్కారం! ... ఇక్కడుంటున్నావా, నువ్వు!– నువ్విచ్చిన డోర్ నంబరుతో ఈ ఇల్లు కనిపెట్టినందుకు నువ్వుగానీ, ఈ కార్పొరేషన్ వాళ్ళుగానీ తన కేదైనా స్పెషల్ ప్రయిజ్ యివ్వాల ఉన్నాడు మా డ్రైవరు!"

"క్షమించండి. మా రూమ్‌లో తమ లాంటి వారొస్తే కూచుందికి కూడా ఏమీ లేవు. అలా దయచెయ్యండి. ఆ డ్రైవర్నో మరెవర్నో తోలెయ్యలేకపోయారా, నేనురాకపోయానా? ఈ దర్టీ ప్లేస్‌కి మీరు రావడం ..."

"అదేం లేదులే; బాధపడకు. నాలుగైదు నెలల్లో నువ్వే సంపాదిస్తావు; ఫర్నిచరేముంది!...సరే నువ్వెంతసేపట్లో బయల్దేరగలవు? మనం అలా వెళ్ళాలి ..."

వాచీ చూసే మిషతో ఆవిడ పక్కకి తిరిగి నవ్వుకుంటూ వుంటే పరధ్యానంగా తన మొహం అద్దంలో చూసుకొని, సబ్బురాసిన సగం గీసిన ఈ మొహాన్ని ఈవిడ యింతసేపు నవ్వకుండా యెలా చూడగలిగిందా అని ఆశ్చర్యపడ్డంలో, ఆవిడడిగిన ప్రశ్నకి సమాధానం చెప్పడం మరిచి పోయాడు వ్యాసమూర్తి.

"నాకో చిన్న సాయంచేసిపెట్టాలి నువ్వు ..."

"నేనా? ...మీకా? ...సాయం చేసి పెటడమా? ... మీరు ఫోన్ చేస్తే పెద్దపెద్ద వాళ్ళు మీగుమ్మంలో వాల్తారు ..."

కరుణాదేవి నవ్వేసింది. "ఇది పెద్దవాళ్ళ కప్పగించే పనికాదులే ..."

ఎక్కడో ఏదో ఫర్నిచర్ కంపెనీ ఉందట ... వాళ్ళదగ్గర ఏవో స్పెషల్ క్వాలిటీ పెయింట్స్ ఉంటాయట. అవి ప్రత్యేకం వాళ్ళ స్పెషల్ లైసెన్స్ క్రింద ఇంగ్లాండ్ నించి వస్తాయట ... ఆ ఫర్నిచర్ కంపెనీ వాళ్ళతో మాట్లాడి, నాలుగు రకాల రంగులూ నాలుగు డబ్బాలు రిజర్వ్ చేయించి; ఆవిడ వేరేచోట, వేరే ప్యాట్రన్‌లో తయారు చేయిస్తోన్న ఫర్నిచర్‌కి ఆ కంపెనీ స్ప్రేయింగ్ మెషీన్స్‌తో వేయించాలి ...

"దీంట్లో నే చేసే దేముందండీ? ... వాళ్ళెవరో ఎక్కడుంటారో కూడా నే నెరగను ..."

"నేను మాత్రం ఎరుగుదునా?— నా పక్కన నిలబడ్డమే; నువ్వు చేసేదల్లాను!...మిగతాదంతా నే చూసుకుంటాను... రెడీయేనా? ... బయల్దేరు మరి!"

"అసలావిడ తత్వమే అంత!" అన్నాడు దక్షిణామూర్తి ... "ఆవిడ పని ఆవిడ చేసుకోగలదు; అలా చేసుకోనివ్వాలి కూడాను ... కాని పక్కన ఎవడో ఒకడు నిలబడాలి!– అది జవాబుదారీకే అనుకో, లేకపోతే దాబుసరికే అనుకో— మొత్తం మీద ఎవడో వాడు ఉండవలసిందే! ...

"...నువ్వాయిణ్ణి వదలొద్దు ... ఎప్పుడైతే నీ రూమ్‌కి రావడం కూడా పారఖించిందో, అప్పుడే కథ చాలావరకూ వెళ్ళిందన్నమాట ... ఈ మాత్రం గౌరవం చాలా రోజుల్నుంచీ ఎవరికీ జరగలేదు ... ఈ మధ్య చిన్న కుర్రాళ్ళమీదికి పోతోందిలే ... కాని వొక్కటి మాత్రం గుర్తు పెట్టుకో; నీ బెజవాడ యస్సారార్ కాలేజి కెక్టిక్స్ ఏమీ పని చెయ్యవిక్కడ ... ...అరితేరిన బుర్ర; అతి జాగ్రత్తగా ఉండాలి ... అంతెందుకూ; ఎక్కడా పప్పులో కాలు వెయ్యకుండా వ్యవహారం చివరంటా నడిపించి ఒడ్డెక్కిస్తే నీకు నాదో స్పెషల్ ప్రయిజ్ ... ...ప్రస్తుతానికి ఇదీ—"

వ్యాసమూర్తి నరాలు జివ్వుమన్నాయి. ఆలోచించడానికి కష్టం లేనంత, ఓపిక లేనంత హడావుడి పడ్డాడు. అతని మనస్సు మాత్రం దక్షిణామూర్తి సూచించిన ధోరణిలో కొట్టుకు పోతోంది. "ఏమిటండోయ్, అది!" అన్నాడు ప్రస్తుతానికి వొస్తూ. సందేహాలు అడగకూడనివిగా మిగిలి, ఇంకిపోయాయి.

"ఇది థియేటర్ అనీ, ఒక నవలకి. సోమర్సెట్ మామ్ అన్నతను వ్రాసేడు ... చదువు నీకు బాగా, టెక్స్ట్ బుక్కులా పని చేస్తుంది ..."

● ● ●

అవకాశం కోసం వెతుక్కోడం వ్యాసమూర్తి కొక వ్యాపకమైపోయింది ... ఆవిడకీతనికీ ఏమన్నా సాపత్యం సమత్వం ఉన్నాయా? ఏమిటి సంబంధం? ఇది—ఈ ధోరణి నిజమేనా? అన్న ప్రశ్నల్లేవు ... ఉన్న క్షణాల్లో కొట్టొచ్చినట్టు తెలు

● ఇద్దరు హైస్కూలు అబ్బాయిలు ఆటల పోటీల గురించి చర్చించుకుంటున్నారు. అందులో ఒకడు "ఒరేయ్! నాకు తెలిసినవాడొకడు వంద గజాల దూరం 6 సెకన్లలో పరిగెట్టి పందెం గెలవగలడు తెలుసా" అన్నాడు.

రెండవవాడు : "అసంభవం అది. ప్రపంచ రికార్డు 9 2/3 సెకన్లు."

మొదటివాడు : "అయితే అవ్వొచ్చు. మా వాడికి అడ్డదారేమైనా తెలుసునేమో!"

స్తూనే ఉంటుంది. అంతేత్తున వుంటుంది; ఎందుకా, ఆవిడ. తను చాలా అల్పుడేమో... కాని అలా అనుకోడం యిష్టం వుండదు; అలా ఎంతోసేపు ఆలోచించడు ... ఆవిడ కొక బాయ్ ఫ్రెండు అవసరం కాబో లనిపిస్తోంది. దానికి కారణాలూ ఆర్గ్యుమెంట్లూ. ఒకవేళ ఆవిడకి బాయ్ ఫ్రెండే కావలసి వచ్చిన సందర్భంలో తనకన్నా అర్హు డెవరు ? ... అందుచేత ఎలాగో వొక లాగ ఆవిడతో అనుబంధం తెగ కుండా బంధం గట్టి పడేటట్టు జాగ్రత్త పడాలి — అదీ దక్షిణా మూర్తిగారి వుద్బోధా, తనకి సబ బనిపించిన రీతినూ. రోజూ కలు స్తాడు. ఎంతవరకూ వచ్చిందో చెప్ప మంటాడు. ఏవో సలహాలు చెబు తాడు. చక్కగా వివరిస్తాడు; చిక్కని వుదాహరణలు తెస్తాడు. వాతావర ణంలా, వ్యసనంలా, చుట్టూ వ్యాపి స్తాడు.

చివరికి వో అవసరం లాటి అవ కాశం తగిలింది.

'ఇక్కడ హైద్రాబాద్ లోనూ ఒక బేచ్ వాళ్ళు ఈ పనికి ట్రెయి నింగ్ అవుతూ వుంటేకూడా, నన్ను కర్నూల్ వేసేం పొమ్మంటున్నారండి. నేను యల్. యల్బి. చదువుతుందా మని పుస్తకాలు పోగుచేసేను. నాతో సహా చదవడాని కో అబ్బాయిని సెలక్ట్ చేసుకున్నాను. ఇంక ఫీజు కట్టడ మాలస్యం. ఇప్పుడు కర్నూల్ వెళ్ళిపోతే–'

'ఇది చాలా సిల్లీగా వుంది. అఫీ సర్లు బాధపడతారు ... వాళ్ళ అఫీ సుల్లో, కార్యనిర్వహణ కోసం లక్ష ఆర్డర్స్ వేస్తారు. అన్నీ సదుపాయం గానే ఉండవు. అక్కడే ఏదో ఒక ఆర్డరు ఎవరికో వొకరికి ఇబ్బందిగానే ఉంటుంది: అలా అని అన్నీ మారుస్తూ కూర్చుంటే వాళ్ళు పని చేయించు కోడం ఎలాగ ... ప్రతిసారీ ఇలా ఒకరిమీద ఆధారపడి ఉద్యోగం ఎంత కాలం చేస్తావు!'

'ఈ ఒక్కసారికి మీరు నాకి సాయం చెయ్యాలండి. ఫీజ్ కట్టేసిన తరవాత కోర్స్ అయ్యేవరకూ మార్చరు...'

కరుణాదేవి నవ్వకుండా వొక్క నిమిషం కూచుంటే, దీనంగా ఏదేనా అందామనీ, నే ననకపోతే మాత్రం ఆవిడ నన్నీ ఉర్నించి చూస్తూ వెళ్ళి పోనిస్తుందా అనీ – అనుకొన్నాడు. కష్టపడి నోరుమూసుకుకూర్చున్నాడు.

'హనుమంతరావుగార్ని కన్సల్ట్ చేసేవా?'

'లేదండి. నిన్న ఆయనకోసం ఆఫీ సుకి వెళితే లేరు...'

'ఇంటి కెళ్ళేవా, మరి?'

'లేదండి ...'

'ఏం ? ... అప్పుడే ఆ యిల్లు మరిచిపోయావా, లేకపోతే ఆ ఇంటికి వెళ్ళకూడ దనుకున్నావా ? ... నువ్వు కనబడ్డం లేదని నాతో వచ్చి చెప్పా డాయన ! ఇదేం బావులేదు ... సరే; మీ డిపార్ట్మెంట్ హెడ్కి ఫోన్ డయల్ చెయ్యి; మాట్లాడదాం ... ఇంతకీ ఈ ట్రాన్స్ఫర్ అవుచెయ్యమని వ్యక్తిగతంగా నువ్వు దరఖాస్తు పెట్టేవా, లేకపోతే వాళ్ళని నీ వేని టీతో సర్ప్రైజ్ చేద్దామనుకుంటు న్నావా ?

'పెట్టేనండి, పిటిషన్–'

'సరే డయల్ చెయ్యి, నెంబరు – సాయంత్రం లోపుగా హనుమంత రావుగార్ని కలు.'

ఆ సాయంత్రం వ్యాసమూర్తి బాధ భరించలేక దక్షిణామూర్తి దగ్గర కెళ్ళాడు.

'ఎక్కడో పట్టీ కొట్టుంటుంది; నిన్ననో మొన్నోను ! ఆ అక్కసు కాస్తా నీ మీద తీర్చుకొంది అంతే. కంగారుపడకు. చనువు తీసుకుందన్న మాట. లేకపోతే చీవాట్లెలా వేస్తుంది ...'?

వ్యాసమూర్తి కొక్క ముక్క కూడా బోధపడలేదు.

'పట్టీకొట్టడమేటండీ ?'

'అలాకూడా అవుతూ వుంటుం దోయ్, అప్పుడప్పుడూ ! ... ఏముంది, ఆ క్లబ్బులంట పోవడం మగాళ్ళతో సమంగా కర్డ్సూ డ్రింకూ వ్యవ హారం ! ఎవణ్ణో వొకణ్ణి వెర్రెత్తింది వేలిచుట్టూ తిప్పుకోవడం వాడు గేటుదాకా వొచ్చి బేరిపోయి క్షమించమ్మా అనడం ... లేకపోతే యేమిటి ? ఈవిడ కిప్పుడు ముప్ఫ య్యేడో ముప్ఫయ్యెనిమిదో ఉంటాయా; పద్దెనిమిదేళ్ళదాన్లా ముస్తాబు చేసుకుని ముద్దులు కురు స్తుంది అది చూస్తే కొందరికి కడుపు లోంచి వికారం పుట్టుకొచ్చిందంటే, ఆశ్చర్యం ఏముంది ?–'

'ఏమి టన్నారూ?–ఆవిడకి ముప్ఫ య్యేడేళ్ళా ? ఇరవయ్యారో ఇరవ య్యేడో ఉంటా యనుకుంటున్నాను'

'అనుకో, అనుకో ! నీ కలా అని పించడమే మంచిది ! గుడ్లక్ !!'

● ● ●

వరల్డ్ బై నైట్ సినిమా వచ్చింది; టివోలీలోకి. అక్కడ ఆవిడ కారు ఆగి వుంది. ఆవిడ కనిపించలేదు ... ఫస్ట్క్లాస్ క్యూలో నిలబడ్డాడు వ్యాస మూర్తి ... కాళ్ళు క్యూలో ముందుకి

● గ్రామ పంచాయితీ సభలో అల్లకల్లోలం బయల్దేరి "నీ అంతటి చవట దద్దమ్మ లేడంటే, నువ్వంత వెధవ లేడు" అని ఒకర్నొకరు దూషించు కోడం మొదలెట్టారు. అంతలోకి ఛైర్మన్గారులేచి" నే నిక్కడ సభకి అధ్యక్షత వహించాను. నన్ను మీరు పూర్తిగా మర్చిపోతున్నట్లుంది' అన్నారు.

ఒక్క వేపు మాత్రం కదుల్తున్నా, కళ్ళు ఆవిడకోసం నాలుగువేపులా వెతుకుతూనే ఉన్నాయి ... మనస్సు ఆవిడ గురించి పరిపరివిధాల ఆలోచిస్తూనే ఉంది ... సినిమాకొచ్చిందా? కూడా ఎవరొచ్చేరో! ... ఎవడో, ఆ అదృష్ట వంతుడు: చూడాలి. దక్షిణామూర్తి చెప్పినట్టు దురదృష్టవంతుడేమో, ఒక వేళ! ఏ టిక్కట్టో! రిజర్వుడు క్లాస్‌కి ఎడ్వాన్సు బుకింగు: బహుశా ఫోన్‌లోనే చేసేసుంటారు ... ... వాళ్ళ పక్కనో, వెనకనో సీటు సంపాదించి కూర్చోగలిగితే కొంత బోధ పడుతుందేమో ... డబ్బులు చాలేటట్టు లేవు" ... 'వన్ టికెట్ ప్లీజ్ ...' ఆ కొద్దిక్షణాలూ కౌంటర్లో తలా, కళ్ళూ పెట్టి యువతలపడి ఇటుచూసే సరికి, అదుగో ఆవిడ; ఇదుగో ఆవిడ లోక సమ్మోహనకరంగా వొదిలిన పైట చెంగు! ...

"నమస్కారమండి ..."

"నమస్కారం! ... ... సినిమా కొచ్చేవా?"

"అవునండి ..." తన చేతులో టిక్కెట్టు తన క్లాసెమేటో మొహమాటపడుతూ చెప్పేసిన తర్వాత జేబులో పెట్టుకున్నాడు. "ఒక్కరే వొచ్చినట్టున్నారే–?"

"అవును ..." కరుణాదేవి విశాలంగా నవ్వింది. "... ఒక్కరైనే రావడం చాలాఏళ్ళ తర్వాత మొదటి సారి ... జడ్జీగారమ్మాయి—తార; ఒస్తానంది ... పావు గంటనించి వెయిట్ చేస్తున్నాను ... ఇప్పుడే ఫోన్ చేసేను ... ఇంటి దగ్గిర మధ్యాన్నం మూడింటికే బయల్దేరిందిట; కారు తీసుకుని ... ఏ ఫ్రెండ్స్ యిళ్ళల్లో తిరుగుతోందో—!"

"ఒస్తాననుకుంటానండి ... కార్లో కద! ఏ క్షణం ఒచ్చినా రావచ్చు!"

"అఫ్‌కోర్స్ ... అయినా ఓ అర గంటకంటే ఎక్కువ చూడదల్చుకోలేదు ..."


చూసి వెళ్ళిపోతుందనుకున్నాడు వ్యాసమూర్తి ... కాని అటు మొదలెట్టిన యిరవై నిమిషాలకి గేట్ దగ్గిరుండే అతను– "ఎనీవన్ బైనేమ్ వ్యాస్‌మూర్తి—?" అంటూ వెతుక్కుంటూ తన దగ్గరకొచ్చి "ఎక్స్‌క్యూజ్ సార్ ... మేడమ్ వాంట్స్యూ—" అన్నాడు

ఆవిడతో వెనక సీట్లో కూర్చుని కారులో వెళ్ళడంకోసం, తన రూమ్ దగ్గర డ్రాప్ చేయించుకోడం కోసం తను తెచ్చిన సైకిల్ టిపోలీ కాంపౌండ్‌లో నేవొదిలిపెట్టి, పొద్దుకే రూపాయిన్నర అదనంగా చెల్లించి తెచ్చుకోడంకూడా, అన్నిటితోబాటు మరిచిపోడం కష్టం ...

"ఎంతవరకూ ఒచ్చింది?" అంటూ దక్షిణామూర్తి రూమ్‌కొచ్చేడు.

వ్యాసమూర్తి నవ్వేసి ఊరుకున్నాడు. ఎంత అడిగినా ఏం లేదన్నాడు.

"పోనీ, అంతవరకూ ఒచ్చింది గద!—ఇలాంటి విషయాల్లో నవ్వేసి ఏం లేదనడం సాధారణంగా ఎప్పుడు



జరుగుతుందో నాకు తెలును లేవోయ్"

దేవాంతకుడు ... ...

"— రిలయబుల్ సర్కిల్స్‌లో రూమర్ ఒకటి బైలుదేరింది, విన్నావా? — రాజారావుగారు ఫారిన్ వెళ్ళిపోతూ—అట్నుంచొచ్చే వేళకి డైవోర్స్‌కి సిద్ధంగా ఉండమని చెప్పి వెళ్ళేరుటోయ్, మీ దేవిగార్ని! లక్ష కాదు; రెండైనా సరే, యిచ్చేసి సెటిల్ చెయ్యమని లాయర్ ముకుందంగారికి ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చేరుట ... దేవిగారు బార్ మెంబర్స్‌లో వో జూనియర్నో, లేక నీలాగ లైఫ్‌లో కొత్తగా అడుగు పెడుతున్న బ్లూమింగ్ అండ్ బ్యూటిఫుల్‌గాణ్ణో సెలక్ట్ చేసుకుంటుందని—రూమర్ ... మరి నీ ఛాన్సెస్ ఎంతవరకో!"

"... ... ..."

"కాని ఒక్కటి మాత్రం జ్ఞాపకం పెట్టుకో. సర్వీస్ కమీషన్ పరీక్ష వ్రాసినట్టు కాదు. అక్కడ ఆవిడ రికమెండేషన్ పని చేసిందిగాని ఇక్కడ ఎవడి రికమెండేషనూ పని చెయ్యదు ..."

దక్షిణామూర్తి అలా వెళ్ళగానే మధురోహల్లో వజ్జనాలాడ సాగాడు, వ్యాసమూర్తి ... థియేటర్ పుస్తకం అలవోకగా తెరిచేడు. అది అతని 'అభిమాన పుస్తకం అయి కూర్చుంది ... ... సోమర్‌సెట్ మాం ఆ పుస్తకాన్ని ముందుగానే వ్రాసేసినందుకు అతనికి మెత్తటి కోపం ఒస్తూ వుంటుంది ... కొన్ని ప్రకరణాలంటే అతనికి దక్షిణామూర్తి మాటలకంటే యిష్టం ... నడి వయస్సు దాటిన మహిళ; బాధ్యతలు తెలిసిన భామ — బొత్తిగా కొత్తవాడొకడు తారసపడి; మాసిన గడ్డంతో మందమీంచి

బుజంమీద వరకూ పెట్టిన కితకితలకి సమాధానం చెప్పలేకపోయింది. గౌరవనీయులూ, పెద్దలూ అయివుండి దాదాపు చిన్నతనంనుంచీ తనని ఆరాధిస్తూ వాంఛిస్తే, ఆయనకి చివరకి ఆరాధనే మిగిల్చింది. తనకింద పని చేసేవాడు, డబ్బులోగాని, పలుకుబడిలోగాని, ఆఖరికి తానాడే నాటకాలు బోధపర్చుకోడంతోగాని— ఎందునా తనకి ఈడుగాని వాణ్ణి పట్టేసి, సాక్షాత్తూ పునర్యౌవనం పొందింది... లోకం అంతా వొక, నాటకరంగం, కాకపోతే వొక నర్తనశాల... దేనికి టైమ్‌రావాలని రాదు; ఉండాలని ఉండదు సమయం చూచుకుని, సమయం కనిపెట్టి, సమయం మించిపోకముందు అన్నిపన్లూ పూర్తి చేసుకోవాలి...

ఈ విధంగా తక్కువ మగవాణ్ణి యెంచుకోడం చరిత్ర ప్రసిద్ధంలాగే ఉంది... కారు డ్రైవర్లూ, కమ్మగాళ్లూ ఎకౌంటు గుమాస్తాలూ కథా నాయకులు కావడం అప్పుడప్పుడు అవుతూనే ఉంది... ఇందులో ఏదో ఉంది; లేకపోతే చరిత్ర చర్విత చర్వణం చేసి ఈ సత్యాన్ని పునః, పునఃప్రతిష్ట చెయ్యడం జరగదు...

తను ఆవిడ కంటె తక్కువవాడు కావడం—తన అనర్హత ఎలాగో, అర్హతా అలాగే నేమో... ఈ అర్హతానర్హతల మధ్య, ఆడంబరాల ఆవేదనల మధ్య, తను ఎలా ఉత్తీర్ణుడు కావడం?

4

ఏదిలా వున్నా దక్షిణామూర్తి గారు చెప్పింది నిజం—అనుకున్నాడు వ్యాసమూర్తి—ఈవిడ కెప్పుడూ ఒక మగవాడు పక్కన ఉండాలి...

అదృష్ట దేవతగానీ, దురదృష్ట దేవతే గానీ—ప్రేమ దేవత మాత్రం అవును...

మనుష్యుల్లో ఈ భావం ఎందుకు పుడుతుంది? దీనికి కారణం ఏమిటి; పరిధులెంతవరకు? తెలుసుకోడంవరకే గాని ఆచరణీయమైన నిర్ణయాలు చేసుకోడం కష్టం ... ఏ వాగొస్తే దాంట్లో కొట్టుకుపోడం మనిషి లక్షణం ... అంతకంటె మించితే మానవాతీతం. మొదట మానవులు; తరవాత, ఓపిక, తీరిక ఉంటే మానవాతీతులు...

పరిస్థితులూ, అవకాశాలూ కూడి రాకపోతే ఎలాగైనా కాలక్షేపం చేసెయ్యొచ్చును... అవకాశంఅంటే అదొక పరీక్షాసమయమే... వినియోగించుకోవడమా; వ్యర్థం చేసుకోవడమా?

ఆవిడ తన నిలా ఎందుకు ఆహ్వానించిందో? ఇది నిజంగా కాకతాళీయమా? అంతానా?

తను ఏంచేస్తే మంచిదో; ఏం చెయ్యకపోతే మంచిదిగాదో—?

● ● ●

ఇప్పుడావిడ ఏం చేస్తూందో!— కనిపెట్టడం పెద్ద కష్టం గాదు.



బాత్‌రూమ్ కేసి వెళితే వరండా పక్కన ఆవిడ గదికొక పెద్ద— గాజు పలకల కిటికీ ఉంది. ఆ కిటికీలోంచి సరిగ్గా మూసెయ్యని స్క్రీన్‌లోంచి, తిన్నగా ఆవిడ మంచం కనిపిస్తుంది.

ఆవిడ నిద్రపోడంలేదు... పుస్తకం ఏది కిందపడేసిన చప్పుడూ, టీపాయ్ ఈడిస్తే అయ్యే బరబరా చప్పుడు విని పిస్తూనే ఉన్నాయి; అప్పుడప్పుడు—

ఆవిడ వుద్దేశ మేమిటో ... నుడిగాలికంటే విచ్చలవిడైన ఆవిడ చరిత్ర... ప్రేమ పక్షులగురించి ఆవిడ వుద్దేశాలు.. కమ్ సెప్టెంబర్ దృశ్యాల సమక్షంలోఆవిడహర్షం .తనరూమ్‌లో ద్వయంపట్ల ఆవిడ సానుభూతి; టేంక్ బండ్ మీద కనుపించిన జంటని గమనించి నప్పటి ఆమె చర్య...—ఇవి తనకి ప్రోత్సాహాన్నివ్వడానికేనా? చాలా యివి? వీటితో తను ముందుకు వెళ్ళవచ్చా?... ఇంతకంటె వివరంగా ఇంత సంస్కారం ఉన్నవారు చెప్పరేమో!...?

ఏమో ...తొందర పడకూడదు... దక్షిణామూర్తి చెప్పినట్లు తొందర పడితే వ్యవహారం చెడిసి గొడుతుందేమో...

దక్షిణామూర్తి సిగ్గోసిరి...

తొందర పడకపోతే... ఆవిడ అంతకన్నా తొందరపడదు... ఎవరూ తొందరపడకుండా కూచుంటే, అవకాశాలు మళ్ళీమళ్ళీ వొస్తాయా?... ఎలాగో వెతుక్కుని అవకాశం సృష్టించొచ్చుగాని—అవి వెలితిగా కృతకంగా ఉంటాయేమో...

ఇంక అట్టే టైమ్ లేదు...

● ● ●

హాల్లో గడియారం ఒక గంటు కొట్టింది ఒంటిగంటా? అనుకుంటూ వాచీ చూసుకున్నాడు వ్యాసమూర్తి. ఒకటిన్నర... వ్యాసమూర్తి లేచాడు. లేచాడుగాని అతను నడవలేదు. అక్కడే నించున్నాడు; ధైర్యం చెయ్యలేక.

ఏం చేద్దామని? అని మనస్సు నిలవదీసి అడుగుతోంది... ఏమో... తెలియదని దబాయించి దాటేశాడు, ప్రశ్నని... అలాగే, నిస్సత్తువ సహాయంతో నిర్ణయం వొకటి చేసుకొని ద్వారంవరకూ వెళ్ళి తలుపు తెరిచాడు.

ఎదురుగా కరుణాదేవి గది... తలుపు పూర్తిగా మూసిలేదు. రెండు తలుపులమధ్య సన్నని సందు మిగిలిపోయి అందులోంచి వెల్తురు పలువాలుగా ఎటో వెళ్తోంది ... ఆవిడ తలుపు తీసుంచడానికి కారణమేమిటో- అని ధైర్యంచెప్పుకున్నాడు వ్యాసమూర్తి

సరిగ్గా అదే సమయానికి కరుణాదేవి గదితలుపులు తెరుచుకున్నాయి. తెల్లని చీర కట్టుకున్న కరుణాదేవి ఒక్క నిమిషం ద్వారాని కడ్డంగా నిల్చుంది.

"నే ననుకున్నది నిజం...", అనుకున్నాడు వ్యాసమూర్తి.

చీకటి పల్చగా, మెత్తగా, అందంగా వుంది...

వ్యాసమూర్తి ఒక్కడుగు ముందుకు, ఆవిడ వేపు వేశాడు.

కరుణాదేవి తక్కున హాల్లో నాలుగు దీపాల స్విచ్ వేసింది. హాలంతా వెల్తురుమయమైంది... హఠాత్తుగా వొచ్చిన వెల్తుర్లో ఆమె మొహం చూడ్డానికి వ్యాసమూర్తి ధైర్యం చెయ్యలేదు. వెల్తురు చూడలేక కళ్ళూ, ఆవిణ్ని చూడలేక మనస్సూ, మిలమిల్లాడేయి. ఆ భయంలో, ఆ కంగారులో "నేను నేను-" అనకుండా నిలదొక్కుకున్నందుకు ఆనందించవలసొచ్చింది.

చిరునవ్వుతో కరుణాదేవి పలకరించింది "నీకూ నిద్రపట్టలేదా?"

"లేదండీ" అన్న మాట కూడా నోటంట పెగల్లేదు, వ్యాసమూర్తి కి.



"నీకు శ్రమ యిస్తున్నందు కేమీ అనుకోకపోతే - నాకో చిన్న ఉపకారం చేసిపెట్టాలి..."

"ఓ, తప్పకుండా!"

"...క్రిందని, ఔట్ హౌస్‌లో డ్రైవరు పడుకొని నిద్రపోతూ వుంటాడు...వరండాలో బజ్ నొక్కితే అతను లేచొస్తాడు. కారు తీసుకుని సిటీలోకి వెళ్ళి, నాకో బ్రాండీ బాటిల్ తెచ్చిపెట్టాలి...

మేం ఎప్పుడూ తెచ్చుకునే బార్ వాళ్ళకి చీటీ రాసిస్తాను; ఓ అరడజను స్లీపింగ్ టాబ్లెట్స్ కూడా యిస్తాడు; తెచ్చిపెట్టు... లేకపోతే ఇవాళ ఇహ నిద్రపట్టేటట్టు లేదు. ఈ అర్ధరాత్రిపూట ఆ డ్రైవర్ని లెమ్మంటే ఏడుస్తాడుగాని చేసేదేం లేదు... ఇంత నీరసంలో నేను డ్రైవ్ చెయ్యలేను...'

"డ్రైవర్ విసుక్కుంటే నేను డ్రైవ్ చేసుకు వెళ్తానండి ... ... నాకేం నీరసం లేదు; నిద్రమత్తూ లేదు" అన్నాడు వ్యాసమూర్తి.

"వండర్‌ఫుల్. నీకు డ్రైవింగ్ కూడా వచ్చా? చెప్పేవేకాదు. అలాంటప్పుడు ఆ డ్రైవర్ని లేపడం, వాడు విసుక్కోడం, సరేలే అంటూ నువ్వెళ్ళడం అన్నీ ఎందుకు—? తిన్నగా షెడ్లో కారు తీసుకుని నువ్వే వెళ్ళొస్తే బావుంటుంది."

"నా ఉద్దేశం కూడా అదేనండి."

రెండు నిమిషాల్లో ఒక చీటీ, కారు తాళాలూ తెచ్చి యిచ్చింది కరుణాదేవి. "...ఈ బార్ తెలుసా?" అంది.

"తెలుసు."

● ● ●

ఉదయం ఎనిమిదిన్నరైంది.

వ్యాసమూర్తి, దక్షిణామూర్తి దగ్గిర కెళదామని డ్రెస్ చేసుకున్నాడు; రూమ్‌కు తాళం పెట్టాడు.

క్రింద కారాగిన చప్పుడైంది.

చకచకా మేడమెట్లు దిగి వొచ్చేశాడు, వ్యాసమూర్తి.

కారు హనుమంతరావుగారిది. డ్రైవరు నమస్కారం చేసి చీటీ ఇచ్చాడు.

"గొప్ప ప్రమాదం జరిగింది. ఉన్నపళంగా బైలుదేరి రా—హనుమంతరావు."

'ఏమైంది?'

'తెలీదు బాబూ.'

కారెక్కాడు వ్యాసమూర్తి. "పద".

● ● ●

పోర్టికోలో కారాగింది ... ... హనుమంతరావుగారక్కడే సిద్ధంగా ఉన్నారు.

"పంతులూ; నువ్వు దిగిపో—"

"చిత్తం."

'ఫ్రంట్ సీట్లోకి రా, మూర్తి!' అని హనుమంతరావుగారు కారెక్కి స్టార్ట్ చేశాడు.

... ... కారు కాంపౌండ్ దాటి వెళ్తోంది.

"రాత్రేమైంది మూర్తీ?"

వ్యాసమూర్తికి షాక్ తగిలినట్లయింది. తెల్లమొహం వేశాడు. కరుణాదేవి ఇంటి దగ్గర ఏమైందని అడుగుతున్నారని తెలిసింది.

"టైమ్ వేస్ట్ చెయ్యకు... ఫరవా లేదు; చెప్పు."

"సాయంత్రం ఆవిడ మా ఆఫీస్ కొచ్చేశారండి. ఇద్దరం కలిసి సికింద్రాబాద్ వెళ్ళి ఆ ఫర్నిచర్ కంపెనీ ఆయన్తో మాట్లాడామండి, లేటై పోయిందండి. బాజ్‌లో భోంచేసి రెండో ఆటకి ఇంగ్లీష్ పిక్చరుకు

వెడదాం అన్నారండి... సినిమా నుంచొచ్చి బంగళాలో గెస్ట్ రూమ్‌లో పడుకున్నానండి పొద్దుటే వచ్చేశానండి...' అని వ్యాసమూర్తి ఆయన వేపు చూశాడు.

ఆయన నమ్మలేదు. వ్యాసమూర్తి కళ్ళలోకి లోతుగా చూస్తూ "—నిన్న అర్ధరాత్రప్పుడు ఊళ్ళోకి పంపిందటగా!" అన్నాడు.

"...అవునండి... రాత్రి ఒంటి గంటన్నరకి- బాత్రూమ్ కని వెడదామని లేచానండి ... "నిద్దర పట్టలేదు; ఒక బ్రాందీ బాటిలూ అరడజను స్లీపింగ్ టాబ్లూ తెచ్చిపెట్టు"మని— బార్ మేనేజర్‌కి లెటర్ రాసిచ్చారండీ. కారు తీసుకుని వెళ్ళొచ్చానండి... 'అక్కడ పెట్టిపో; నేను స్లీపింగ్ డోస్ వేసుకుంటాను; లేచే సరికి లేటవుతుంది; నువ్వు లేవగానే రాజ్యలక్ష్మి నడిగి కాఫీ తీసుకుని, డ్రైవర్ని కార్లో, నీ రూమ్ దగ్గర డ్రాప్ చెయ్యమను"—అనేసి తలుపేసుకున్నారండి..."

'అంతేనా?'

"అంతేనండి"

హనుమంతరావుగారు వ్యాసమూర్తిని మరోకసారి తీక్షణంగా చూశాడు: వెంటనే చూపు రోడ్డు మీదికి మళ్ళించేడు. స్టీరింగ్ వీల్ మీద, ఏదో పాటకి తాళంవేసినట్లు వేళ్ళతో కొట్టసాగాడు.

"ఏమైందండి? ఏదో ప్రమాదమని రాసేరు!—" అన్నాడు వ్యాసమూర్తి.

హనుమంతరావుగారు అతని కళ్ళలోకి కటువుగా చూసేడు ... మళ్ళీ చూపు తిప్పేసుకుని ఐదు సెకండ్లు నిశ్శబ్దంగా ఊరుకున్నాడు. "కరుణాదేవి చచ్చిపోయిందోయ్."

"ఆఁ!..." వ్యాసమూర్తి కంగారుపడి సీట్లో సగానికి లేచాడు.

"—నా ఉద్దేశం ఏమిటంటే— ... నువ్వు జరిగిందంతా చెప్పావా?"

వ్యాసమూర్తి వొణికిపోతున్నాడు. 'అవునండీ... అంతా ...చెప్పానండీ'

"భయపడిపోకు ... ... భయపడి అబద్ధం చెప్పడంకన్నా ధైర్యంగా నిజం చెప్పడం మంచిది—"

"నె ... న్నే ... నిజమే చెప్పేనండీ."

"అయితే ధైర్యంగా ఉండు... ఆవిడెవరు, నువ్వెవరు, నేనెవరు!... కాని, నువ్వూ నేనూ కలిసి ఆవిణ్ణి హత్య చేశామేమో అని...కనీసం నేను; ఆవిణ్ణి చావకుండా ఆపేవాణ్ణను కుంటాను... రాత్రి రెండు గంటలప్పుడు ఫోన్ చేసిందోయ్ "గొప్ప అపదలో వున్నాను; రక్షించండి—" అంది.

ఏవో హిస్టీరిక్ షాక్స్ తగుల్తూనే ఉంటాయి. ఆవిడకి ... కొన్ని వందలమంది ఫ్రెండ్స్; కొన్ని వేలయిన్సిడెంట్సు - అన్నీ దాదాపు ఏడ్పించేవే. ఏది జ్ఞాపకంవొచ్చి బాధపడుతోందో; వొంటరిగా ఉంది; అనుకున్నాను.

మేం ఎప్పుడూ తెచ్చుకునే బార్ వాళ్ళకి చీటీ రాసిస్తాను; ఓ అరడజను స్లీపింగ్ టాబ్లెట్స్ కూడా యిస్తాడు; తెచ్చిపెట్టు... లేకపోతే ఇవాళ ఇహ నిద్రపట్టేటట్టు లేదు. ఈ అర్ధరాత్రిపూట ఆ డ్రైవర్ని లెమ్మంటే ఏడుస్తాడుగాని చేసేదేం లేదు... ఇంత నీరసంలో నేను డ్రైవ్ చేయ్యలేను...'

'డ్రైవర్ వినుక్కుంటే నేను డ్రైవ్ చేసుకు వెళ్తానండి ...... నాకేం నీరసం లేదు; నిద్రమత్తూ లేదు' అన్నాడు వ్యాసమూర్తి.

'వండర్‌ఫుల్. నీకు డ్రైవింగ్ కూడా వచ్చా? చెప్పవేకాదు. అలాంటప్పుడు ఆ డ్రైవర్ని లేపడం, వాడు వినుక్కోడం, సరేలే అంటూ నువ్వెళ్ళడం అన్నీ ఎందుకు—? తిన్నగా షెడ్లో కారు తీసుకుని నువ్వే వెళ్ళొస్తే బావుంటుంది.'

'నా ఉద్దేశం కూడా అదేనండి.'

రెండు నిమిషాల్లో ఒక చీటీ, కారు తాళాలూ తెచ్చి యిచ్చింది కరుణాదేవి. '...ఈ బార్ తెలుసా?' అంది.

'తెలును.'

● ● ●

ఉదయం ఎనిమిదిన్నరైంది.

వ్యాసమూర్తి, దక్షిణామూర్తి దగ్గిర కెళదామని డ్రెస్ చేసుకున్నాడు; రూమ్‌కు తాళం పెట్టాడు.

క్రింద కారాగిన చప్పుడైంది.

చకచకా మేడమెట్లు దిగి వొచ్చేశాడు, వ్యాసమూర్తి.

కారు హనుమంతరావుగారిది. డ్రైవరు నమస్కారం చేసి చీటీ ఇచ్చాడు.

'గొప్ప ప్రమాదం జరిగింది. ఉన్న పళంగా బైలుదేరి రా—హనుమంతరావు.'

'ఏమైంది?'

'తెలీదు బాబూ.'

కారెక్కాడు వ్యాసమూర్తి. 'పద'.

● ● ●

పోర్టికోలో కారాగింది ...... హనుమంతరావుగా రక్కడే సిద్ధంగా ఉన్నారు.

'పంతులూ; నువ్వు దిగిపో—'

'చిత్తం.'

'ఫ్రంట్ సీట్లోకి రా, మూర్తీ!' అని హనుమంతరావుగారు కారెక్కి స్టార్ట్ చేశాడు.

......కారు కాంపౌండ్ దాటి వెళ్తోంది.

'రాత్రేమైంది మూర్తీ?'

వ్యాసమూర్తికి షాక్ తగిలినట్లయింది. తెల్లమొహం వేశాడు. కరుణాదేవి ఇంటి దగ్గర ఏమైందని అడుగుతున్నారని తెలిసింది.

'టైమ్‌వేస్ట్ చెయ్యకు... ఫరవా లేదు; చెప్పు.'

'సాయంత్రం ఆవిడ మా ఆఫీస్ కొచ్చేశారండి. ఇద్దరం కలిసి సికింద్రాబాద్ వెళ్ళి ఆ ఫర్నిచర్ కంపెనీ ఆయన్తో మాట్లాడామండి, లేటై పోయిందండి. కాజ్‌లో భోంచేసి రెండో ఆటకి ఇంగ్లీష్ పిక్చరుకు వెడదాం అన్నారండి... సినిమా నుంచొచ్చి బంగళాలో గెస్ట్ రూమ్‌లో పడుకున్నానండి పొద్దుటే వచ్చేశానండి...' అని వ్యాసమూర్తి ఆయన వేపు చూశాడు.

ఆయన నమ్మలేదు. వ్యాసమూర్తి కళ్ళలోకి లోతుగా చూస్తూ '—నిన్న అర్ధరాత్రప్పుడు ఊళ్ళోకి పంపిందటగా!' అన్నాడు.

'...అవునండి...రాత్రి ఒంటి గంటున్నరకి- బాత్రూమ్ కేసి వెడదామని లేచానండి ...'నిద్దర పట్టట్లేదు; ఒక బ్రాండీ బాటిలూ అరడజను స్లీపింగ్ టాబ్లూ తెచ్చిపెట్టు'మని— బార్ మేనేజర్‌కి లెటర్ రాసిచ్చారండీ. కారు తీసుకుని వెళ్ళొచ్చానండి ...'అక్కడ పెట్టిపో; నేను స్లీపింగ్ డోస్ వేసుకుంటాను; లేచేసరికి లేటవుతుంది; నువ్వు లేవగానే రాజ్యలక్ష్మి నడిగి కాఫీ తీసుకుని, డ్రైవర్ని కార్లో నీ రూమ్ దగ్గర డ్రాప్ చెయ్యమను'—అనేసి తలుపేసుకున్నారండి ...'

'అంతేనా?'

'అంతేనండి.'

హనుమంతరావుగారు వ్యాసమూర్తిని మరొకసారి తీక్షణంగా చూశాడు: వెంటనే చూపు రోడ్డు మీదికి మళ్ళించేడు. స్టీరింగ్ వీల్ మీద, ఏదో పాటకి తాళం వేసినట్లు వేళ్ళతో కొట్టసాగాడు.

'ఏమైందండి? ఏదో ప్రమాదమని వ్రాసేరు!—' అన్నాడు వ్యాసమూర్తి.

హనుమంతరావుగారు అతని కళ్ళల్లోకి కటువుగా చూసేడు ... మళ్ళీ చూపు తిప్పేసుకుని ఐదు సెకండ్లు నిశ్శబ్దంగా ఊరుకున్నాడు. 'కరుణాదేవి చచ్చిపోయిందోయ్.'

'ఆఁ!...' వ్యాసమూర్తి కంగారు పడి సీట్లో సగానికి లేచాడు.

'—నా ఉద్దేశం ఏమిటంటే— ... నువ్వు జరిగిందంతా చెప్పావా?'

వ్యాసమూర్తి వొణికిపోతున్నాడు. 'అవునండీ ... అంతా ... చెప్పానండీ'

'భయపడిపోకు ...... భయపడి అబద్ధం చెప్పడంకన్నా ధైర్యంగా నిజం చెప్పడం మంచిది—'

'నె ... న్నే ... నిజమే చెప్పేనండీ.'

'అయితే ధైర్యంగా ఉండు... ఆవిడెవరు, నువ్వెవరు, నేనెవరు!... కాని, నువ్వూ నేనూ కలిసి ఆవిణ్ణి హత్య చేశామేమో అని...కనీసం నేను; ఆవిణ్ణి చావకుండా ఆపేవాణ్ణనుకుంటాను... రాత్రి రెండు గంటలప్పుడు ఫోన్ చేసిందోయ్ 'గొప్ప ఆపదలో వున్నాను; రక్షించండి—' అంది.

ఏవో హిస్టీరిక్ షాక్స్ తగుల్తూనే ఉంటాయి. ఆవిడకి... కొన్ని వందలమంది ఫ్రెండ్సు; కొన్ని వేలయిన్సిడెంట్సు - అన్నీ దాదాపు ఏడ్పించేవే. ఏది జ్ఞాపకంవొచ్చి బాధపడుతోందో; వొంటరిగా ఉంది; అనుకున్నాను.

"చెప్పు"- అన్నాను.

"రక్షించండి. వెంటనే రండి"- అంది.

"దొంగలా, దొరలా?"- అన్నాను.

"ఎవరూ కాదు ... ... ఓ చిన్న అబ్బాయి ... నన్ను ప్రేమిస్తున్నానంటాడు ... నాకు చాలా నీరసంగా ఉంది. అతన్ని ఊళ్ళోకి పంపేను. అతను తిరిగి రాకముందు మీరు రావాలి. లేకపోతే యేం జరుగుతుందో చెప్పలేను"- అంది.

"ఏమయినా బలప్రయోగం చేస్తున్నాడా?"- అన్నాను.

"ఛీఛీ, వాడి మొహం! - ఇంకా ప్రారంభంలో ఉన్నాడు ... అసలు ఇవాళే మొదలు, వాడి బుర్ర ఇది ఆలోచించడం, అనుకుంటాను. ప్రస్తుతానికి అరడజను పేజీల ప్రేమలేఖ రాశాడు. అఫ్‌కోర్స్ - అత నివ్వకుండానే అబహుమతి స్వీకరించాను" అని పకపకా నవ్వింది. "మీరు వెంటనే బయల్దేరి వొచ్చెయ్యండి!"- అంది.

వాడెవడు?- అని నే నడగలేదు. అలా అడగడం మర్యాదకాదు. ఆవిడ చెప్పనూ లేదు.

"—సరే, నీరసంగా ఉందంటున్నావుగనక, ఇంట్లో బ్రాందీ ఉంటే కొట్టెయ్యి. బలప్రయోగం లేదంటున్నావు గనక, తలుపులు బిడాయించుకు హాయిగా నిద్రపో. పొద్దుటే ఒస్తాను; అబ్బాయిని మాత్రం వీలైతే దాచిపెట్టు; చూడాలనుంది"— అన్నాను.

తరవాతేమైంది, మూర్తీ?— ఆ అబ్బాయి, నువ్వేగా!"

వ్యాసమూర్తి పెదవులు వొణికాయి "...నె...న్నే నే—నండి ... కాని నే నబద్ధా లాళ్ళేదండి... నేను సిటీలోంచొచ్చాక ఆవిడ నా మొహంవైనా చూళ్ళేదండి. బాటిలూ పిల్సూ అందివ్వబోతే అందుకోలేదండి. అక్కడ పెట్టిపో— అన్నారండి. నా వెనకే తలుపు గడియేసుకొన్నారండి" అతని కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఉద్యోగం కోసం ఆవిడ సాయం అపేక్షించడం, ఆవిడిచ్చిన మర్యాదా, దక్షిణామూర్తి వ్యాఖ్యానాలూ, తన చర్యలూ, ఆలోచనలు, తనమూలంగా ఆవిడ మానసిక ఆందోళన పొందడం, మరణించడం—అన్నీ తెలిసిపోతూ, మిశ్రితభావాలు అందజేస్తూ అతణ్ణి కలచివేశాయి. పశ్చాత్తాపాసిక్కూడా వ్యవధీ అర్హతా లేనట్టయిపోయాడు. భయంలో కొట్టుకుంటున్నాడు.

మరి కొంతసేపు హనుమంతరావుగారు నిశ్శబ్దంగా ఉండిపోతే వ్యాసమూర్తి తన భయాన్ని దాచటానికి ప్రయత్నిస్తూ సంభాషణ మొదలుపెట్టి ప్రతీ అక్షరంలోనూ వ్యక్తం చేసేవాడే. కాని, 'కరుణావిల్లా' దగ్గర పడగానే ఆయన "...ఆ ఉత్తరం ఏదో, ...నీ దగ్గిరుందా?" అన్నాడు.

"లేదండి. అట్నుంచొచ్చేక నేనెంత వెతికినా కనిపించలేదండి."

హనుమంతరావుగారు వ్యాసమూర్తి వేపు చూశాడు. "కళ్ళుతుడుచుకో" అన్నాడు.

కారు కరుణావిల్లా ఆవరణలో ప్రవేశించింది.

● ● ●

హనుమంతరావుగారు దిగగానే అక్కడ కూర్చున్న రాజ్యలక్ష్మి కారు డ్రైవరూ లేచి నమస్కారాలు పెట్టారు. డ్రైవర్ని చేత్తో పిల్చి, "కారు తీసుకు మనింటికెళ్ళు. అమ్మగార్ని పెద్దమ్మాయిగార్ని తీసుకురా!...పోలీసులకి ఫోన్ చేశావా?" అన్నాడు హనుమంతరావుగారు.

"లేదండి ...తమరొచ్చేక—"

"దట్స్‌రైట్, పో నీ లే; నేను చేస్తాను—నువ్వు తొందరగా వెళ్ళు—రాజ్యలక్ష్మి వద"

రాజ్యలక్ష్మి, వ్యాసమూర్తి ఆయన వెంట కరుణాదేవి గది వేపు వెళ్ళారు.

మంచంమీద, డన్లపిల్లో మీద, సౌందర్యం, స్వేచ్ఛ శాశ్వత నిద్రపోతున్నాయి ...వ్యాసమూర్తి హనుమంతరావుగారి వేపొకసారి చూసి, ఆయనంత న్యూట్రల్ గా ఎలా చూస్తున్నాడా అని ఆశ్చర్యపోతూ, ఇంత త్వరగా అంత చెలాకీ అయిన మనిషి జ్ఞాపకాల పోగుగా మిగిలిపోయి జ్యోతి ఆరిపోయినందుకు భయపడిపోయి, దుఃఖాన్ని తుడుచుకుంటున్నాడు.

● ● ●

మూడు ఉత్తరాలు దొరికాయి, తలగడ క్రింద.

ఒకటి రాజారావు గారికి; సీల్డు కవరు, పెద్దది; బరువైంది.

రెండోది హనుమంతరావుగారికి; అంటించని కవరు.

మూడోది పోలీస్ కమీషనర్‌కు. కాగితం మడత.

హనుమంతరావుగారు ముందుగా కవరులేని కాగితం మడత విప్పి చదివేశాడు. కేవలం ఆత్మహత్యేననీ, కారణాలు చాలా ఆధ్యాత్మికమైనవనీ, ఎవరికీ ఎలాంటి సంబంధం లేదనీ, సమ్మతిపూర్వకంగా స్పష్టం చేసినట్లు వ్రాసింది. అదిచూసి తేలికపడి నిట్టూర్పు విడిచాడు.

● ● ●

హనుమంతరావుగారూ,

అఖరు నమస్కారం.

రాజారావుగారు అమెరికా వెళుతూ, కొడుకులు తన నంత దూరానికి రప్పించుకుంటున్నందుకు నొచ్చుకుంటూ, తన అపేక్ష అనే బలహీనతకీ, నా అసమర్థతకీ సిగ్గుపడుతూ మనకోసం, ఈ దేశంలో వుండిపోగల కొడుకు నొకణ్ని నే తిరిగొచ్చే వేళకి చూడమంటే- తల్లీ తండ్రీ లేని, వాణ్ణి, బుద్ధీ జ్ఞానం ఉన్నవాణ్ణి,

ఉగ్గు పాలూ అక్కర్లేనివాణ్ని, అండా దండా కావల్సినవాణ్ని- చూశాననీ, ఆయన చూస్తే తప్పకుండా మెచ్చుకుంటారనీ తెచ్చుకుంటారనీ, వారికి తెలియజేశాను.

వాడు నా కొడుకే. లేకపోతే నాకు వాడిమీద పుత్రప్రేమ ఎందుక్కలుగుతుంది?

నా దృష్టి ఎప్పుడూ దెబ్బతినదు.. వాడు నిశ్చయంగా నా కొడుకే. ఇరవై రెండేళ్ళనాడు, పిఠాపురంలోని ఒక ధనవంతుడు నన్ను వైజాగ్‌లో కాలేజీలో చేర్చి, నా యోగక్షేమాలూ,సుఖసౌఖ్యాలూ స్వయంగా వచ్చి విచారిస్తూవుండిన రోజుల్లో, ఏదో నర్సింగ్ హోమ్‌లో నా బిడ్డగా, వారిబిడ్డగా జన్మించి కూడా, నాకుగాని వారికి గాని ఆ బిడ్డని పెంచే సాహసం, అదృష్టం లేక, అయిదువేల రూపాయలతో తల్లిదండ్రుల్ని కొనుక్కున్న నెల తక్కువ బిడ్డ... ఎప్పటికేనా తెలుసుకుంటాననీ, మళ్ళీ చూస్తాననీ ఆశించలేదు. పుట్టుమచ్చలూ వొంకర్లూ ఏమీ గుర్తులు లేవు... అయినామాత్రం నా దృష్టి దెబ్బతినదు ...... పేరు పెట్టిన వారెవరో, పాలు పోసిన వారెవరో.

పోతపాలతో, ఎరువు భావాల్తో పెరిగాడు గనకే, ఇలా చెడిసికొట్టింది. అమ్మెవరో, అతివెవరో తెలుసుకోలేకపోయిన మూర్ఖుడు.


జీవితాన్ని తిరగరానివంపులుతిప్పి, అన్న, తమ్ముడు, తండ్రి, కొడుకు, ఇలాంటి బంధువులులేకుండా చేసేసుకున్నాను. నన్ను చూస్తే అందరికీ వొక్కలాంటి భావం కలిగితే అది నా తప్పుగాక, వారందరిదీనా?... నా తప్పులన్నీ వొక రూపం పొంది; నాజీవితంలోవున్న పొరపాటును ఎత్తి చూపించడానికి నా కొడుకును నియోగించడం సిగ్గుపడవలసిన విషయం... నాకు ప్రేమలేఖ వ్రాసిన అతన్ని మందలించడానికిగాని, ఇలాంటి కుమారుణ్ణి రాజారావుగారికి చూపించి స్వీకరించమనడానికిగాని—అన్నిటికీ మించి మొట్టమొదటే నా భావం నా కుమారుడికి తెలియజేయక పోయినందుకు సిగ్గుపడ్డానికి గాని నా కోపిక లేదు. ఈ సమయంలో, నేనంటే, పరిస్థితులూ మనుష్యులూ నాకనేక కర్తవ్యాలు నిర్దేశించడం జరుగుతుంది. నాకు తోచిన మార్గాన నే పోవడానికి ఇదే అవకాశం.

సెలవు,

కరుణ.

తా, క :- ఈ ఉత్తరంతో ఒక సీల్డు కవరూ, పోలీసులకొక ఉత్తరమూ ఉన్నాయి. ఎవరిది వారికందజేసే బాధ్యత మీ కొప్పగిస్తున్నాను. వారి ఉత్తరం తప్ప మిగతాదేదీ పోలీసులకిచ్చి నా కొడుకు బ్రతుకు పాడు చెయ్యవద్దని నా కడసారి ప్రార్థన.

□□□



ప్రయాణం

అమ్మ వంటింటి గడప దగ్గర కూర్చుని మాటిమాటికీ కొంగుతో కళ్ళొత్తుకుంటోంది. నాన్నగారు మేడమీద కూర్చుని మండిపడుతున్నారు. తమ్ముడు కాలుకాలిన పిల్లిలా సావిట్లోనూ వరండాలోనూ తిరుగుతున్నాడు. నేను సిద్ధంగానే ఉన్నాను. సిద్ధమవటానికి మాత్రం ఏముంది! తెచ్చుకున్న నాలుగు బట్టలూ చిన్న సూట్‌కేసులో పెట్టుకున్నాను. పుస్తకాలు రెండూ చేతి సంచీలో పెట్టాను. రైలుకి వేళయిపోయింది. ఒక్కళ్ళూ మాట్లాడరు.

ఇక లాభం లేదనుకుని నేనే తమ్ముణ్ణి పిలిచి ఓ టాక్సీని పిలుచుకు రమ్మన్నాను. అమ్మ ఉలిక్కిపడి, వాణ్ణి వెనక్కి పిలిచే లోగానే వాడు గుమ్మం దాటేశాడు. అమ్మ మేడమీదికి వెళ్ళింది నాన్నగార్ని పిలుచుకు రావటానికి. అనవసరంగా ఆయన మెట్లుదిగి రావటమెందుకని నేనే మేడమీదికి వెళ్లాను.

'వెళితే వెళ్ళమను. నాతో చెప్పటం దేనికి? పెద్దవాళ్ళు చెబితే వినటం - అనే జ్ఞానం లేనప్పుడు' అని కసురుతున్నారు నాన్నగారు. అమ్మ బిక్కు బిక్కుమంటూ గదిలోంచి ఇవతలికొస్తూంటే నేను లోపలికి వెళ్ళాను. నన్ను చూడగానే నాన్నగారు మొహం గోడవైపుకి తిప్పుకున్నారు. ఏం మాట్లాడాలో తోచలేదు. 'జరిగిందానికి నన్ను క్షమించండి' అని అడగటం అసందర్భంగా తోచింది. ఆయన క్షమించరు. అలాగని నా అభిప్రాయాన్ని మార్చుకోవటానికి నేను సిద్ధంగా లేను. ఆయనమీద నాకు ప్రేమ, గౌరవం లేవని కాదు. నామీద కూడా నాకు ప్రేమ, గౌరవం ఉన్నాయి. నేను చెయ్యదలుచుకున్న పని తప్పుకాదని నేను నమ్మినప్పుడు, అది నా జీవితానికి సంబంధించిన ముఖ్యాంశమయినపుడు-అమ్మ మనసు కష్టపెట్టుకుంటుందనీ, నాన్నగారు కోపగిస్తారనీ తలవొగ్గటం నాకు చేతకాదు. 'నాన్నగారూ, ఈ ఒక్క విషయంలోనూ నన్ను అభ్యంతర పెట్టకండి. నా సుఖాన్ని కోరే వారైతే అతన్ని చేసుకోమని నన్ను బలవంతపెట్టకండి' అని ప్రాధేయపడితే నాన్నగారు మెత్తపడతారేమో! ఏమో! 'అమ్మా ఈ ఒక్క విషయంలోనూ నా మాట కాదనకు. నా పరువు దక్కించు తల్లీ. కావాలని కాళ్ళముందు కొచ్చిన సంబంధం. తీరా మాటిచ్చేశాను. నా మాట నిలబెట్టు తల్లీ' అని నాన్నగారు

బతిమాలితే నేను మెత్తపడతానా? చెప్పినట్లు వింటే నే ఆయనమీద ప్రేమ, గౌరవం ఉన్నట్లూ, లేకపోతే లేనట్లూనా!

"నాన్నగారూ" అన్నాను, ఏదో అందామని. ఏమనాలో ఆలోచించుకో లేదు. కిందనుంచి టాక్సీ హార్న్ విని పిలిచింది. "ఊఁ, వెళ్ళు" అన్నారు ముక్తసరిగా. కింది కొచ్చేశాను. బత్తాయిపళ్ళూ అవీ నా చేతిసంచిలో కుక్కుతోంది అమ్మ. "ఎందుకమ్మా అవన్నీను" అని అలవాటు చొప్పున నోటి చివరదాకా వచ్చింది. అనలేదు. అసలే అమ్మ మనస్సు బాగా లేదు.

మాట్లాడక సంచీ తీసుకుని గుమ్మం దాటుతున్నాను.

పెద్ద కథ

"పరీక్షలకి బాగా చదువు. ఆరోగ్యం జాగ్రత్త" అన్నారు నాన్నగారు—అప్పుడే మెడమీంచి కింది కొచ్చినట్లున్నారు. వీధిమెట్లు దిగుతూంటే, అమ్మ 'ఉండు, ఓసారి వెనక్కి రా' అంది ఏమిటున్నట్లు చూశాను. ఎదురుగా ఆచారిగారు ఒక్కరూ వస్తున్నారు. "ఏఁవిటే, చాదస్తం మరీను" అనేసి టాక్సీ ఎక్కేశాను. సూట్‌కేసు లోపల పెట్టాడు తమ్ముడు.

"జాగ్రత్తగా రైలెక్కించిరా" అని తమ్ముణ్ణి హెచ్చరించారు నాన్నగారు.

వాణ్ణి చూసి నవ్వుకున్నాను.

టాక్సీ పోతోంది.

"అక్కా, నిన్నొకటి అడగనా?"

"ఏఁవిటిరా?"


"ఈ సంబంధం ఎందుకొద్దన్నావే" నసుగుతూ అడిగాడు. మాట్లాడకుండా అద్దంలోంచి బయటికి చూశాను. అద్దం మట్టిపట్టి మచ్చలు పడి ఉంది. మసక మసగ్గా కనిపిస్తోంది. అద్దాన్ని క్రిందికి దించేశాను. ఈసారి గాలి కూడా వెచ్చగా తగిలింది. మూర్తి ఊపిరి గుర్తుకొచ్చింది.

"శేఖరంగారు నాకు బావగారు అవుతున్నారు అని నా ఫ్రెండ్స్ అందరితో చెప్పేశానక్కా".

తమ్ముడి చిన్నతనానికి జాలేసింది. ఏమని సముదాయించను వాణ్ణి? "నీకింకో మంచి బావగార్ని తెచ్చిపెడతా లేరా" అందామని పించింది. తనక్కాబోయే అల్లుడని శేఖరం గురించి నాన్నగారు అందరితో అన్నారుట. ఆయనా తొందర పడ్డారు.

శేఖరం స్టేషనుకి వస్తాడని అనుకో లేదు. టాక్సీ ఆగ్గానే వచ్చి తలుపు తెరిచాడు. నాన్నగారు ప్రయోగించదలచిన ఆఖరి అస్త్రమా ఇతని రాక— అన్న సందేహం కలిగింది. క్షణం పాటు నా నరాలు బిగుసుకున్నాయి.

"ఇంత ఆలస్యం అయిందేమిటి? రైలు ప్లాట్‌ఫామ్ మీదికి వచ్చేసింది"



అంటూ తమ్ముడి చేతిలోని సూట్‌కేస్ తీసుకున్నాడు. తమ్ముడు ప్లాట్‌ఫామ్ టిక్కెట్ తీసుకోవటానికి వెళ్ళబోతూంటే వాణ్ణి వారించాడు. తనే తీసుకుని ఉంచాడుట.

"మీరు వస్తారనుకోలేదు" అన్నాను.

అబ్బూరి ఛాయాదేవి

ఒక్క ముక్క చెబుదామని వచ్చాను. 'ఆఖరిసారి' పీల్చి సిగరెట్‌ని బూటుతో నలిపాడు.

ఏం చెప్పినాసరే, నా నిర్ణయాన్ని మాత్రం మార్చుకోలేనని స్పష్టంగా చెప్పాలని నిశ్చయించుకున్నాను. రైలు కూత పెట్టింది. నడక వేగం హెచ్చించాము.

ఫస్టుక్లాసు కంపార్టుమెంటు ప్లాట్‌ఫామ్ చివరగా ఉంది. జనాన్ని తప్పించుకుంటూ హడావిడిగా నడవటంతో కొంచెం ఆయాసం వచ్చింది. కంపార్టుమెంటులో కూర్చున్నాను కిటికీ దగ్గరగా. కిటికీ ఊచలు పట్టుకుని పట్టుకుని తమ్ముడు అవతల నుంచున్నాడు. శేఖరం కనిపించలేదు. ఇటూ అటూ చూశాను. నాలుగైదు పత్రికలు కొని పట్టుకొస్తున్నాడు, 'నా మీద ఇంకా ఎందుకంత శ్రద్ధ?' అనుకున్నాను. పెట్టెలోపల పెట్టి, పత్రికలు ఇస్తే పుచ్చుకున్నాను.

జేబులోంచి సిగరెట్ పెట్టె తీసి ఓ సిగరెట్ నోట్లో పెట్టుకున్నాడు. వెలిగించబోతూంటే రైలు కూత పెట్టింది—చెవ్వులు చిల్లులు పడేట్లు. అగ్గిపుల్ల ఆరిపోయింది. మరోటి వెలిగించాడు. ఆరిపోకుండా అరచెయ్యి అడ్డుపెట్టుకుని సిగరెట్ ముట్టించుకుంటున్నాడు. రైలు కదిలింది కొద్దిగా.

'ఏదో చెప్పాలనుకున్నట్టున్నారు' అన్నాను. కుతూహలాన్ని అవుకోలేకపోయినందుకు నాకే సిగ్గేసింది. అరచేతి చాటున అగ్గిపుల్ల అలాగే పట్టుకుని నావైపు కళ్ళెత్తి చూశాడు. చెయ్యి చురుక్కుమన్నట్టుంది. పెదిమల చివరనుంచి సిగరెట్ జారిపడింది. అతను ఏమీ అనలేదు. రైలు ముందుకి సాగింది. అతనివైపే చూస్తున్నాను. ఏం చెప్పాలనుకున్నాడు? తనని మోసం చేశాననా? సిరి రా మోకాలొడ్డుతున్నాననా? పెద్దవాళ్ళ మాట వినకుండా పొగరుమోత్తనం చూపిస్తున్నాననా? నాకన్న అందమైనదాన్ని తెలివైనదాన్ని సంపాదించుకోగలడనీనా? నేను ... ఒక్క పరుగున ముందుకి వచ్చి చెయ్యి చాచాడు శేఖరం. చెయ్యి కలిపాను. చిరునవ్వుతో ఆప్యాయంగా అదిమి వదిలేశాడు. రైలు పరుగు ప్రారంభించింది.

అంతవరకూ కంపార్టుమెంటులో ఎవరున్నారన్న సంగతి కూడా గమనించలేదు. చూస్తే ఒక్క సాధువు తప్ప మరెవ్వరూ లేరు. ఏదో వేదాంత గ్రంథంలా వుంది చదువుతున్నాడు. సాంగత్యం మంచిదే. నవ్వుకున్నాను మనసులోనే. అయినా, ఛాయా మాత్రంగా నయినా నా మొహంమీద చిరునవ్వు కనిపించిందో ఏమో, అప్పుడే పుస్తకంలోంచి తల ఎత్తి ఆయన నావైపు చూసి చిరునవ్వు నవ్వాడు. బెంగాలీ వాడిలా ఉన్నాడు. 'ఎంతవరకూ వెడుతున్నావు' అని ఇంగ్లీషులో అడిగాడు. అదమరవుగా ఆయన్నే పరిశీలిస్తున్న నేను కొంచెం ఉలిక్కిపడి 'వాల్తేరు దాకా అనుకుంటూను' అన్నాను ఇంగ్లీషులోనే. నా సమాధానం నాకే తెలివి తక్కువగా తోచింది—'అనుకోవటం' ఏమిటి!

ఆయన మృదువుగా నవ్వుతూ 'నిన్ను చూడగానే అనుకున్నాను నువ్వు వేదాంతి వవుతావని' అన్నాడు.



పకపకా నవ్వాను. 'ఇంకా నయం' అనుకున్నాను. నా నవ్వుకి ఆయన చిన్నబుచ్చుకున్నాడేమో నన్న అనుమానం వేసి మళ్ళీ ఆయన ముఖంలోకి చూశాను. ఎంతో సౌమ్యంగా నావైపొక్కసారి చూసి వెంటనే పుస్తకం వైపు దృష్టి పోనిచ్చాడు. ఆయనమీద గౌరవభావం కలిగింది నాకు. ఆయనకి ఇబ్బంది కలిగించకూడదనుకుని నేనూ సంచీలోంచి 'లెవియాథన్' తీసి చదవటం మొదలుపెట్టాను. పది పదిహేను పేజీలు చదివేసరికి రైలు కుదుపుకి తలనొప్పెట్టింది. కాస్సేపు కిటికీలోంచి—వెనక్కి పరుగెడుతూన్న చెట్లనూ పొలాలనూ చూశాను. పరుగెట్టుకొచ్చి చెయ్యిచాచిన శేఖరం గుర్తుకొచ్చాడు. అతను కొనిచ్చిన పత్రికలూ గుర్తుకొచ్చాయి. 'క్రైమ్' తీసి తిరగేశాను కొంతసేపు. తెలుగు పత్రికల్లోవి రెండు కథలు చదివాను. విసుక్కుని అవతల పడేశాను. మళ్ళీ 'హాబ్స్' తీశాను. దీపాలు వెలిగాయి. చుట్టూ చెట్లూ చేమలూ ముదురు రంగులో కనిపిస్తున్నాయి. దూరంగా కొండలు గచ్చకాయ రంగులోనూ పాండు రంగులోనూ కనిపిస్తున్నాయి. పుస్తకంలో పంక్తులు అలుక్కుపోయినట్లు కనిపిస్తున్నాయి. పమిట

కొంగుతో తుడుచుకున్నాను. అక్షరాలు ఏమంత కొట్టొచ్చినట్టు కనిపించలేదు. అంతకంతకు అపరిచితంగా తోస్తున్నాయి.

స్వాములవారి వంక చూశాను. ఆయన ఇందాకటిలాగే నిశ్చలంగా కూర్చుని దీక్షగా పుస్తకం చదువుకుంటున్నాడు. ఏమిటా చదువు - కాస్త కబుర్లుచెప్పటానికి వీల్లేకుండా రైల్లో యమ దీక్షగా చదివేవాళ్ళను చూస్తే ఒళ్ళుమంట. నాకు పరీక్షలు గాబట్టి తప్పలేదుగాని! హఠాత్తుగా ఏమన్నా తినాలనిపించింది. స్టేషను ఎక్కడా దరిదాపుల్లో ఉన్న సూచనలు లేవు. రైలు తీవ్ర వేగంతో పోతోంది. అమ్మ ఇచ్చిన బత్తాయిపళ్లు గుర్తుకొచ్చాయి ఒకటితీసి ఒలవబోయాను మళ్లీ ఆలోచించి ఇంకో పండు తీసి స్వాముల వారి కేసి తిరిగి "తినుకుంటారా" అన్నాను. ఆయన చిరునవ్వుతో స్వీకరించాడు. కానీ పక్కనపెట్టేసి మళ్ళీ చదువు కొనసాగించాడు. నాకు ఒళ్ళుమండింది. ఏమైనాసరే, ఆయన్ని పలుకరించి మాటల్లోకి దింపాలనుకున్నాను. నా పండు ఒలుచుకుంటూ ఆయనవైపే పరీక్షగా చూస్తున్నాను. అలా చూస్తూంటే ఎన్నో ప్రశ్నలు పుట్టుకొచ్చాయి — ఈయన వయస్సు ఎంతుంటుంది? అసలు ఏ ఊరు? పేరేమిటి? సాధువు ఎందుకయాడు? ఎప్పుడయాడు? ఇప్పుడెక్కడుంటున్నాడు — లాంటి ప్రశ్నలు. నాకు నేనే సమాధానాలు చెప్పుకున్నాను- ఓ యాభయ్యేళ్లుండొచ్చు. కాశీయో గయో అయి ఉంటుంది ఈయన ఊరు. పేరు-ఎలాంటిపేరుఉంటేబావుంటుందో ఊహించటంమొదలుపెట్టాను. ఒక్కటీ సంతృప్తికరంగా కుదరలేదు. సన్యాసం ఎందుకు పుచ్చుకుని ఉంటాడు? పెళ్ళాం బిడ్డల్ని పోషించలేకనా, అప్పుల బాధ పడలేకనా, ఉద్యోగం దొరక్కనా— ఎందుకని సాధువుల్లో చేరిపోయాడు చెప్మా?

"ఏవమ్మా, తోచటం లేదనుకుంటాను." ఉన్నట్టుండి మాటలు వినిపించాయి. ఆయన తెలుగువాడే— ఏ ప్రాంతం వాడోగాని. ఏమీ తోచక ఆయనవైపే దీక్షగా చూస్తున్న సమయాన పట్టుబడిపోయినందుకు సిగ్గుపడ్డాను. అయినా, తెచ్చి పెట్టుకున్న దర్పంతో "ఎలా అనుకున్నారు తోచటం లేదని" అని అడిగాను.

"ఇందాకటినుంచీ ఒక్క పనిలోనూ నిమగ్నం కాలేక పోతున్నావు కదా."

"అయితే ఇందాకటినుంచీ మీరు దీక్షగా పఠిస్తున్నా రనుకోవటం నా భ్రమ అన్నమాట" అన్నాను కవ్విస్తూ.

"ఇదుగో, పుస్తకం తీసుకుని నన్ను పరీక్షించవమ్మా" అన్నాడాయన చిలిపిగా నవ్వుతూ. నాకన్న రెండాకులు ఎక్కువే చదివాడనుకున్నాను. పుస్తకం తీసుకుచూశాను. "రామకృష్ణ పరమహంస". మొదటి

పేజీ తిప్పి చూశాను. "రామకృష్ణ మఠం గ్రంథాలయం- కలకత్తా" అని ముద్ర ఉంది.

పుస్తకం ఆయనకి తిరిగి ఇచ్చేస్తూ అడిగాను- "మీ రెంత కాలంనుంచీ ఉన్నారిందులో?"

"పాతిక సంవత్సరాలకుపైగా అవుతుంది."

"మీకు జీవితంమీద విరక్తి ఎందుచేత కలిగిందో తెలుసుకోవచ్చునా?" "నా కుతూహలానికి క్షమించండి" అన్నాను వెంటనే.

"సంశయాన్ని తీర్చుకోవటంలో తప్పు లేదమ్మా. సూటిగా అడిగి తెలుసుకోకుండా పరిపరి విధాల ఆలోచించి మనస్సుకి శ్రమ కలిగించటం శ్రేయస్కరం కాదు. నువ్వు ఊహించినట్టుగా నాకు జీవితం మీద 'విరక్తి' కలగటంవల్ల కాదు— ఐహిక జీవితంమీద 'రక్తి' కలక్కపోవటంవల్లనే ఈ మార్గాన్ని అనుసరించాను."

ఆయన యుక్తికి నవ్వుకున్నాను. "మీకు 'రక్తి' ఎందుక్కలగలేదు" అని అడుగుదామనుకుని మళ్ళీ మనసు మార్చుకున్నాను — బావుండదేమోనని.

"మీరు ప్రస్తుతం ఎక్కడికి వెడుతున్నారు?" అని ధోరణి మార్చాను.

"స్వామి వివేకానందుని శతజయంతి ఉత్సవ సందర్భంలో మన దేశంలోని ముఖ్యకేంద్రాలు పర్యటించి రామకృష్ణ పరమహంస తత్త్వం పైన కొన్ని ప్రసంగాలు చేయటానికి నియమితుణ్ణయాను. దారిలో విశాఖపట్టణంలో దిగి, ఆ తరువాత కలకత్తా వెళ్ళవలసి ఉంది."

"విశాఖపట్నంలో ఎన్నాళ్ళుంటారు?" ఉత్సాహంగా అడిగాను. 'ఒక్కరోజు' అని చెప్పాడు. "తప్పకుండా వచ్చి మీ ప్రసంగాన్ని వింటాను" అన్నాను. ఆయన సంతోషించాడు.

ఆయనతో సంభాషణ కొనసాగటానికి నావకాశం లేకుండా కాజీపేట వచ్చేసింది ఎవరో ఇద్దరు— దంపతులు ఎక్కారు కంపార్టుమెంటులోకి. పెద్ద పెద్ద భోషాణాల్లాంటి ట్రంకు పెట్టెలూ, రోడ్డురోలర్లంత బెడ్డింగులూ, వళ్ళబుట్టలూ ఎర్రగా

● కొత్తగా పెళ్ళయిన దంపతులు హనీమూన్‌కి వెళ్ళి ఒక పెద్ద. పాశ్చాత్య పద్ధతిలోవున్న హోటల్‌లో బస చేయటం తటస్థించింది. భర్తతో "ఏమండీ! మనం నవదంపతులమని అందరూ మనవైపే అదోలా చూస్తున్నారు. నాకేదోలా వుంది. పోనీ మనకి పెళ్ళై చాలా కాలమైనట్టు కనిపించటానికి ఏమైనా మార్గం ఆలోచిద్దురూ" అంది భార్య.

భర్త : "అయితే సూట్‌కేసులు రెండూ నువ్వు పట్టుకు నడు."

నూనె కారుతున్న ఊరగాయల డబ్బాలూ, పూలకుండీలు—క్షణంలో వాళ్ళ సామానుతో కంపార్టుమెంటు నిండిపోయింది. నడవటానికూడా బాగా లేనంతగా కిక్కిరిసిపోయింది. రకరకాల శాల్తీలతో. క్లోకు రూముకి వెళ్ళటానికి ఆ సామాను దాటించి గెంతులువేసి దాటవలసి వచ్చింది. పెట్టెలు జరపటంలో స్వాములవారి పాదంమీదకి తోసేసినట్టున్నారు — స్వాములవారి ముఖంలో అక్షణంసేపు బాధ కన్పట్టి అంతలోనే ప్రశాంతత అవరించింది. ఆయన సహనానికి మనసులోనే జోహారు లర్పించాను.

ఆ పూటకి స్వాములవారు భోజనం చెయ్యనన్నారు. నే నిందాక ఇచ్చిన బత్తాయి పండు ఒలుచుకు తిని గ్లాసడు మంచినీళ్ళు తాగారు. నేను రైలుదిగి వెళ్ళి రెండు పూరీలు, కూర పొట్లంకట్టించి తెచ్చుకున్నాను. లస్సీ అమ్ముతుంటే ఓ గ్లాసుడు తీసుకున్నాను రాత్రి పదికావచ్చిం దేమో, తిన్న వెంటనే నిద్రపట్టేసింది.

మర్నాడు పొద్దున్న ఏలూరు వచ్చాక మెలుకువొచ్చింది. తెల్లవారి వెలుగులో పరీక్షగా చూశాను రాత్రి కాజీపేటలో ఎక్కినావిడ్ని. పాతికేళ్ళు ఉంటాయేమో. పెద్ద అందంగా లేకపోయినా ఆకర్షణీయంగా ఉంది. ఎక్కడో చూసినట్లుగా ఉంది ముఖం. ఎక్కడ చూశాను చెప్మా అని ఎంతో ప్రయత్నించాను గుర్తుకి తెచ్చుకోవటానికి.

ఆవిడ భర్తని మాత్రం ఎప్పుడూ చూసినట్టులేదు. ఆవిడ్నే ఎక్కడో చూసినట్టు అనుమానం. సంభాషణలోకి దింపితే ఏ సంగతీ తేలుతుందని నేనే మొదలుపెట్టాను.

'ఎక్కడిదాకా వెడుతున్నారండీ?'

'నిడదవోల్లో దిగి నరసాపురం వెళ్ళాలి' అనేసరికి నా ఉత్సాహం సగం చప్పబడిపోయింది. నేనెప్పుడూ నరసాపురం వెళ్ళి ఎరుగను. ఈవిడ్ని మరెక్కడ కలిసి ఉంటాను? హైదరాబాదు అయినా అయి ఉండాలి—వాల్తేరు అయినా అయి ఉండాలి. మరో ఊరుతో నాకు అట్టే పరిచయం లేదాయెను.

ఈసారి నన్ను అడిగిందావిడ 'ఎక్కడిదాకా ప్రయాణం' అని చెప్పాను.

'చదువుకుంటున్నారా అక్కడ?'

'అవునండీ.'

'ఎక్కడ? ఎ. వి. ఎన్. లోనా?'

'కాదండీ. యూనివర్సిటీలోనే.'

'మీకు మూర్తి - వై. ఎన్. మూర్తి తెలుసునా?'

ఈమాటు నా ఉత్సాహం అవుకుందామన్నా ఆగలేదు. మూర్తి ఈవిడకి తెలుసునన్నమాట. మూర్తికి చుట్టంకాదు కదా! 'మీకెలా తెలుసును ఆయన?' అన్నాను, మూర్తి నా ఒక్కదాని సొత్తే అయినట్టు.

'వాడు మా అన్నయ్యే' అంది గర్వంగా.

అప్పుడు నాకు జ్ఞానోదయం



అయింది. అందుకే — ఆ పోలిక కొంచెం ఉండబట్టే ఈవిడ్ని ఎక్కడో చూసినట్టనిపించింది. నా సబ్జెక్టు ఏమిటని అడిగిందావిడ. చెప్పాను.

'అయితే మా అన్నయ్య నీకు బాగా తెలుసునన్న మాట—' అంది ఉత్సాహంగా నాకు మరింత దగ్గరగా జరుగుతూ. ఇంతలో ఆవిడ భర్త మా ఇద్దరికీ ఇడ్లీలు పట్టుకొచ్చి ఇచ్చాడు.

'అవునుగాని, మా అన్నయ్యకి ఎవరో స్నేహితురాలు ఉందిట నీకు తెలుసునా?' అంది కబుర్ల ధోరణిలో. నా పెదిమలు ఒణికాయి సిగ్గుతో. ఏమని చెప్పాలో తెలియలేదు. ఎలా అయినా తప్పించుకుందామని, ఏమీ ఎరగనట్టు 'ఆయనకి చాలామంది స్నేహితులున్నారు. చాలా సరదా అయిన మనిషి' అన్నాను. నేను అమాయకురాలి ననే నమ్మిందావిడ.

'అది కాదు. వాడు ఎవరో అమ్మాయిని ప్రేమించాడుట. మా నాన్న ఎన్ని సంబంధాలు చూసినా ఏదో వంకపెట్టి ఒప్పుకోవటంలేదు. ఏ కులం పిల్లని ప్రేమించాడోనని మా అమ్మ భయం.'

'మీకా భయం ఏమీ అవసరం లేదు- ఆయన ప్రేమించినది నన్నే' అని చెప్పెయ్యాలన్నంత ఉద్రేకం కలిగింది. ఎలాగో అణుచుకుని 'మీ అమ్మగారూ వాళ్ళూ ఎక్కడుంటున్నారు?' అని మాట తప్పించేశాను. ఆవిడ భోళాభోళీ మనిషిలా కనిపించింది. ఏమైనా విషయం అందిస్తే చాలు, అదే పనిగా ఆ విషయమై, నిస్సంకోచంగా మాట్లాడేస్తుంది. ఏమైనా, మనిషి మంచిది. ఆవిడ నాకు ఆడబడుచు కాబోవటం నా అదృష్టమే - కలిసిమెలిసి సరదాగా ఉండగలుగుతాను- అనుకున్నాను.

మూర్తి చెల్లెలూ, ఆవిడ భర్త నిడదవోల్లో దిగిపోయారు. ఇక స్వాములవారూ నేనూ మిగిలాం. ఇద్దరం

● భగ్నప్రేమికుడు : 'ప్రేయసీ! నువ్వు కనుక నన్ను నిరాకరించేట్టయితే నా కొకటే మార్గం. నీ అంతట నువ్వే ఉరిత్రాడు కొనివ్వు. దాంతో నీ కళ్ళెదురుగుండా, నీ యింటి ఎదురుగావున్న చెట్టుకే ఉరేసుకుంటాను.'

అమ్మాయి : 'చూడు మిష్టర్! నువ్విలా మా ఇళ్ళ చుట్టుప్రక్కల ఉరేసుకోవటం మా నాన్నగారెప్పుడూ హర్షించరు. ఇంకేదైనా మంచి చోటు చూసుకో.'

చేరో పుస్తకం పుచ్చుకుని కూర్చున్నాం.

రాజమండ్రి స్టేషనులో రైలు ఆగింది. కూర్చుని నడుము నెప్పెట్టి ఉందేమో, కాస్త అటూ ఇటూ పచార్లు చేద్దామనిపించింది.

'స్వామీజీ! ఇప్పుడే అలా తిరిగి వస్తానండీ' అని లేచాను.

'త్వరగా రామ్మా, పత్రికలూ అవీ చూస్తూ ప్రయాణం మాట మరిచి పోయేవు' అన్నాడు చిరునవ్వుతో.

బుక్‌స్టాల్ ప్లాట్‌ఫామ్ చివర ఎక్కడో ఉంది. అక్కడిదాకా వెళ్ళాలనిపించలేదు. దిగి ఊరికే ఇటూ అటూ చూస్తున్నాను. 'కన్నెపిల్లలికి కొన్ని చిట్కాలు కావాలామ్మా' అని పక్కనుంచి చిన్నగొంతుతో ఎవరో అడిగారు. అటు తిరిగి చూశాను. రెండు చేతుల నిండా పుస్తకాలు పెట్టుకుని అమ్మకానికి వచ్చిన మనిషి. వద్దు అన్నాను. అయినా వినిపించుకోకుండా 'దాంపత్య సుఖం' 'మొదటిరాత్రి' 'అరవై...' 'వద్దయ్యా' అన్నాను గట్టిగా. ఏమనుకున్నాడో, నన్ను ఎగాదిగా ఒక్కసారి చూసి పక్క కంపార్టుమెంటుకి వెళ్ళిపోయాడు. 'ఆయ్—కెనకాంబరాలూ — సంపెంగి పువ్వులూ' అంటూ అరుచుకుంటూ నా పక్కనుంచే పోయాడు పువ్వు లమ్మేవాడు. వాడి కేకకి చెవులు గింగురు మన్నాయి. కొంచెం దూరంలో ద్రాక్షపళ్ళవాడు కనిపించాడు. కాసిని కొని స్వాముల వారి కిద్దామని వాడి వైపుకి నడిచాను. వెనకనుంచి ఎవరో నన్ను పేరుపెట్టి పిలిచినట్లనిపించింది. ఆడ గొంతు. అనుమానంతో వెనక్కి తిరిగి చూశాను. సుధ! ఒక్క అంగలో వచ్చి నా చేతులు రెండూ పట్టుకుంది.

'నువ్వెలా వచ్చా విక్కడికి?' అన్నాను.

'నువ్వెలా వచ్చావో చెబుదూ' అంది చింకిచాటంత మొహం చేసుకుని.

'వాల్తేరు వెడుతున్నాను — హైదరాబాదు నుంచి.'

'మేమిక్కడే ఉంటున్నాం ఇప్పుడు. ఈ మధ్యనే ఇక్కడికి బదిలీ అయింది, ఒక్క పూట మా ఇంట్లో ఉండి వెళ్ళు రమా.'

'అబ్బే, పరీక్షలు దగ్గరపడుతున్నాయి. ఈసారి సెలవుల్లో వస్తాలే. రా, నా కంపార్టుమెంటుకి పోదాం, కాస్సేపు కూర్చుని మాట్లాడుకో వచ్చు' అన్నాను.

'ఉండు, మా వారికి పరిచయం చేస్తాన్నిన్ను' అంటూ, కొంచెం దూరంలో నుంచుని మావైపే చూస్తున్న ఒక అజానుబాహుణ్ణి పిలిచి 'ఈయనే' అంది నమస్కరించాను.

'మా రమ అండీ' అంది ఉత్సాహంగా. అతను నవ్వుతూ 'అయితే

మీ స్థానంలో నన్నుమాట నేనున్నది' అన్నాడు.

'అంటే?' తెల్లబోతూ అడిగాను.

'అహాఁ, 'మా రమా నేను చిన్నప్పటినించి ఓ కంచంలో తిని ఓ మంచంలో పడుకునేవాళ్ళం' అని చెప్తూంటుంది సుధ'. అతనిమాటలికి సిగ్గుపడుతూ నవ్వాను.

'ఒక్కపూటకి దిగు రమా' అంది సుధ మళ్ళీ బతిమాలుతున్న ధోరణిలో.

'రాజమండ్రి ఎప్పుడూ చూడ లేనట్టుంది' అన్నాడతను.

'ఆ, ఇంతోటి రాజమండ్రి సందులూ గొందులూ చూడలేక పోతుందనేనేమిటి! నాకోసం దిగమంటున్నానుగాని' అని సాగదీసింది సుధ.

'సర్లే, నీకోసమేలే, నాకోసం అనుకోవటంలేదు' అన్నాడు.

'బాబోయ్, దిగుతానర్రా, దెబ్బలాడుకోకండి' అన్నాను నవ్వుతూ. అమాంతం నా నడుముని వాటేసుకుంది సుధ.

'ఊఁ, ప్రేమలు తరవాత చూపించుకుందురుగాని, ముందు సామాను దించుకోండి' అన్నాడతను.

గబగబా నా కంపార్టుమెంటు దగ్గరికి వెళ్ళాం. స్వాములవారిని చూడగానే ఎందుకో మనస్సు చివుక్కుమంది. వాల్తేరు దాకా వెడుతున్నానని చెప్పి మధ్యలో దిగ పోతుంటే ఆయన్ని దగా చేస్తున్నట్టుగా అనిపించింది. స్వాములవారికి సుధనీ, ఆమె భర్తరాజారావునీ పరిచయం చేశాను.

'స్వామీజీ! సుధ వాళ్ళింట్లో ఓ రోజు ఉండమని బలవంతం చేస్తోందండీ. ఇక్కడ దిగిపోతున్నాను' అన్నాను, తప్పుచేస్తున్నదానిలా మొహంపెట్టి. ఆయన మాత్రం చిరునవ్వు నవ్వాడు.

'అలాగే వెళ్ళి రామ్మా, మళ్ళీ కలుసుకుందాం' అన్నాడు. ఆశ్చర్యంతో ఆయనవైపు చూశాను. ఆయన కన్నుల్లోని ఆత్మవిశ్వాసం చూశాక 'ఎలా' 'ఎప్పుడు' అంటూ ప్రశ్నించ బుద్ధికాలేదు. ఆయనకి పాదాభివందనం చెయ్యాలనిపించింది. సామాను తీసుకుని 'వెళ్ళొస్తానండీ' అన్నాను. నన్ను సాగనంపటానికి గుమ్మందాకా వచ్చారాయన.

రైలు కనుచూపు మేర దాటిపోయే వరకూ స్వాములవారిని చూస్తూ చెయ్యి ఊపాను.

'మీకీ సాధు సంపర్కం ఎప్పటి నుంచి?'

వెనక్కి తిరిగి చూశాను. రాజారావు కొంటెగా నవ్వుతున్నాడు. నోట్లో జానెడు పొడుగు చుట్టతో దర్పంగా చూస్తున్నాడు.

'సజ్జన సాంగత్యానికీ సాధువేమిటి—సంసారేమిటి?'

'బాగా చెప్పారు!' అంటూ గుప్పున పొగ వొదిలాడు. అతని

వెటకారానికి ఒళ్ళు మండింది. సుధ ఇదేమీ పట్టించుకోలేదు. "పద, రమా" అంది నా చేతిలోని సూట్ కేస్ అందుకుంటూ, 'ఒద్దులే, నే పట్టుకుంటాను' అన్నాను విడిపించుకుంటూ. 'ఇలా ఇవ్వండి' అన్నాడు రాజారావు. "పరవాలేదు లెండి" అన్నాను. చటుక్కున చేతిలోంచి లాక్కున్నాడు. సుధవైపు చూశాను– 'ఏమిటీయన అన్నట్లు. సుధ నా చెయ్యిపట్టుకుని ముందుకి నడిచింది.

స్టేషను బయటకు రాగానే జట్కా మాట్లాడాడు రాజారావు. ముందు సుధ ఎక్కింది. ఆ రవాత నే నెక్కబోయాను. కాలు కొంచెం జారింది. మళ్ళీ ఎక్కడానికి ప్రయత్నిస్తూంటే రాజారావు జట్కా వాణ్ణి కేకేసి "కొంచెం బండి వెనక్కి దించవోయ్. మరీ వేలు దేసి మనుషులు!" అన్నాడు. సుధ ఫక్కుమని నవ్వింది. ఉడుకుమోత్తనం వచ్చి నా పైకి కనబరచకుండా "చూసుకోండి నా తడాకా" అన్నట్లుగా వెనకనుంచి చిన్న ఎగురు ఎగిరి బండిలో కూర్చున్నాను. నేను సర్దుకోగానే రాజారావు కూర్చున్నాడు. వెంటనే బండి వెనక్కి దిగజారిపోయింది. గుర్రంమీది కాడి పైకి లేచిపోయింది. గుర్రం సకిలించింది.

"బాబయ్యా, కాసింత ముందుకి రండయ్యో" అన్నాడు జట్కావాడు. నేను ముందకి జరిగాను బాగా. బండింకా వెనక్కి ఒరిగిపోయేవుంది. "మీరట్టా కాల్లు యాల్లాడేస్తేకాదు– పైకి రండి బాబయ్యా – బాగా ముందుకిజరిక్కోండయ్యా". బండివాడి గోలకి రాజారావు బాగా పైకి జరిగి నేనూ సుధా ఆక్రమించినంతస్థలం తనొక్కడూ ఆక్రమించాడు. అతని మోకాలూ భుజం, నాకు రాసుకుంటున్నాయి. ఇబ్బందిగా ఉన్నా గమనించనట్టు ఊరుకున్నాను.

"సరస్వతీ పవర్‌ప్రెస్ దగ్గిరికి పోనీవోయ్" అన్నాడు. రాజారావు. జట్కావాడు కొరడా ఝుళిపించాడు. గుర్రం పరుగులంకించుకుంది. రాజారావు చుట్టపొగ జట్కాలోపల దట్టంగా వ్యాపించింది. నాకు ఊపిరి సలపక దగ్గొచ్చింది.

"కాస్త ఆ వెధవ చుట్ట ఆరిపెయ్ కూడదుటండీ, రమకి పట్టంలేదు" అంది సుధ. నా వైపు చూశాడతను. చూపు తప్పించుకుని బయటికి చూశాను. రాజారావు చుట్ట ఆరిపేశాడు. వ్యాపించిన పొగ ఇంకా బయటికి పోలేదు.

[ఇంకావుంది]

మౌనవశి

[గత సంచిక తరువాయి]

13

పద్మ తండ్రి రావడం నాలుగు రోజులు ఆలస్యమయింది. ఈ నాలుగురోజులు ముళ్ళమీద వున్నట్టుంది. దీనికి కారణం డాక్టర్ గిరిధర్ కుమార్ అతిథిగా వుండటం. అతని సమక్షంలో వున్నప్పుడు ఏదో శక్తి తన వ్యక్తిత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని లాగేసినట్టు ఒక వింత అనుభూతి పొందేది. పద్మ తనకి తెలియకుండానే తనలో అతనిపట్ల వినయ విధేయతలూ సిగ్గూ కనపరచడం మొదలెట్టింది. గిరిధర్ పిలిస్తే తుళ్ళిపడేది. ముక్తసరిగా సమాధానమిచ్చేది. చదువు మీద ఎంత ప్రయత్నించినా దృష్టి మళ్ళేది కాదు. గిరిధర్ అతీతుడని, తను అల్పురాలనీ ఒక కొత్త భావం తనని వెంటాడడం మొదలెట్టింది. మొదటి సారిగా తన జీవితంలో ఏదో పెద్ద లోటూ, వంటరితనం కనబడింది. మనస్సుని ఎంత స్వాధీనంలో పెట్టుకుందామన్నా సాధ్యమయ్యేదికాదు.

చంద్రశేఖరరావుగారు రాగానే మనస్సులోంచి ఏదో బరువు తీసేసినట్లు తన స్వేచ్ఛ తనకొచ్చేసినట్టూ అనుభూతి పొందింది. గిరిధర్‌ను చూడగానే ఆయన బ్రహ్మానందపడ్డాడు. అతని ఆస్తి పాస్తుల వ్యవహారాలను గురించీ, విదేశాల్లో అనుభవాలు గురించీ ప్రశ్నలవర్షం కురిపించేడు. పూర్వస్మృతులన్నీ జ్ఞాపకం వస్తూంటే ఆయన వాత్సల్యం కట్టి తెంచుకుంది. వాళ్ళ మాటలు వింటుంటే పద్మ ఆశ్చర్యపోయింది. అంత సన్నిహితంగా తన తండ్రి అతన్ని ఆదరిస్తాడని ఆమె ఎప్పుడూ వూహించలేదు.

సాయంత్రం, పద్మ టీ కలిపి తండ్రికీ, గిరిధర్‌కి, శశికి అందించి తనూ తీసుకుని కూర్చుంది.

"పరీక్షల ముందు నీకి వుద్యోగం రావడం పద్మకి చాలా లాభం. ఏం

సీరియల్

పద్మా బాగా చదువుకుంటున్నావా?" అన్నాడు చంద్రశేఖరరావుగారు.

"ఈ నాలుగు రోజుల్నుంచీ పుస్తకం పట్టిన జాడ లేదు. ఇవ్వాళ మీరొచ్చారన్న సంబరంతో పుస్తకాల గదిలోకే వెళ్ళలేదు. ఇవ్వాళ నాతో సినిమాకొచ్చి రేపట్నుంచి, నా దగ్గర శ్రద్ధగా చదువుకుంటానని వాగ్దానం చేసింది" అన్నాడు గిరిధర్ పద్మకేసి ఓరచూపు చూస్తూ.

"నాన్‌సెన్స్ మీరేదో ప్రైవేట్ చెబుతారని రావటంలేదు ప్రాధేయపడి అడిగేరు కదాఅని, అతిథి అభ్యాగతి ధర్మంలో వస్తానన్నాను" అంది పద్మ.

"ఇన్నాళ్ళూ మీరు ప్రైవేట్ చెబితేనే ప్యాసయ్యిందా మా అక్కయ్య" అంటూ సాగదీసింది శశి.

"గిరిధర్ అతిథేకాదు. మన యింటికి కాబోయే అల్లుడు కూడాను." అని చంద్రశేఖరరావుగారన్న మాటల్తో పద్మ నిర్ఘాంతపోయింది. ఆ మాటలకి గిరిధర్ నవ్వుతూ మౌనంగా వుండటంచూసి ఒక్కసారి సిగ్గుతో మొహం చాటు చేసుకుంది.

"అదేమిటి సినిమాల్లోలాగ నిముషాల్లో పెళ్ళి చేసేలాగున్నారే. ఇంతకీ వారెవరో ఆయన మంచి చెడ్డలూ, అక్కయ్యకి ఆయన నచ్చాడో లేదో యివన్నీ కనుక్కోకుండానే సంబంధం స్థిరపరచేసేరే" అంది శశి.

చంద్రశేఖరంగారు నవ్వుతూ అన్నాడు. 'మీ అక్కయ్య తరఫున మంచి ప్రశ్నవేశావు శశీ. నా సంజాయిషీ చెబుతున్నా విను. ఈసంబంధం ఏనాడో స్థిరపడింది. గిరిధర్ తండ్రి రాంభద్రంగార్ని మీ చిన్నతనంలో మీరెరుగుదురు. గిరిధర్ మనింటికి రావడం జరగలేదు. అతను నాకు మాట యిచ్చేడు. చదువు పూర్తయితే కాని పెళ్ళాడనన్నాడు గిరిధర్. ఈలోగా రాంభద్రం పోవడం, యితను పై చదువులకోసం ఇంగ్లండు వెళ్ళటం జరిగేయి. ఇంగ్లండు వెళ్ళేముందర నువ్వింకా యింటర్ చదువుతుండగానే గిరిధర్‌కి పెళ్ళిమాట జ్ఞాపకం చేశాను. ఇంగ్లండునుంచి తిరిగొచ్చాక కాని పెళ్ళి తలపెట్టుకోవద్దని రాశాడు, ఆ సమాధానం నాకు అశాజనకంగా తోచలేదు. కాని అతను తిరిగి రావడం, నేను లేకుండానే పెళ్ళి చూపులయిపోవడం చాలా దైవికంగా జరిగిపోయాయి."

'ఈ విషయం యింతకు ముందెప్పుడూ నాతో చెప్పకపోడం చాలా ఆశ్చర్యం. నా దగ్గర కూడా దాచే రహస్యాలు మీకున్నాయని ఈనాడే తెలుసుకున్నాను" అని తండ్రిని ఎత్తిపొడిచింది పద్మ.

"అదికాదమ్మా. ఎంతయినా ఆడపిల్లల తండ్రిని. అంచేత పిరికితనం అబ్బింది. గిరిధర్ వొచ్చి పిల్ల నచ్చిందని చెప్పేవరకూ యీ విషయం నీకు చెప్పడానికి ధైర్యం చాల్లేదు.

ఇంగ్లండు వెళ్ళేముందర చేసిన వాగ్దానం ఆరేళ్ళ తర్వాత నిలబెట్టుకుంటాడని నమ్మకం చాల్లేదు. మొత్తం మీ వరాంభద్రం కొడుకనిపించాడు"

"అయితే ఆయనకి అక్కయ్య నచ్చిందన్న మాట. ఏమండీ! ఏమంటారు" అని శశి గిరిధర్‌ని నిలదీసింది.

"పర్వాలేదు" అన్నాడు గిరిధర్ నవ్వుతూ.

"ఇంతకీ గిరిధర్ నీకు నచ్చాడా?" అని చంద్రశేఖరంగారు శశిని అడిగేడు.

"ఓ మాదిరిగా వున్నారు. అయితే అక్కయ్యా, ఆయన నీకు నచ్చారా" అని పద్మని అడిగింది

"నచ్చినా నచ్చకపోయినా, తీరా నాన్నగారు మాటిచ్చేశారు కదా!" అంది గిరిధర్ కేసి క్రీగంట చూస్తూ.

14

పెళ్ళి విషయం నిశ్చయమైనప్పటినుంచీ పద్మలో అంతవరకూ అజ్ఞాతంగావున్న కోరికలు కళ్ళు తెంచుకున్నాయి. గురు శిష్యులు ప్రేయసీ ప్రియులుగా మారేరు. రెట్టించిన పట్టుదలతో పద్మ పరీక్షలకి చదవడం మొదలెట్టింది. గిరిధర్‌కూడా ఎన్నోవిధాల సహాయం చేస్తూ ఉత్సాహం కల్పించేవాడు. గిరిధర్ స్వభావ సిద్ధంగా తెలివైనవాడూ, చురుకైనవాడూ. పీటికి సాయం వినోదప్రియుడు. పద్మా గిరిధర్‌ల మధ్య గాఢమైన అనురాగం పెరిగినకొద్దీ, పద్మ చదువుమూలంగా గిరిధర్‌కి దినమో యుగంలా గడిచేది పద్మ మాత్రం అచంచలమైన శ్రద్ధతో చదువులో పరవశమయ్యేది. పరీక్షలు దగ్గరకొచ్చేకొద్దీ అత్యవసరమైతేతప్ప గిరిధర్‌తో మాట్లాడటం కూడా తగ్గించింది.

గిరిధర్ ఆ రోజు హాస్పటల్ డ్యూటీ నుంచి తిరిగొచ్చాక చాలా బడలికగా వున్నాడు. రాత్రి భోజనం చేశాక తనగదిలో పడుకున్నాడనే మాటేకాని నిద్రపట్టలేదు పక్క గదిలో పద్మ చదువుకుంటోంది. పలకరిస్తే ముక్తసరిగా సమాధానమిస్తూ బుద్ధిగాపోయి పడుకోమని సలహా యిచ్చింది.

రాత్రి పదకొండు గంటలయింది. గిరిధర్ కింకా నిద్రపట్టలేదు. పద్మ గదిలో లైట్ వెలుగుతూనే వుంది. పద్మని అక్కడికి రప్పించాలన్న వుద్దేశ్యంతో మంచం పక్కనేవున్న స్టూల్ కాలితో తన్నేశాడు ఈ చప్పుడు విని పద్మ గబగబ గిరిధర్ గదిలోకి వచ్చి చూసేటప్పటికి గిరిధర్ కళ్ళు మూసుకుని దీర్ఘమైనఉచ్ఛ్వాస నిశ్వాసాలతో గుమ్మంలోకి నడిచి వస్తున్నాడు. అతని వెనకాలే అడుగులేసుకుంటూ వెళ్ళింది. గిరిధర్

వి. వి. రమణారావు

రోజూ సాయంత్రం డాబామీద పిట్టగోడమీద కూర్చోడం అలవాటు. గిరిధర్ అలా నడుస్తూ డాబా దాటి పిట్టగోడ దగ్గర కెళ్ళి అది ఎక్కబోతూ వుండగా పద్మ చటుక్కున పట్టుకుని, నిద్రలో నడుస్తున్నాడనే ఉద్దేశ్యంతో, నిద్రాభంగం కలగకుండా నెమ్మదిగా నడిపించి మళ్ళీ అతని మంచంమీద పడుకోపెట్టి, జాలిగా, రేగిన అతని పాపిడి సరిదిద్ది, పెల్లుబుకిన అను రాగంతో అతని నుదురు మృదువుగా పెదవులతో స్పృశించింది. లేచి వెళ్ళి పోబోతుంటే గిరిధర్ చెయ్యి పట్టుకుని తనవైపు లాగాడు. చెయ్యి లాక్కొని అవకాశంకూడా లేక, పద్మ నిస్సహాయంగా గిరిధర్ వొళ్ళో వాలిపోయింది.

'ఇదా సంగతి' అంది పద్మ తప్పించుకోడానికి ప్రయత్నిస్తూ.

'ఏం!'

'ఏమిటీ రోగం?'

'సోమ్నాంబులిజం. అంటే నిద్రలో నడిచి పోయే రోగం.'

'ఎంత కాలాన్నుంచి?'

'నేనీ వూరొచ్చినప్పట్నుంచీ'

'అబ్బా, దీర్ఘవ్యాధే! ఇంతకీ ఎంతవరకూ ప్రయాణం?'

'నాకోసం వేయికన్నులతో ఎదురుచూసే నా స్వప్న సరోవరంలో పద్మకోసం!'

'ఓహో. రాత్రిళ్ళు పద్మకళ్ళు తెరుచుకోవడం... యిదంతా కొత్త కవిత్వమనుకుంటా.'

'పరీక్ష రోజుల్లో రాత్రిళ్ళు పద్మ కళ్ళు తెరచుకునే వుంటుంది.'

'నే నిప్పుడు యిక్కడకు రాకపోతే ఏమయ్యేది మీ నాటకం.'

'కథానాయిక వచ్చేవరకూ, నాటకం నడుస్తూనే వుండేది.'

'పద్మా, నీకు పరీక్షలు కాదు కాని, నా సహనానికి, మనోవేదనకి యిది పరీక్ష' అన్నాడు పద్మని దగ్గరకు లాక్కుంటూ.

15

ఆ నాటితో పరీక్ష లయిపోయాయి.

ఎంతో వుత్సాహంగా రఘూ, వేణూ కలిసి వేణు యింటి కొచ్చేరు. కాఫీ ఫలహారాలు సిద్ధంచేసి గంగమ్మగారు వీళ్ళ రాకకోసం ఎదురు చూస్తోందేమో గుమ్మంలోంచే 'ఎలా రాశా'రని అని అడిగింది.

'మీ రాశీర్వదించి పంపడం, మేం బాగా రాయకపోవడమూనా. బ్రహ్మాండంగా రాశాము' అన్నాడు రఘు.

'పోనీలే నాయనా. మొత్తంమీద పీర్లు గుండాన్ని పడ్డాయి. కష్టపడి చదివినందుకు భగవంతుడు చల్లగా చూస్తే యిద్దరూ తప్పకుండా పేసవుతాయి, వెయ్యేళ్ళూ మీ యిద్దరూ రామ లక్ష్మణుల్లాగా ఎప్పుడూ యిలాగా వుంటూ వుండొచ్చు.'

'దొడ్డమ్మగారూ మీ ఆదరాభిమానాల్తో నాకు తల్లిలేనిలోటు తీర్చారు. మీ ఋణం ఎలా తీర్చుకోవాలో తెలీటంలేదు.'

'మేమనవల్సిన మాటలు నువ్వంటున్నావు.' అన్నాడు వేణూ, రఘూ బుజంమీద చరిచి మేడమీదికి వెడుతూ. నిజానికి రఘూ ఎన్నోవిధాల వేణూ సంసారానికి, డబ్బుకోసం యిబ్బంది పడ్డప్పుడు ఆదుకున్నాడు తన అవ్యాజమైన ప్రేమగౌరవాల్తో గంగమ్మగారికి రెండోకొడుకనిపించుకున్నాడు. ఎప్పుడైనా ఆవిడ రఘు చేసిన సహాయం మాటపైకి అంటే ఎంతో నొచ్చుకునేవాడు. ఇప్పుడు కూడా వేణూ అన్నమాటకి చిన్నబుచ్చుకున్నాడు. రఘూ మనస్సు గంగమ్మగారికి బాగా తెలుసు.

'రా. రఘు, వేడివేడిగా పకోడీలు చేసేను తిందువుగాని, సరే నువ్వు పరీక్ష ప్యాసయితే నాకేం బహుమానమిస్తావ్' అన్న గంగమ్మగారి మాటల్తో తేరుకుని, ఆవిడ వెనకాలే వంట యింట్లోకి వెళ్తూ 'మీకేం కావాలో చెప్పండి' అన్నాడు.

'మరి తప్పకుండా తెస్తావా?'

'నే నాడిన మాట ఎప్పుడైనా తప్పేనా?'

'సరే అయితే నువ్వు త్వరగా పెళ్ళాడి కోడల్నిక్కడకు తీసుకురావాలి. నాకు యీ ఓపిక వుండగానే మీ ఆవిడకి వంట ట్రెయినింగు నేనే యివ్వాలి. ఏమంటావ్?'

'అది వేరే చెప్పాలా. మీకు ఓపికున్నా లేకపోయినా తప్పదు. కానీ ఆలూ లేదు చూలూ లేదు అన్నట్టు యింత తొందరపడితే ఎలాగ. హౌస్ సర్జెన్సీ యింకో ఏడాదుంది కదా. అదయిపోగానే మీమాట చెల్లిస్తా. ఇంతకీ పెద్ద కోడల్ని సిద్ధంగా చూసుంచేరు కదా, ముందర ఆ పెళ్ళి కానివ్వండి.' అన్నాడు పకోడీలు ప్లేట్లో సద్దకుండానే పళ్ళెంలోంచి తీసుకుని ఒకొక్కటి నోట్లో వేసుకుంటూ.

'అవును కాని మూడు నెలలయి లలిత వెళ్ళిందికదా ఒక వుత్తరం ముక్కైనా రాయలేదు చూడు!'

'ఆ... ...వుత్తరం రాస్తే అదే చదువుకుంటూ కూర్చుని పాఠాలు వేణు చదవడేమోనని రాసుండదు. ఇంతకీ రేపో మాపో వచ్చేస్తుంటే వుత్తర మెందుకనుకునుంటుంది.'

ఇలా అనుకుంటుండగానే పోస్టుమేన్ వుత్తరం గిరవాటెట్టి పోయాడు. ఎడ్రస్ రాసిన దస్తూరి చూడగానే లలిత రాసిందని పోల్చుకుని, వుప్పొంగి పోయింది గంగమ్మ

● అనగనగనగా ఒకబ్బాయి ఒకమ్మాయిని ప్రేమించాడు; తన్ను పెళ్లాడమని కోరాడు. ఆ అమ్మాయి 'ఉహు. చేసుకో' నంది.

ఆ తరవాత వారిద్దరు చిరకాలం సుఖంగా జీవించారు

గారు. ట్రేలో కాఫీ ఫలహారాలు యిద్దరికి సర్ది "మేడమీదికి పట్టుకెళ్ళుబాబూ, నే నిప్పుడు మెట్లెక్కలేను" అంది. "ఊఁ. ఇంకెన్నాళ్ళులెండి. శుభ వర్తమాన మొచ్చిందిగా, ఇంక ముహూర్తం పెట్టడమే తరువాయి. ఆ తర్వాత మీరు మేడ ఎక్కక్కర్లేదు." అనేసి ఆ ట్రేలో వుత్తరంపెట్టి పైకిపట్టికెళ్ళాడు రఘూ.

చిందర వందరగావున్న పుస్తకాలన్నీ సర్దుతూ వున్నాడు వేణు. రఘు ట్రేతో ప్రత్యక్షమై నీకోమంచి శుభ వార్త అంటూ వేణూ వైపు వుత్తరం గిరవాటెట్టాడు. ఆత్రుతగా వేణు కవరుచింపి, చదువుకోడం మొదలెట్టాడు. వేణూ మొహంలో కత్తివాటుకు నెత్తురు చుక్క లేదు. ఉత్తరం చదువుకుని నిర్విణ్ణుడయి, దాన్ని చేత్తో పట్టుకుని ఆలోచించి, కిందపడేసిన కవరుతీసి, పరీక్ష చేశాడు. రఘు తిండి గొడవలో నిమగ్నుడయి యదాలాపంగా 'రేపా ఎల్లుండా స్టేషన్ కెళ్ళడం' అని అడిగాడు. సమాధానంగా వేణు లలిత వుత్తరం రఘుకి అందించేడు రఘు తటపటాయించి, వేణు మొహంకేసి చూసి ఏదో దుర్వార్త యుంటుందని గ్రహించి వుత్తరం విప్పి చదవడం మొదలెట్టాడు.

'బావా,

ఇన్నాళ్ళూ నామీద చూపెట్టిన అవ్యాజమైన ప్రేమానురాగాలకి నీకు అత్తయ్యకి సర్వదా కృతజ్ఞురాల్ని. ఇంక మీ దట వాటిని పొందే అర్హత నాకు లేదు. నాకు లేదన్న విచారమూ లేదు.

అన్ని విధాలా నీకు భార్యకాగల అర్హతవున్న ధన్యమూర్తి పద్మ. అజ్ఞానంతో స్వార్థంతో యిన్నాళ్ళూ మీ యిద్దరి మధ్యా తెరగా నిలబడ్డాను. తప్పు తెలుసుకుని తెర తొలగిస్తున్నాను. మీరిద్దరూ పెళ్ళాడిన సంగా కాపరం చేస్తూండగా చూ నికి వస్తాను. అంతవరకూ మీకు కనబడలేనందుకు క్షమించాలి.

నేను కులాసాగా వున్నాను. ఉద్యోగానికి రాజీనామా యిచ్చాను. నన్ను వెతకడానికి ప్రయత్నించినా, శ్రమ తప్ప ఫలితం వుండదు.

నా గురించి బాధపడకు. జీవితం మీద విరక్తి కలిగి ప్రాణ త్యాగం చేసుకోడానికిగాని నిరర్థకమైన జీవితానికి పాల్పడే మనోదౌర్బల్యం నాకు లేవని నీకు తెలుసు. నేనెక్కడున్నా సంతోషంగానే వుంటానన్న విషయంగుర్తుంచుకుంటేనన్ను గురించి నువ్వు, అత్తయ్య బెంగెట్టుకోవల్సిన అవసరం వుండదు.

నా వృత్తి ధర్మాన్ననుసరించి మరోచోట నిశ్చింతగా కాలం గడుపుతున్నాను. మీ దయవల్ల నాకిక్కడే

● మధ్యప్రదేశ్ రాజధానిలో కొందరి నినాదం : "పదండి ముందుకు"

లోటులేదు. అవసరమైనప్పుడల్లా ఈ విషయం అత్తయ్యకి జ్ఞాపకం చేస్తూ వుండు.

లలిత'

ఉత్తరం చదివి ఖిన్నుడయ్యాడు రఘు. ఉత్తరంలో చిరునామా తెలుసుకునే అధారం ఏమీ లేదు.

"'కవరు ఏ వూర్లో పోస్టయిందో చూశావా ?' అడిగాడు రఘు.

'ఆ. ఈ వూర్లోనే లలిత నువ్వను కున్నంత సులభంగా పట్టుబడే మనిషి కాదు. ఉత్తరం ఈ వూర్లో పోష్టు చెయ్యడానికి ఏ స్నేహితు రాలికో పంపించి వుంటుంది.'

'నువ్వూ పద్మా పెళ్ళి చేసుకోవడ మేమిటి! ఈ అడ్డు తొలగించడ మేమిటి! ఏమిటీ తెలివి తక్కువ!'

'నాకూ అర్థం అవటంలేదు. లలిత యింత మూర్ఖంగా ప్రవర్తిస్తుం దని నే నెప్పుడూ వూహించలేదు'

'ఒకవేళ మీ డ్రామా రిహార్సల్సూ...'

కాదు. అదే అయితే తర్వాతయినా నన్ను నిలదీసి అడిగుండేది.

'ఎక్కడికి వెళ్ళి వుంటుందంటావు?'

'మా యిద్దరి పెళ్ళికి తను అడ్డు రాకుండా వుండేచోటికి.'

'అంటే తను అడ్డు రాకపోతే మీ యిద్దరికీ పెళ్ళయి పోతుందా! నాన్‌సెన్స్. అసలిలాంటి అభిప్రాయం కలగటానికి తగినంత కారణమేదైనా వుండివుండాలి. సమ్ థింగ్ ఈజ్ రాంగ్ సమ్‌వేర్. ఇందులో ఏదో రహస్యముండి వుంటుంది.'

శూన్యంలోకి చూస్తూ ఆలోచనలో పడ్డాడు వేణు.

16

చంద్రశేఖర్రావుగారు వేసంకాలం శలవులు గడపటానికి, గిరిధర్, పద్మా, శశిలను వెంటబెట్టుకుని ఊటీకి బసమార్చేరు. వినోద విహారాలే కేవలం పద్మా గిరిధర్‌ల కిప్పుడు దిన చర్య. బొటానికల్ గార్డెన్స్‌లో పిక్‌నిక్, రేస్‌కోర్స్ కెళ్ళి గుర్రపు పందాలు, పైకారా జలపాతం దగ్గర ఫొటోలు తీయడం, లేకపోతే ఘాట్ రోడ్‌మీద షికారు. త్వరలో దంపతులు కాబోయే ప్రేమికులూ, సహజమైన సమశీతల వాతావరణం, మనోజ్ఞమైన ప్రకృతి సౌందర్య సంపత్తి, డబ్బూ, స్వేచ్ఛా యింతకంటె వాళ్ళకి కావాల్సిందేముంది.

ఇదే జీవిత పరమావధి అన్నట్టుగా యీ ఆనంద తన్మయత్వంలో ప్రపంచాన్నే మరచి పోయింది పద్మ. లలితతో తను వేణుని పెళ్ళాడతానని ఆనాడు వుద్రేకంలో చేసిన వాగ్దానం ఎప్పుడైనా జ్ఞాపక మొస్తే తన అజ్ఞానానికి తనే నవ్వుకునేది. గిరిధర్ సకాలంలో రావడం దైవ సంకల్పం. రెండు మూడు నెలలు ఆలస్యంగా వొస్తే తన జీవితం అగాధమై పోయేది. వేణు తనకి సోదరునితో



('గిరిధర్ కళ్ళుమూసుకొని దీర్ఘమైన ఉచ్ఛ్వసనిశ్వాసాలతో గుమ్మంలోకి నడిచి వస్తున్నాడు. అతని వెనకాలే అడుగులేసుకుంటూ వెళ్ళింది.'—౮౩ వ పేజీ.)

సమానం. వేణు ఆదర్శాలంటే తనకి గౌరవం. అతన్ని పెళ్ళాడాలను కోవడం కూడా కేవలం అతని మీదుండే అవ్యాజమైన, అవ్యక్త మయిన స్నేహ వాత్సల్యం. అజ్ఞా తంగా నయినా తనెప్పుడు వేణూని మోహించలేదు. తన జీవితాంతం వరకూ, ఆ వాత్సల్యం అలాగే వుండిపోవాలి. తనూ గిరిధర్ కలసి వేణుకి ఉజ్వల భవిష్యత్తు నిర్మించ డానికి ఎలాంటి సహాయ మవసర మైనా చెయ్యాలి. గిరిధర్‌కి కూడా వేణు అంటే పంచప్రాణాలూనూ. ఇలా ఆలోచించు కొనేది.

ఊటీలో వున్నన్నాళ్ళూ, గిరిధర్ కెమేరాకి విశ్రాంతిలేదు. ప్రకృతి దృశ్యాలూ, కాఫీ, టీ తోటలూ, అనాదిగా ఆ కొండ ప్రాంతాల్లో నివసిస్తూ వస్తున్న అనాగరిక జాతికి చెందిన "తోడాలు", వాళ్ళ జీవితా లకు సంబంధించిన దృశ్యాలూ ఎన్నో ఫోటోలు తీసేవాడు. ఒకరోజు బొటానికల్ గార్డెన్స్‌లో ఒకదాది తోపుడు బండిలో చంటిపిల్లను తిప్ప డం చూసి, ఆ దాదిని తప్పుకోమని పద్మ బండి దొర్లిస్తుండగానూ, తర్వాత ఆ చంటిపిల్లను ఎత్తుకుని ముద్దాడు తున్నప్పుడూ ఫొటోలు తీసేడు. చక్కగా వచ్చిన ఆఫోటోలు ఆల్బమ్‌లో అంటించి కింద "మాతృశ్రీ" అని వ్యాఖ్య రాసేడు.

ఓరోజు సాయంత్రం పద్మా గిరిధర్‌లు బంగళాకి తిరిగొచ్చేటప్పటికి శశి వరండా మీద కూర్చుని వుంది. వీళ్ళు రావడం చూసి చేతులో వున్న వార్తాపత్రిక వెనక్కి పెట్టి దాచేసింది. గిరిధర్ తనూ పద్మా పోగు చేసుకొచ్చిన చెట్లరెమ్మలు శశికి అందిస్తూ "నీకేం తెచ్చేనో చూసుకో. ఇది యూకలిప్టస్ చెట్టు, యిది రబ్బర్ మొక్క, యిది మంచి గంధంకొమ్మ, ఇది కర్పూరం చెట్టు ఆకు, యిది కాఫీ మొక్క, యిది టీ మొక్క. ఏది నువ్వు మళ్ళీ వరసగా చెప్పుచూద్దాం" అన్నాడు.

"అవి వరసగా, వేణు ఫస్ట్‌క్లాస్, రఘు ఫస్ట్‌క్లాస్, పద్మ సెకండ్‌క్లాస్, లిల్లీ సెకండ్‌క్లాస్, కవి ఫెయిల్ ... తెలిసిందా" అంది శశి.

"రిజల్ట్స్ వొచ్చేయా! ఏది పెపరు" అంటూ శశి దాచిన పేపరును చూసి లాక్కోబోయింది. శశి చటుక్కున గిరిధర్ వైపుకు విసిరేసింది. గిరిధర్ చేతిలోంచి లాక్కోడానికి పెనగులాడితే అతను పేపరు బంతి కింద ఉండ చుట్టి పద్మకి అందకుండా శశి వైపు గిరవాటెట్టాడు. రెండు మూడుసార్లు పద్మకి అందకుండా శశి, గిరిధర్‌లు పేపర్ బంతి విసురుకున్నాక చివరకి శశి గిరవాటెట్టిన బంతిని పద్మ అందుకుంటూ గిరిధర్ చేతుల్లో చిక్కుకుంది.

17

పరీక్ష ఫలితాలు తెలిశాక రఘూ, వేణూ ప్రిన్సిపాల్‌ని చూడ్డానికి వెళ్ళేరు. ఇద్దర్నీ ఆయన ప్రేమతో ఆలింగనం చేసుకున్నాడు. కేవలం ఫస్ట్‌క్లాసే కాకుండా యూనివర్శిటీకి ఫస్ట్ వచ్చినందుకు బంగారు పత కాన్ని కూడా సంపాదించాడు వేణు. మూడు సంవత్సరాల తర్వాత మళ్ళీ ఈ కాలేజీకి వేణూద్వారా, బంగారు పతకం సంపాదించిన గౌరవం దక్కింది. వేణు, రఘు, లిల్లీ, పద్మ ఈ నలుగురికీ విశాఖపట్నంలోనే హౌస్ సర్జెన్సీకి తను సిఫార్స్ చేసే నని కూడా ఆయన చెప్పేడు.

వేణు, రఘు యింటికి తిరిగొచ్చే టప్పటికి, కవి, లిల్లీ, హుస్సేన్ అనే మరో స్నేహితుడూ, వేణూ రఘూల్ని అభినందించడానికి కాసుకుని కూర్చున్నారు. గంగమ్మగారు కాఫీ ఫలహారాలుచేసి, మాదన్న చేతికిచ్చి పైకి పంపింది. అన్నీ బల్లమీద పెట్టి "కవి బాబూ! మీ పరీక్షే మయిందీ?" అంటూ మాదన్న కవిని పలకరించేడు.

"కొద్దిగా పేసయ్యాను" అన్నాడు కవి.

"అంటే కొద్దిగా ఫేలు కూడా అయ్యారన్నమాట"

"ఆఁ ... చాలాభాగం"

"అయితే హుస్సేను బాబుగారూ"

"చచ్చేన్నా. పేపర్లో పడింది బాలక నోటితో కూడా చెప్పాలి!"

"ఇతను కవికి ప్రాణస్నేహితుడు. అంచేత తోడుగా వుండాలని కొద్దిగా ఫేలయ్యాడు" అందీ లిల్లీ అందరికీ ఫలహారం ప్లేట్లు అందిస్తూ.

"మరి. లిల్లమ్మగారూ – పేసయి నందుకు నాకు బహుమతి సంగతి ఏమి చేశారు?"

"వేణు రఘూ ఏమిస్తే నేనూ అదే యిస్తా."

"శభాస్ తల్లీ ... అయితే యీ ముసలాడికి మరో పంచలచాపు బేరం తగిలిందన్నమాట. వెయ్యేళ్ళు చల్లగా వుండాలి తల్లీ. ఇంతకి కవిబాబు గారి దగ్గర బహుమతి ఎప్పుడుచ్చు కుంటానో.

"పేసయ్యాక"

"అంతవరకూ బతికుంటానో వుండనో!"

"పాపం శమించుగాక, కాని ఒక విధంగా నువ్వు చెప్పిందీ నిజమే. ఇప్పటికి ఎనిమిదేళ్ళనుంచి చదువు తున్నాను. కిందింది మేలెంచమన్నారు. ఇంకా యీ కాలేజీకి ఎన్నాళ్ళు రాజపోషకుణ్ణిగా వుండాలో తెలీదు. ఈ పాపిష్టి ప్రపంచంలో నా బహుమతికోసం, అంతవరకూ నిన్ను సజీవుడుగా వేచి వుండమనడం అసమంజసం. అంచేత శిష్యా హుస్సేన్ — మన పేరుమీద మాదన్నకి పదిరూపాయలు ...

"మొత్తం పదిహేనుగురూ. పర్సు పట్రాలేదు. నాదో అయిదు కలిపి మాదన్నకి జమ కట్టండి" అన్నాడు హుస్సేన్ తడుముకోకుండా.

"ఎలాగైనా గురువుకి మించిన శిష్యులు నవాబుగారు!" అన్నాడు మాదన్న కవి యిచ్చిన డబ్బు కళ్ళ

కద్దుకుని తీసుకుని మొల్లో దోపుకుంటూ.

"మమ్మల్ని విద్యాసాగరం నుంచి దరి చేర్చేలాగా భగవంతుణ్ణి ప్రార్థించు" అన్నాడు కవి పర్సు జేబులో పెట్టుకుంటూ.

"తప్పకుండా బాబూ" అంటూ వెళ్ళిపోయాడు మాదన్న.

"సారీ బ్రదర్స్ ... ఈ యేడు మీ రిద్దరూ గట్టెక్కేస్తారనుకున్నాను" అన్నాడు వేణూ, కవి, హుస్సేన్లకి సానుభూతి చూపెడుతూ.


"తా నొకటి తలచిన దైవ మొకటి తలచును. ఏం చేస్తాం, యత్కర్మణా ప్రాప్తం తదనుభోక్తవ్యం అన్నారు. లేకపోతే నేను ఫేలవ్వడమేమిటి. లిల్లీ ప్యాసవ్వడమేమిటి." అన్నాడు కవి.

"నాన్‌సెన్స్. నువ్వు ప్యాసవుతావని ఎవరనుకున్నారూ ?" అంది లిల్లీ.

"ఇంతకీ గుడ్డిలో మెల్లేమిటంటే నన్ను దగా చెయ్యకుండా తోడుగా మా హుస్సేనుగాడు కూడా ఫేలవ్వడం" అన్నాడు కవి హుస్సేను బుజం తడుతూ.

"అసలు నీ స్నేహం మూలాన్నే పరీక్ష హాజామత్ అయింది. అంతా కిస్మత్ భాయీ, కిస్మత్. వేణూగాడు "మాయింటికొచ్చి చదువుకో రా" అంటే ఒద్దు పొమ్మన్నాను. నసీబ్ గాడిదలాగ వెనకాల తంతూంటే బుద్ధి కవిగాడి మీదకి పోతుంది కాని, వేణుగాడి మీదకి పోతుందా. ఇంతకీ దున్నపోతులాంటి రఘుగాడు పేసవగాలేంది నేను పేసవలేనా" అంటూ వాపోయేడు హుస్సేన్.

"నా స్నేహం చేసిన, వాడెవడూ పాసవలేదు. నిన్నుకూడా నా అంత వాణ్ణి చేసేను. నీతో సమానంగా ఈ



పూళ్ళో కట్ జోకరుగాని, పోకర్ గాని, ఆదే మొగాణ్ణి చూపెట్టు నేను మినహా."

"చాలేరా బెవకూఫ్ ! ఆ పేకాట మూలాన్నే యిలా తయారయ్యేను. చివరకి పరీక్ష రోజుల్లో కూడా మూడ్ మూడ్ అంటూ, యీ మూర్ఖుడు పేకాట్లోకి దింపి నన్ను పాడుచేశాడు' అన్నాడు హుస్సేన్ సిగరెట్ ముక్కలాగా గట్టిగా పీలుస్తూ.

"నన్నంటే ఏం లాభంరా శిష్యా; నీకు సరస్వతి అనుగ్రహంలేదు యింతకీ."

"నువ్వు నన్ను ఆవహించేక ఏ దేవత అనుగ్రహిస్తుందిరా!" అన్నాడు హుస్సేన్. అందరూ గొల్లుమని నవ్వారు.

చాలా సేపు పిచ్చాపాటి మాట్లాడుకున్నారు. ఒకళ్ళకొకళ్ళు యివ్వవలసిన పార్టీల సంగతీ హౌస్ సర్జెన్సీ పోస్టింగుల సంగతీ, తర్వాత పై చదువుల సంగతీ. మాటల్లో పద్మ ప్రసక్తి వచ్చింది. పద్మ యిక్కడ ఈ సమయంలో వుంటే పట్టుపగ్గాలుండేవి కావనీ బ్రహ్మాండమైన పార్టీ ఏర్పాటు చేసి వుండునని అన్నాడు కవి. ఫేలయిన వాళ్ళకి సానుభూతి, పేసయిన వాళ్ళకి అభినందనాలు తెలుపుతూ పద్మ మిత్రులందరికి టెలిగ్రాము లిచ్చింది. వేణుకి పంపిన టెలిగ్రాం లిలీ చదివింది అందులో పద్మా గిరిధర్ యిద్దరి పేర్లున్నాయి.

"ఏమిటి! డాక్టర్ గిరిధర్‌కూడా అక్కడ వున్నాడా!" అంది ఆశ్చర్యంగా లిల్లీ.

"ఆయన చంద్రశేఖర్రావుగారికి అతిథి, కాబోయే అల్లుడు" అన్నాడు రఘు.

"నిజంగానా! అరెరె!" అంది లిల్లీ అప్రయత్నంగా.

"అదేమిటి లిల్లీ. అదే నిజమయితే మనం అందరం గర్వించి ఆనందించవలసిన విషయం. పద్మకి అంతకంటె మంచి వరుడు దొరకడు" అన్నాడు వేణు.

"పద్మా, నువ్వూ పెళ్ళి చేసుకుంటారేమోననుకున్నాం" అంది కుండ బద్దలు కొట్టినట్టుగా.

"ఎవరనుకున్నారు! నేనెప్పుడూ అలా అనుకోలేదే! పద్మ నెప్పుడు మిమ్మల్నందర్నిలాగే సోదరభావంతో ప్రేమించాను. అయినా అలాంటి పెళ్ళిళ్ళు పుస్తకాల్లోనూ, సినిమాల్లోనూ అవుతాయి. అలా ఎందుకనుకున్నావో తెలియదు."

"నేననుకోడానికేంలే. మొన్న పరీక్షలముందు ... సరే యింకెందుకు ఆ గొడవ" అని అర్ధోక్తిలోనే మాట మార్చేసింది.

"అనుకోవడంలో తప్పేముంది. లక్షనుకుంటాం. మొన్నటి మొన్నటి వరకూ మూర్తి వసుంధరా పెళ్ళాడతారనుకోలేదూ. తీరా మూర్తిగాడి పెళ్ళి శుభలేఖ చూసేక అందరూ తెల్ల మొహాలు వేశారు, ఒక్క వసుంధర

తప్పు. అందుకే 'మేరేజెస్ ఆర్ మేడ్ యిన్ హెవెన్' అన్నారు. దాన్నే క్లుప్తంగా 'ఘటన' అంటాము" అన్నాడు కవి వ్యాఖ్యానం చేస్తూ.

వాళ్ళందరూ వెళ్ళిపోయిన తర్వాత ఏదో దీర్ఘాలోచనలో రఘూ పెన్సిల్‌తో న్యూస్ పేపర్ మీద పిచ్చిగీతలు గీస్తూ, ఏదో నిశ్చయానికొచ్చి, పెన్సిల్ పేపరుమీదకి గట్టిగా విసిరి "ఇప్పుడు నా కర్థమయింది" అన్నాడు.

"ఇందాకటి లిల్లీ మాటలు గురించి ఆలోచిస్తున్నావా ?" అడిగేడు వేణు.

"ఊఁ! లలిత వెళ్ళిపోడానికి కారణం పద్మే అయి వుంటుంది."

"అనాలోచితంగా పద్మ ఏమైనా అన్నప్పటికీ, ఎక్కడికో పారిపోవల్సిన అగత్యం లేదు లలితకి."

"మన మనుకున్న దానికంటే తీవ్రమైన కారణ మేదయినా వుండి వుండాలి. ఒకవేళ పద్మే లలితని..."

"అసంభవం. ఇన్నాళ్ళు స్నేహం చేసి, పద్మనింత బాగా అర్థం చేసుకున్నా వన్నమాట."

"లలితని పెళ్ళాడతానని వాగ్దానం చెయ్యలేదా ?"

"చేసేను కనకనే, నేను తనని పెళ్ళాడి ఎక్కడ నా భవిష్యత్తుని పాడు చేసుకుంటానో అని వెళ్ళిపోయింది. లిల్లీలాగే తనూ అపోహపడి వుంటుంది"

"ఏమిటీ అర్థంలేని త్యాగం ?"

18

"లిల్లీ నిన్నో విషయం అడుగుతాను. చెప్పాలి," అన్నాడు రఘు హాస్పటల్ కేంటిన్‌లో డ్యూటీ మధ్య విశ్రాంతి తీసుకుంటూ.

"అడుగు."

"ఆ మధ్య వేణూ యింట్లో మనమందరం మాట్లాడుకుంటూ వుండగా పద్మ పెళ్ళి ప్రసక్తి వచ్చినప్పుడు ఏదో అనబోయి మాటలు మింగేశావు. జ్ఞాపకముందా."

"ఇప్పుడా విషయం అడగవలసిన అవసర మే మొచ్చింది."

"వచ్చింది కనకనే అడుగుతున్నాను పద్మ ఎప్పుడైనా వేణూని పెళ్ళాడతానని అందా ?"

"పరీక్షల ముందో రోజున నేనూ లలితా పద్మయింట్లో కబుర్లు చెప్పుకుంటూ 'నువ్వు వేణూని ఎందుకు పెళ్ళాడకూడదూ' అని అడిగేం. తనకేమీ అభ్యంతరం లేనట్టు మాట్లాడింది."

"అప్పుడు లలితక్కడే వుందా?"

"ఉంది. లలిత కూడా పద్మని ప్రోత్సహించింది."

"సరే యిప్పుడర్థ మయింది..."

"ఏమిటి ?"

"వేణూ బ్రతుకు నాశనమవడానికి కారణం."

"వేణు బ్రతుకా ?"

"ఒళ్ళు తెలియని ఆవేశంతో

వాగిన వాగుడు ఫలితం చూడు. ఇదిగో ఇది లలిత వేణూకి రాసిన వుత్తరం."

రఘూ జేబులోంచి వుత్తరం తీసి లిల్లీకి అందించేడు. ఆతృతగా వుత్తరం చదివింది. మొహం వెలవెలబోయింది. "గుడ్ గాడ్. లలితా వేణూ ప్రేమించుకున్నారా ?"

"ఆ సంఘటనే జరక్కపోతే ఈ పాటికి వాళ్ళిద్దరికీ పెళ్ళయి ఉండేది."

"లలిత యిప్పుడెక్కడుందీ ?"

"అసలు వుందో లేదో."

"అలా అనకు రఘూ, లలిత ఎక్కడో అక్కడ వుంటుంది. ఈ ఘోరానికి నేనుకూడా బాధ్యురాల్ని. ఎక్కడున్నా లలితని వెతికి పట్టుకోకపోతే నా నేరానికి శిక్ష లేకుండా పోతుంది. పద్మ కీ విషయం తెలుసా ?"

"ఎందుకు తెలుస్తుందీ తన ప్రణయ విహారాల్లో తనుంది."

"పద్మ తప్పుకూడా ఏమీ లేదు రఘు. నేనే పొరబడ్డాను. నిన్నూ, నన్నూ, ప్రేమించినట్టే వేణూని కూడా ప్రేమించిందన్న విషయం గ్రహించలేకపోయాను."

"ఎవరి తప్పూ లేదు. తెలివి తక్కువలూ, ఆవేశాలూ ఎలాంటి పరిస్థితులకి దారి తీస్తాయో తెలుస్తుంది."

"పద్మా గిరిధర్‌లు పెళ్ళి చేసుకుంటున్నట్టు నీకెలా తెలుసు."

"వేణుకు వుత్తరం రాసింది. యిదుగో చదువుకో" అని అందించాడు. ఉత్తరంలో ఆఖరి వాక్యం యిది.

"ఇంటికి అతిథిగా వచ్చిన డాక్టర్ గిరిధర్ కుమార్ యింటల్లుడు కాబోతున్నారు. ఈ వార్తవింటే అపరిమితంగా సంతోషిస్తావని తెలిసి నీకు ముందే తెలియజేస్తున్నాను. రఘూతో కూడా చెప్పు. లలితని అడిగానని చెప్పు".

"పద్మ"

ఇది చదివి నిర్ఘాంతపోయింది లిల్లీ.
"ఇప్పుడేం చేద్దాం? ఈ సమస్యని పరిష్కరించకపోతే నాకు వేరే చిత్రవధ వుండదు."

"మనం చెయ్యగలిగింది ప్రస్తుతం ఏమీ కనబడదు. ఈ వుత్తరాలు నీ దగ్గరుంచుకుని, సమయంచూసి పద్మకు చూపెట్టు. తన తప్పు తెలుసుకుని పశ్చాత్తాపమేనా పడుతుంది.

19

వేసవి శలవు లయిపోయాయి. పద్మ కూడా ఊటీనుంచి తిరిగి వచ్చింది. గిరిధర్ నెల్లాళ్ళముందే వచ్చేశాడు. హౌస్ సర్జెన్సీ చేసే సంవత్సరం సాధారణంగా ఎవరూ అంత శ్రద్ధ తీసుకోరు. నిజానికి స్వతంత్రంగా వైద్య వృత్తిని స్వీకరించేముందు యిచ్చే నిర్బంధ శిక్షణ ఎంతో ముఖ్యం. ఆ శిక్షణే విద్యార్థిని వైద్యునిగా మారుస్తుంది. ఈ పదవ

కాశాన్ని వేణు అన్ని విధాలా సద్వినియోగం చేసుకుంటున్నాడు. పట్టుదలతో విసుగు—విరామం లేకుండా డ్యూటీలేని టైములో కూడా హాస్పటల్ కెళ్ళి వ్యాధి లక్షణాలూ, మూలం, చికిత్సా మొదలైన విషయాలు మిగతా పెద్ద డాక్టర్లతోనూ, తోటి హౌస్ సర్జన్లతోటి చర్చిస్తూ వుంటాడు.

వారం రోజులయి పద్మ తిరిగి వచ్చినా యింకా హౌస్ సర్జెన్‌గా చేరలేదు దానికి ముఖ్యమైన కారణమేమిటంటే అప్పటికప్పుడే కాలేజీ



లోనూ, హాస్పటల్‌లోనూ పద్మా గిరిధర్‌లు కాబోయే దంపతులన్న వార్త వ్యాపించింది. అంతేకనబడ్డ వాళ్ళకందరికి యీ విషయంలో సమాధాన మివ్వడం కంటే ఏకంగా శుభలేఖలు పంచిపెట్టే ముందరే చేరదామన్న వుద్దేశంతో హాస్పటల్‌కి వెళ్ళటంలేదు. చంద్రశేఖర్రావుగారు పెళ్ళి ముహూర్తం త్వరలోనే పెట్టించడానికి నిశ్చయించుకున్నారు. ఈలోగా ఒక విదేశ రాయబారి తను కూడా తెచ్చుకున్న కారు అమ్మేస్తాడని మిత్రులద్వారా తెలుసుకుని, వీలయితే అదికొని, గిరిధర్‌కి పెళ్ళి బహుమానంగా యివ్వొచ్చునన్న వుద్దేశంతో మద్రాస్ వెళ్ళారు.

డాక్టర్ గిరిధర్ రఘూ, వేణూలను తరచు హాస్పటల్లో కలుసుకుంటూనే వున్నాడు వేణు దీక్షని చూచి మెచ్చుకున్నాడు. మధ్య మధ్య పని కట్టుకుని వేణూ పని చేస్తున్న వార్డులో రోగుల్ని పరీక్షచేసి వేణూ చికిత్సా విధానాన్ని గమనిస్తూ అవసరమైన సలహాల్ని యిస్తూ వుండేవాడు. పద్మ వచ్చినప్పట్నుంచీ ఏ రోజు కారోజే వాళ్ళింటికి వెడదామనుకుని తీరుబడిలేక వెళ్ళలేక పోయాడు. గిరిధర్ రోజూ రమ్మని ఆహ్వానిస్తూండటం, వేణూ రేపు ఎల్లుండీ అంటూ వాయిదా వెయ్యడం అలవాటై పోయింది.

ఓ రోజు వుదయం రఘూ పద్మని చూడటానికొచ్చేడు. గిరిధర్

పద్మా రఘూ తీరుబడిగా కూర్చొని కాఫీ ఫలహారాలు తీసుకుంటూ, హాస్పటల్, కాలేజీ వ్యవహారాలూ, వేసవి సెలవుల విశేషాలు మాట్లాడుకుంటున్నారు. గిరిధర్ తీసిన ఫొటోలు చూడమని ఆల్బమ్ రఘూకి అందించాడు.

"సీనరీస్ చాలా బాగున్నాయ్. కలర్ ఫొటోగ్రఫిలో మీరు 'ఎక్స్‌పర్ట్' అన్నమాట. మంచి 'ఏంగిల్స్'లో తీశారు." అంటూ గిరిధర్‌ని అభినందించాడు రఘు.

"ఊటీలో వున్నన్నాళ్ళూ ఆ 'హిల్ సీనరీస్' చూస్తుంటే నేను స్విట్జర్లెండ్‌లో గడిపిన రోజులు జ్ఞాపకమొచ్చేవి."

"అక్కడ తోడాల్ని చూస్తుంటే ఆయనకి జిప్సీలు జ్ఞాపకం వచ్చేవారు!" అంది పద్మ వ్యంగంగా.

"ఓ. మాతృశ్రీ ... ఉగ్రగాచ్యు లేపన్ప పద్మా..." అన్నాడు రఘూ గిరిధర్ ఊటీలో తీసిన ఫొటో చూసి

"డామిట్!" అంది పద్మ ఆల్బమ్ లాక్కుంటూ.

"ఆ ఫొటో చూస్తుంటే పద్మకే." గిరిధర్ వాక్యం పూర్తి చెయ్యకుండా పద్మ గిరిధర్ నోరు చేత్తో మూసేసింది.

పద్మా గిరిధర్‌ల అనురాగం చూస్తుంటే సంతోషం కలిగినా, వేణూకు జరిగిన అన్యాయం పద్మ గ్రహించక పోవడం రఘుకి చాలా బాధగా అనిపించింది. ఈ విషయం పద్మకి గుర్తుచెయ్యాలన్న ఆత్రుత వేధించింది రఘుని. దానివల్ల పద్మకి కాని, వేణుకి కాని లాభం లేక, పోయినా పద్మ పశ్చాత్తాపపడి వేణుకు తన సానుభూతి ప్రకటించే అవకాశం కలగ చెయ్యాలని అనుకున్న రఘూ యిదేసమయమనుకుని "లలిత వుద్యోగానికి రాజీనామా యిచ్చేసింది తెలుసా" అన్నాడు.

"అదేమిటి. ఇంకా రేపో ఎల్లుండో కలుసుకుందామనుకుంటున్నాను. అసలు యీ వూరు విడిచిపెట్టి వెళ్ళిపోయిందా!" అంది పద్మ ఆశ్చర్యంగా.

"ఎక్కడుందో ఎవరికీ తెలీదు. వేణూకు కూడా చెప్పకుండా వెళ్ళిపోయింది. వేణు కూడా ఎంతో నొచ్చుకున్నాడు. ఇంక ఆ గంగమ్మగారి సంగతి చెప్పనే అక్కర్లేదు బెంగెట్టుకు పోయింది."

"అవును పాపం. కన్నకూతురు కంటే ఎక్కువగా చూసుకునేది."

"ఈ లలితంటే ఎవరూ?" అడిగేడు గిరిధర్.

"మీ కెరుగరు వేణూకి ఏదో దూరపు చుట్టం. మన హాస్పటల్ లోనే నర్సుగా వుండేది. చాలా తెలివైనదీ చురుకైనదీ!" అంది పద్మ.

"ఇంకా విడమర్చి చెప్పాలంటే వేణూకి కాబోయే భార్యన్నమాట" అన్నాడు రఘు పద్మ మొహంలోకి చూస్తూ, ఇన్నాళ్ళకి తన కోరిక నెరవేరిందన్న ధీమాతో.

పద్మ "ఆఁ" అంటూ దిగ్భ్రమతో చేతులో కప్పు ప్లేట్‌లో జారవిడిచింది. ఆనాడు లలిత తన్ను వేణూని పెళ్ళాడమని పదేపదే ప్రోత్సహించడం, తన మనస్సు స్థిర పంచుకుని సమాధానం చెప్పమని నిర్బంధించడ్డం, జ్ఞాపకంవచ్చాయి. లలిత ప్రవర్తనకి కారణం, చేసిన త్యాగం అర్ధమయింది. వేణూకు, లలితకి తనవల్ల జరిగిన అన్యాయం గ్రహించగానే దుఃఖం కట్టలు తెంచుకుంది. తన ఆవేదనని, వుద్రేకాన్ని దాచుకోలేక కళ్ళల్లో నీరు తిరుగుతుండగా, చేతుల్లో మొహం కప్పుకుని చప్పున అక్కడనుంచి లేచి లోపలికెళ్ళిపోయింది.

గిరిధర్‌కి యీ వింత సంఘటనతో మొహం వెలవెలబోయింది. "లలిత వేణూకి కాబోయేభార్య" అని రఘు అనడానికి, దానికంతగా పద్మ ఆవేదన పడటానికి వున్న సంబంధం ఏమిటి! అనేకసార్లు తన ముందు వేణుని పొగడటంలో, పద్మ తన్మయత్వం పొందేది. అనేక సందర్భాల్లో విద్యార్థులుకూడా వేణూ పద్మలను గురించి మాట్లాడే ధోరణి విన్నప్పుడల్లా వాళ్ళు కేవలం స్నేహితులేనా, లేక ప్రేయసీ ప్రియులు కూడానా అన్న అనుమానం గిరిధర్‌కి కలగక పోలేదు. కాని పద్మ తనపై చూపెట్టే గాఢానురాగం అలాంటి ఆలోచనలన్నీ తుడిచి పెట్టేసేది. ఈ సంఘటనతో అతనిలో మళ్ళీ అనుమానం అంకురించింది.

రఘూ ఖిన్నుడయి ఏం చెయ్యడానికి తోచక "పద్మ యింత అప్‌సెట్ అవుతుందనుకోలేదు. దయుంచి కొంచెంవెళ్ళి వోదార్చండి" అన్నాడు గిరిధర్‌తో. "మూడు రఘూ... దుఃఖానికి ఏడవటంకంటే మందులేదు. హృదయ పరితాపం ఏడవగా ఏడవగా చల్లారుతుంది. అంచేత నే నిప్పుడు కలగచేసుకోడం అంత మంచిదికాదు" అని సమాధానం చెప్పి వరండామీదకి వచ్చేశాడు గిరిధర్.

పద్మ తడారని కళ్ళతో రఘూ దగ్గరకొచ్చి తను సాయంత్రం బీచికి వస్తానని, ఆరు గంటలకి వేణూని అక్కడ కొచ్చి తనని కలుసుకోమని చెప్పింది. పద్మని ఓదారుస్తూ కూర్చోడం అసభ్యంగా వుంటుందని రఘూ లేచి వరండామీద కొచ్చేటప్పటికి, అంతకుముందే యీ మాటలు చాటునుంచి వింటున్న గిరిధర్ పదడుగులు వెనక్కివేసి, అప్పుడే వస్తున్నట్టు నటించి రఘూని పలకరించాడు.

"వెళ్ళిపోతున్నావా ?"

"అవును డాక్టర్. గుడ్‌నైట్."

"వెరి గుడ్‌నైట్. ఇన్‌డీడ్."

20

గిరిధర్ అనుమానం పెనుభూతం రూపం దాల్చింది. సాయంత్రం రహస్యంగా బీచ్‌కి వెళ్లేడు. పద్మ ఒంటరిగాయిసుక తిన్నెమీద కూర్చుని, వేణూ కోసంనిరీక్షిస్తోంది.

పద్మకి కనబడకుండా దూరంగా ఓ పడవ చాటున కూర్చున్నాడు గిరిధర్ పేపర్ చదువుతన్నట్టు నటిస్తూ. నిర్ణీత సమయానికి వేణు పద్మ దగ్గరకి వచ్చి కూర్చున్నాడు. గిరిధర్ యిది గమనించి బైనాక్యులర్స్‌తో పడవ చాటునుంచి వాళ్ళిద్దర్నీ చూస్తూ వున్నాడు.

పద్మ తలదించుకుని నేలమీద వేళ్ళతో గీతలు గీస్తూ ఏదో ఆవేదనతో మాట్లాడుతూవుంది. వేణు పద్మని సముదాయించే ప్రయత్నంలో ప్రశాంతంగా మాట్లాడుతున్నాడు. పద్మ మొహంలోనూ మాటల తీరులోనూ వుద్రేకం కనబడుతోంది. పావుగంటవరకూ అలాగే మాట్లాడుకున్నారు. వేణు ధైర్యంగా వుండమన్నట్టు పద్మ చేతిని తనచేత్తో చరిచి లేవబోయాడు. పద్మ ఏదో ఆవేశంలో వేణు రెండు చేతులూ తన చేతుల్లోకి తీసుకుని వాటితో తన మొహం కప్పుకుంది. వేణూ పద్మని ఓదార్చి చేతులు తప్పించుకున్నాడు. ఈ దృశ్యం చూసేటప్పటికి గిరిధర్ అనుమానం బలపడింది. ఉద్రిక్తుడయి అక్కణ్ణుంచి లేచి వెళ్ళిపోయాడు.

పద్మా వేణు పద్మ ఇంటికొచ్చేరు. దారిపొడుగునా పద్మ వేణూని క్షమించమని ప్రార్థిస్తూనే వుంది. వేణూ పద్మ నేరం ఏమీ లేదనీ, అంత తొందరపడి తనతో చెప్పకుండా వెళ్ళిపోవడం లలితదే తప్పన్నీ చెప్పి, ఓదార్చడానికి ప్రయత్నించేడు. పద్మ వేణుని గదిలో కూర్చోపెట్టి లోపలి కెళ్ళింది. వేణు సోఫామీద కూర్చుని పక్కనున్న అల్బమ్‌లో ఫొటోలు చూస్తూ కూర్చున్నాడు. తరవాత తన దృష్టి అక్కడ కవర్లో వున్న ఫోటోలమీద పడి, అవి పైకితీసి చూశాడు. అవి గిరిధర్ ఫొటోలు. బొటానికల్ గార్డెన్స్‌లో పద్మ తీసింది. అందులో ఒక పోజ్ చాలా బాగుండటం చూసి అది ఖాళీ స్టాండ్ ఏదైనా వుంటే అందులో పెడదామన్న ఉద్దేశంతో షెల్ఫ్ మీదున్న స్టాండ్‌లకేసి చూశాడు. ఏదీ ఖాళీగా లేదు ఒక స్టాండ్‌లో తన ఫొటో వుండటం చూసి, తన ఫొటో చూసి, అది తీసేసి, అందులో గిరిధర్ ఫొటో పెడదామన్న వుద్దేశంతో దాన్నితీసి సోఫాలో కూర్చుని సద్దుతూ వున్నాడు. అదే సమయానికి గిరిధర్ పిల్లిలాగా అడుగులేసుకుని అక్కడికొచ్చి, తొంగిచూసి, తన ఫొటో ఫ్రేంలోంచి తీసి వేణు తన ఫొటో పెట్టుకోడానికి ప్రయత్నిస్తున్నాడనుకుని, అనుమానపడి "సరదా తీరిందా!" అన్నాడు వ్యంగ్యంగా.

"ఓ గుడీవినింగ్ డాక్టర్. చూశారా యీ ఫ్రేంలో మీ ఫొటో పెడితే ఫ్రేము క్కూడా అందం వచ్చింది" అన్నాడు వేణూ ఫొటోకేసి చూస్తూ. గిరిధర్ మొహంకేసి అంతవరకూ చూడలేదు.

"గెటౌట్." అని గిరిధర్ గర్జించేవరకూ వేణు దృష్టి గిరిధర్ మీదికి ప్రసరించలేదు. తర్వాత వేణు చేతులో వున్న ఫొటో ఫ్రేం లాక్కుని సోఫా

పక్కనున్న ఒల్లకింది అగలోకి గిరిధర్ విసిరేటప్పటికి నిర్ఘాంతపోయేడు గిరిధర్ ఏదో ఆవేశంలో వున్నట్లు గ్రహించి "క్షమించండి. డాక్టర్ మీరేదో ఉద్రేకంలో ... అనబోతుండగా గిరిధర్ "నిన్నా క్షమించడం! నిన్ను చిత్రవధచేసినా పాపంలేదు" అన్నాడు.

"డాక్టర్!"

"పిల్లి కళ్ళుమూసుకుని పాలు తాగుతూ లోకం గుడ్డిదనుకుంటుందట."

"మీరేదో ఆవేశంలో వుండి పొరపాటు పడుతున్నారు."

"పొరపాటుయిన్నాళ్ళూ పడ్డాను ఇవ్వాళే నీ రంగు బయట పడింది."

"నే చేసిన నేరమేమిటో చెబితే నా సంజాయిషీ యిచ్చుకుంటాను."

"నీ సంజాయిషీ అక్కర్లేదు, సమాధానం అక్కర్లేదు. నీలో ఇంకా ఆత్మగౌరవమేమైనా, మిగిలివుంటే తక్షణం యిక్కణ్ణుంచి బయటికి పో."

"తొందర పడుతున్నారు."

"తొందర పడబట్టే బయటపడ్డాను. లేకపోతే అగాధంలో మునిగేవాణ్ణి."

"మీ ప్రవర్తనకి పశ్చాత్తాపపడే క్షణం రాకపోదు సెలవు"

అదే సమయానికి పద్మవచ్చి గిరిధర్ మొహంలోకి, వేణూ మొహంలోకి చూసి, ఏదో తుఫాను చెలరేగిందని గ్రహించింది. తలదించుకుని మౌనంగా బయటికి వెళ్ళిపోతున్న వేణునిచూసి నిర్ఘాంతపోయి, వేణూ అంటూ కేకేసి, గుమ్మంకేసి నాలుగడుగలేసేటప్పటికి, గిరిధర్ పద్మని రెక్కపట్టుకుని లాగి, గుమ్మం తలుపు వేసి అడ్డంగా నిలబడ్డాడు.

"ఏమిటిదంతా!" అంది పద్మ దిగ్భ్రమతో.

"ఇప్పుడు నువ్వు వాడి వెనకాలే పరిగెట్టావంటే, నీతోబాటే, నీ ఆత్మగౌరవం, వంశమర్యాద, పేరు ప్రతిష్టలూ వీధికెక్కుతాయి."

"ఏమిటీ విపరీత ధోరణి!"

"మీ విపరీత చర్యల ఫలితం!"

"ఇప్పుడు వేణూ చేసిన నేరమేమిటి!"

"నేరమో గౌరవమో నీకే తెలియాలి. ఫ్రేంలో నా ఫోటో తీసేసి, తన ఫోటో పెడుతున్నాడు."

"పొరపాటు పడ్డారు. అసలందులో వేణూ ఫోటోయే వుండేది."

"ఊఁ ... యిప్పటికైనా నీ నిజస్వరూపం తెలుసుకో కలిగేను.

"చాలా వింతగా మాట్లాడుతున్నారు. ఇప్పటికి మీరు చేసిన అవమానమే చాలు. అసలు ఏమిటి మీ ఉద్దేశం?"

"ఏమిటి నీ వుద్దేశం! ఇటు నాతో ప్రేమ కలాపం, అటు వేణుకోసం విరహతాపం! ఇలా ఎన్నాళ్ళు రహస్యంగా రెండు జీవితాలు గడపదల్చుకున్నావు?"

"ఆఁ!"

"నటనతో నా కళ్ళు కప్పడానికి నువ్వుచేసే ప్రయత్నం నిష్ఫలం. పొద్దున్న రఘూ వచ్చి వేణు లలితనే పెళ్ళాడతాడంగానే ఎందుకలా గిలగిల కొట్టుకుని మూర్ఛపోయినంత పని చేశావు? రఘుతో సాయంత్రం వేణుతో రహస్య సమావేశానికి ఏర్పాటు చేసుకోవడం ఎందుకు? సాయంత్రం వేణు కాళ్ళు చేతులు పట్టుకుని ఏడవ్వల్సిన అగత్యం యేమిటి? ఇక్కడ నేను ప్రత్యక్షంగా చూసిన నేరం నీ మీ దెబ్బుకోవడంలో నీ ఉద్దేశమేమిటి? కాలేజీకి కొత్తవాణ్ణి కదా అని కంట్లో కారంకొట్టి నాతో ప్రేమ నటించి, అంతస్తుకోసం, నన్ను పెళ్ళాడి స్నేహం పేరుతో నీ ప్రేమ కలాపాలు వేణూతో ..."

"ఆపండి. ఇక ఆపండి స్నేచేసిన తప్పు ఇప్పుడర్థమయింది. పొద్దున్నే నేనీ విషయం మీకు చెప్పివుంటే అనుమానంతో సి. ఐ. డి. లాగ నన్ను వెంబడించే శ్రమ మీకు తప్పివుండేది. ఇప్పుడైనా ఒక్కటి మాత్రం నమ్మండి. మీరనుకున్నట్టుగా నాకూ వేణూకు మధ్య ఏవిధమైన రహస్య సంబంధం లేదు!"

"లాభంలేదు పద్మా, నాకళ్ళతో చూసిందీ నా చెవులతో విన్నది అబద్ధమని నమ్మించలేవు. ఒక్కటి మాత్రం మరచిపోలేను. ఏరి కోరి నిన్ను వరించి గర్వించాను. కాని వంచించేవు ఇంతకీఅది నాదురదృష్టం. మీయింటికి అతిథిగా వచ్చిన నాకునిన్ను నిందించే అధికారంలేదు. ఇప్పటికే ఆవేశంలో మితిమీరే . ఇంతటితో నీ జీవిత గ్రంథంలో గిరిధర్ అధ్యాయంముగిసిందనిగుర్తుంచుకో" అంటూ గిరిధర్ తలుపు తీసుకుని బయటకు వెళ్ళబోయాడు. పద్మ గిరిధర్ రెండు కాళ్ళూ చేతుల్తో పెనవేసుకుని అతన్ని వారించడానికి ప్రయత్నించింది.

"చాలా సులభంగా నాకో సందేశాన్నిచ్చి వెళ్ళిపోతున్నారు. కాని మరచిపోకండి. ఏ పాపం ఎరుగని నన్ను మీ అనుమానాలకి ఆవేశాలకి బలిచేసి నా జీవితం నవ్వులపాలు చేస్తున్నారు."

"చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుని లాభంలేదు.

"నామాట నమ్మండి. వేణూని ఎప్పుడూ సోదరునిగా ప్రేమించాను. కాని జరిగింది యిది. ఒకరోజున లలిత వేణూని ప్రేమిస్తోందని తెలియక ఏదో ఉద్రేకంలో వేణూ భవిష్యత్తుకోసం, వేణూని పెళ్ళాడటానికైనా సిద్ధంగా వున్నానని లలిత ముందరన్నాను. అదే నిజమనుకుని లలిత వెళ్ళిపోయింది. ఆ విషయం పొద్దున్న తెలుసుకుని లలితా వేణూల ప్రేమ జీవితాల్ని భగ్నంచేసిన నా నేరాన్ని క్షమించడానికి సాయంత్రం వేణూని కలుసుకున్నాను. ఇంతకంటే నేనే పాపం ఎరగను" అని దీనంగా బతిమాలింది.

"అయితే చాలా గ్రంథం నడిచిందన్నమాట. ఇంతకీ మునిగిపోయిం

దేమీ లేదు. ఏ ఆశయంతో లలితని వెళ్ళగొట్టేసన్నావో ఆ ఆశయాన్ని నెరవేర్చు. ఇటు నువ్వూ వేణూ సుఖపడతారు. అటు లలిత హృదయం శాంతిస్తుంది.

గిరిధర్ పద్మ చేతులు తప్పించుకుని తలుపుతీసి బయటికొచ్చి, షేడీలుకుని కాలితో తలుపు తన్ని మూసేసి చరచర నడిచి, అప్పటికే తన సామాన్లన్నీ సర్దివుంచిన కారువైపు వెళ్ళేడు.

21

ఈ సంఘటన తన జీవితంలో ఎలాంటి పరిణామాలకి దారి తీస్తుందోనని వేణూ ఆందోళన పడటం మొదలెట్టేడు. తనకంటే అభాగ్యురాలు పద్మ. గిరిధర్ అనుమానం ఎటువంటి భయంకర తుఫానుకు పద్మని గురి చేస్తుందో, దాన్ని ప్రతిఘటించడానికి కావల్సిన మనోబలం లేని పద్మ జీవితం ఎలా పరిణమిస్తుందోనని అతని భయం. గిరిధర్‌కి, పద్మకి కూడా ఆవేశం ఎక్కువ, ఆలోచన తక్కువ. సమస్య లేని సాఫీ జీవితాలకి అలవాటు పడ్డారేమో, ఏ మాత్రం గాయపడినా సహించలేని సున్నితమైన మనస్సులు వాళ్ళవి. పరిస్థితులు పరిణామానికి ఎవరు బాధ్యులు. తన ఆశయాన్ని, ప్రేమనీ అర్థం చేసుకోలేక ఏదో త్యాగం చేస్తున్నాననుకుని అర్థాంతరంగా మాయమైంది లలిత. తన మీదుండే స్నేహాతిశయంతో తనని పెళ్ళాడమని పద్మని ప్రోత్సహించింది లిల్లీ. అవ్యక్తమైన అనురాగాభిమానాలతో సరేనంది పద్మ. తోటి స్నేహితుడికి జరిగిన అన్యాయాన్ని భరించలేని ఆవేశంలో సమయా సందర్భాలు గ్రహించలేక పద్మా గిరిధర్‌ల ముందు ఈ ప్రస్తావన తీసుకొచ్చేడు రఘు. నిజానికి వీళ్ళందరూ ఏదో విధంగా ఈ అనర్థానికి దోహదం చేశారు. వీటికన్నిటికీ వాళ్ళకి తనమీదుండే అనురాగాభిమానాలే కారణం.

పరిస్థితుల ప్రభావం మూలంగా సంక్రమించిన ఈ సమస్యని పరిష్కరించడం తన శక్తికి అతీతం. పద్మా గిరిధర్‌ల మధ్య రేగిన మనస్పర్ధలు, ఈ పరిస్థితుల్లో తనేమాత్రం కలగజేసుకున్నా మరింత ప్రబలుతాయి కాని సమసిపోవు.

ఇలా ఆలోచించుకుంటూ వుండగా రఘు వచ్చేడు. వేణు హాస్పటల్‌కి బయలుదేరే ప్రయత్నంలో బట్టలు వేసుకుంటూండగా, రఘు టేబుల్ అంచున కూర్చుని చేతులో వున్న స్టెతస్కోపు ఆడిస్తూ, ఆలోచనలో వుండి శూన్యంలోకి చూస్తూ "నాకు మొదట్నుంచీ అనుమానంగానే వుంది... పద్మ యిలాంటి తెలివి తక్కువ ఏదో చేసే వుంటుందని" అన్నాడు.

"ఈ విషయం కెలకడం నీది తప్పు. ఇంతకీ నా విచారమల్లా, నా మీద అనుమానంతో గిరిధర్ కుమార్ పద్మని దగా చేస్తాడేమో నని."

"అయినా నీ కసలు మతేలేదు. అప్పుడే కుండ బద్దలు కొట్టినట్టు 'ఇదిగో నా ఫొటో తీసేసి, నీ ఫొటోయే యిందులో పెడుతున్నా నయ్యా, అనవసరంగా గింజుకోకు' అని చెప్పేయ్య వలసింది."

"అక్కడే పొరపాటు పడుతున్నావు. ఇప్పుడు నన్ను అనుమానిస్తున్నాడు. పద్మ నా ఫోటో పెట్టుకుందని ఆ ఆవేశంలో పద్మని అనుమానిస్తాడు అది అంతకంటే ప్రమాదం.

"అనవసరంగా నేరం నీమీద పెట్టుకున్నావు. కాని జరగేదెలా జరక్క మానదు. ఇంతకీ ఈ వారం రోజుల్నుంచీ పద్మ హాస్పిటల్ కి రాక పోవడం, గిరిధర్ వేరే బంగళా తీసుకోవడం చూస్తే, యిదేదో అంత త్వరగా తేలేటంత, తేలిగ్గా కనబడటంలేదు... సరేలే పోదాం. పది దాటింది

ఇంతలో మాదన్న వార్తాపత్రిక పట్టుకొచ్చేడు. రఘూ పేజీలు తిరగేస్తూ వుంటే "కలరా పొజిషన్ ఎలావుంది చెప్పు. ఇవాళ మీటింగ్ కూడావుంది. హెడ్ లైన్స్ చదువు" అన్నాడు వేణు.

"విశాఖ జిల్లాలో కలరా భీభత్సం. 12 గ్రామాల్లో యింతవరకూ 817 గురికి తగిలింది. అందులో 312 మంది మరణించారు. డాక్టర్ శ్రీదేవి అధ్వర్యాన 'వైద్య సహాయ సంఘం' వైద్య సహాయ నిధి మొత్తం వసూలు రు. 4884/- యువక వైద్యులంతా ముందంజవేసి సమయోచితమైన వైద్య సహాయం చెయ్యాలని" ఆరోగ్య శాఖామంత్రి విజ్ఞప్తి"

"సరే పద."

(సశేషం)

చందాదారులకు మనవి

పాత చందాదారులు తిరిగి చందా పైకం పంపేటప్పుడు మీచందానెంబరు, అడ్రసు వివరంగా వ్రాసి మాతో సహకరించ ప్రార్థన.

మేనేజింగ్ ఎడిటర్.

చిత్రరధుని

చైత్రయాత్ర

వీరాభిమన్యు

ముందుమాట: మనకూ సిసిల్ బి. డి మిల్ లు వున్నారు.

మనమూ యుద్ధాలను పెద్ద ఎత్తులో తీయగలం.

మనలోనూ కాలానికి, కాలప్రవాహానికి ఎదురీదే "వీరు" లున్నారు.

మన మార్కెట్ పరిమితమే అయినా అపరిమితమైన ఆకర్షణలు, ఆడంబరాలూ సాధించే "అభిమన్యులూ" మనరంగంలో వున్నారు.

రాజలక్ష్మి ప్రొడక్షన్స్ "వీరాభిమన్యు" చూచిన మీదట ఆంధ్ర సినీ కళాభిమానికి తలపునకు వచ్చి గర్వించే అంశాలు అవి. ఆంధ్ర హాలివుడ్ లో, ఏ ఎమ్. జి. ఎమో, ఏ సిసిల్ డి. మిల్ లనో చేర్చి తీసిన చిత్రం "వీరాభిమన్యు" అనే టట్లుంది. ఊహా దృశ్యాలు, సెట్లు; సమూహ దృశ్యాలు, యుద్ధాలు, ట్రిక్ ఫొటోగ్రఫీ, వాటన్నింటిని మించి హృదయంలో శాశ్వత ముద్రలువేసే ప్రణయ, ప్రళయ, విరహ, తత్వ సన్నివేశాలు అందులో ఇమిడి వున్నవి. ఆంధ్ర చలనచిత్ర చరిత్రలో "భారీ యుగం" ప్రారంభించిన కీర్తి సుందరలాల్ నహతా, ఢూండీ, వి. మధుసూదనరావులకు దక్కుతుంది.

అసలు మాట: పద్మవ్యూహంలో చొరబడటం సుభద్రా గర్భంలోవున్న అభిమన్యుడు వినడంతో "వీరాభిమన్యు" చిత్రం పునాది వేసుకొని, ఆంధ్రమహాభారతంలో తిక్కన విరచిత పర్వాలలో నాలుగింటిని- విరాట, ఉద్యోగ, భీష్మ, ద్రోణ పర్వములను- అమృతఖండములను చేసి శ్రీకృష్ణ భగవానుని విశ్వరూప విశిష్ట (వర్ణ) ప్రదర్శనంతో, నీతితో, శాంతితో, తత్వంతో, ఆనందపరత్వంతో సమాప్తమౌతుంది.

దుర్యోధన (రాజనాల) కుమారుడు లక్ష్మణకుమారుని (నాగరాజ్) రధముతో వెంబడించిన అభిమన్యుడు (శోభన్ బాబు) ఉత్తరను (కాంచన) కలుసుకొని, మనః క్రీడ ... అన్న ఘటోత్కచుని (నెల్లూరు కాంతారావు) సహాయంతో జలక్రీడ

గావించి, నల్లమామ (శ్రీకృష్ణుడు రామారావు) మాటలు "వల్ల" అని తుదకు శిరసావహించి, చెరసాలజీవితం గడిపి, చెరలోనే ఉత్తరతో మధు మోహ విశ్వయాత్ర గావించి, దక్షిణ గోగ్రహణమును ఎదిరించి, ఉత్తరను పరిణయమాడి, పంచ పాండవుల (ధూళిపాళ, దండమూడి, కాంతా రావు ప్రభృతులు) పంచచేరి, కృష్ణ రాయబారం విఫలంకాగా, కురు క్షేత్ర మహా సంగ్రామంలో, పద్మ వ్యూహంలో వీర ప్రవేశం గావించి, శకుని (కె. వి. ఎస్. శర్మ) మాయో పాయంవల్ల చతుర్దిశ ఘోరదాడికి బలిపోయి, వీరస్వర్గ మలంకరించిన మీదట తండ్రీ బిడ్డల మధ్యే ఏ బంధాలూ లేవని చెప్పడంతో "వీరాభిమన్యు" అనుక్షణ ఆనంద చిత్రము ఆంధ్ర విజయ పతాకకు "శుభం" అంటుంది.

ముగింపు మాట : శోభన్‌బాబు, కాంచనల సినీ జీవితానికి కాంచన మార్గం వేసింది "వీరాభిమన్యు".

ఉత్తరాభిమన్యుల ప్రథమ సమా గమంలో మౌన ద్వంద్వ గేయగాన ఘట్టం, కృష్ణ రాయబారంలో కృష్ణ మాయ, హెచ్చరికల దృశ్యాలు, ఉత్తరాభిమన్యుల ప్రేమజీవిత చరమ రాత్రి సన్నివేశం, సర్ప, గరుడ, ధుర్గ వ్యూహ ఘట్టాలు దర్శకుడు వి. మధుసూధనరావును అత్యున్నత స్థానానికి ఎత్తినవి.

నిర్మాణపు విలువలలో "వీరాభి మన్యు" అనుపమ చిత్రం. నహతా, దూండీలు నిత్యాభినందనీయులు.


తెరపై, తెరవెనుక కనిపించే ముఖ్య వీరత్రయం — త్రీ ఆర్స్ (ముగ్గురు) - రామారావు, (సము ద్రాల) రాఘవాచార్య, రవికాంత్.

అభిమన్యు ఆంధ్రుల అభిమానమే కాదు నిఖిలభారత అభిమానమూ పొందగలదు.

కొత్తతార జయలలిత

పి. ఏ. పి. వారి "మనుషులు — మమతలు" జయలలిత అనే నవ యువ తారను తెలుగు రంగానికి పరిచయం చేస్తున్నది. 16–17 సంవత్స రాల వయసుకల ఈ 'జయ' ఈ వరకే కన్నడ, తమిళ రంగము లలో 'విజయ' తార అయినారు.

సంధ్య కుమార్తె, సంధ్యకన్న సుకు మారి అయిన ఈ లలిత పి. ఏ. పి. వారి కన్నడ "ఇల్లరికం"లో నాయిక. శ్రీధర్ "వెన్నిర ఆడై" కలర్ చిత్ర 'సుకన్య'. ఎమ్. జి. ఆర్. స్టారర్ "ఆయిరిత్తుల్ ఒరువన్"లో వర్ణ వన్నె లాడి. కాన్వెంట్ లో చదివి మెట్రిక్యులేషన్ ను డిస్టింక్షన్ తో 'జయి'ంచిన ఈ జయలలిత భారత దేశంలో ఈ మధ్యనే తీసిన ఒక ఆంగ్ల కథా చిత్రంలో కూడా నటిం చారు. ఏ. వి. సుబ్బారావు నిర్మా తగా, ప్రత్యగాత్మ దర్శకుడుగా తీర్చి దిద్దిన "మనుషులు–మమతలు" రిచ్ నెస్‌కు కొత్త నిర్వచన మిస్తున్నది.



"వీరాభిమన్యు"లో కాంతారావు, ఎస్. వరలక్ష్మి, శోభన్‌బాబు, కాంచన

శ్రీమతి జమున

పుట్టిల్లు జమున అత్తిల్లు శ్రీమతి అయింది. మన ఆగస్టు సంచిక వెలువడేసరికి కుమారి నిప్పాణి జమున. ఈ సంచికలో శ్రీమతి జె. జమునా రమణారావు అయింది. జమునకు, రమణరావుకు తిరుమలదివ్య క్షేత్రంలో వివాహం ఆగస్టు నాలు గవ తేదీన జరిగింది. అన్ని రంగాల వారూ వచ్చారు. ఢిల్లీనుంచి కన్యా కుమారివరకు, అధికారులనుంచి అనధి కారులవరకు, మంత్రులనుంచి సినిమా యంత్ర గోత్రికుల వరకు ఎందరో పంపిన టెలిగ్రాములు 'మినియేచర్ తిరుమల' అంత అయి నవి. ఆరవ తేదీ సాయంకాలం మద్రాను మైలాపూర్‌లో జరిగిన "రిసెప్షన్" కు సినిమా, ప్రభుత్వ, న్యాయస్థాన పెద్దలే ముందు వచ్చి

వెండితెర ఫంక్షన్‌కు కొత్త గ్లామర్ యిచ్చారు. పెళ్ళి ఎలా జరిగిందో ఒక్కముక్కలో చెప్పాలీ అంటే, జమున పుణ్యమా అని నాల్గవ తేదీన శ్రీ వేంకటేశ్వరుని ధర్మదర్శనం భక్తులకు అతి సులభంగా లభించింది. ఆ మధ్య అంతటి పలచటి, చిన్న 'క్యూ'లు (భక్తుల వరసలు) లేవు. వెండితెర మాయ అది.

కుమారి జమున 'ఇలవేల్పు', 'పెళ్ళినాటి ప్రమాణాలు', 'ఇల్లరికం', 'మా యింటి మహాలక్ష్మి', 'ఉషా పరిణయం', కృష్ణప్రేమ', 'పెళ్ళికాని పిల్లలు', 'పెళ్ళి తాంబూలం', 'నాదీ ఆడజన్మే', 'తోడూ-నీడా' వంటి పేరుకల చిత్రాలలో నటించి 'కుమారి మనసులనే' కాక 'శ్రీమతి మనసులను' కూడా తెరపై అనుభవించి వున్నారు. కుమారి శ్రీమతి అయినా ఇప్పుడీ తెరజీవితం విడిచిపెట్టబోవడం లేదు.

'అమ్మా' అన్న పిలుపు మాధుర్యాన్ని తెరపై జమున ఎన్నో పర్యాయాలు చవి చూచి వుండవచ్చు. వదినగా, పెంచినతల్లిగా, వినతల్లిగా, తల్లిగా ఆమె ఆ అమృతపు సంబోధకు పాత్రమై వున్నారు. కుమారి అయినా పరిణతి చెందిన అటువంటి గౌరవప్రద పాత్రలో, సందుపాత్రలో పెద్దముత్తైదువు పాత్రలో రాణించినంతగా ఇతరభూమికలలో రాణించలేదనే చెప్పాలి, పరిణతికల నటనను పుణికి పుచ్చుకొన్నందువల్లనే నవయౌవని జమున యితరభూమికలలో నమస్కారాలకు పాత్రమైనారు.

కొన్ని చిత్రాలలో ఆమె ముసలి భర్తకు పడుచు పెళ్ళాము అయినారు. అయినా ఆ భూమికలను ఆమె నిర్వహించిన తీరుచూస్తే ఆ యా భూమికలకే గౌరవం ఇనుమడించేటట్లున్నది. కవి కల్పించిన పాత్రలకు కొత్త కీర్తి, గౌరవకళ తెచ్చిన నటి కుమారి నిప్పాణి.

రామినీడు 'మా యింటి మహాలక్ష్మి'లో జమున ఆ కళ తెచ్చారు. తిలక్ 'ఈడూ-జోడూ'లో అటువంటి పాత్రను మెప్పించారు. ఆయన 'మా గోపి', 'ముద్దుబిడ్డ' వెన్న మనసు పాత్రకు కన్నె మనసుల జమున జలతారు పూత నిచ్చారు. ఆదుర్తి 'తోడూ-నీడా'లోను తల్లి కాని మహాతల్లిగా, నూరు వన్నెల గృహిణిగా జమున 'నట గృహాలక్ష్మి' ఒప్పారింది.

ఆయా భూమికలలో శాంత, కరుణ రసములను జమున జలపాతంలా స్రవింపజేశారు

అప్పగింతలు, అన్నపూర్ణ, నాగుల చవితి, కీలుబొమ్మలుకూడా ఆ కుమారికి నటనలో రాకుమారి స్థాయినిచ్చినవి

జమునలో స్వాభావికంగా తిరుగుబాటు తనం వుంది. అబల మాట ఆమెకు నిర్వచనం కాదు. చిన్నతనం నుంచి ప్రజానాట్యమండలి ఉడుకురక్తపు నాటకాల్లో నటించారు. ఆమెలో నాడూ, నేడూ (శ్రీమతి అయ్యేవరకు) ప్రవహిస్తున్నది ఉడుకురక్తం. తలవంచని తరుణి. క్రమశిక్షణ కలకన్నె, ముక్కు కునూటిగాపోతారు. పెద్ద కళ్ళు. దోరబాగా తెలుసు. బెదరేకళ్ళు కాదు. బెదరించే కళ్ళు; కంఠం కంచు మ్రోత. ఖంగు మంటుంది. అక్షరం అక్షరం పలుకుతుంది. 'ఏయ్', 'రా', వంటి 'మూగమనసులు' మాట సప్తమ స్వరంలో పలుకుతుంది.

సినిమారంగంలో నటిగా బ్రతకడానికి ఇంతకుమించిన అనర్హతలు మరి లేవు. అయినా జమున జయించుకు వచ్చింది. 'మూగ మనసులు'లో ఆమె అసలు మనసులు బైటపడడంవల్లనే 'గౌరి' చిరంజీవి అయింది. అటువంటి పాత్ర సాంఘికాలలో వున్నప్పుడే జమున రాణించారు. నృత్యం నిషేధం. 'మంగమ్మ శపథం' జానపదంలో రాణించవలసినంతగా రాణించలేక పోవడానికి కారణాలు అవే.

కొంచెం తక్కువ మోతాదులో అయినా ఎదిరించి నిలబడే పాత్రలలో — పుట్టిల్లు, ఇల్లరికం, పెళ్ళి తాంబూలం, దొరికితే దొంగలు మొదలైన చిత్రాల భూమికలలో — జమున రాణించారు.

పల్లె పిల్లగా నటించినా, ఒస్తీ భామ వేషం వేసినా, నిరుపేదగా ఉండవలసినా, సిరికల శ్రీలక్ష్మి పాత్ర ధరించవలసి వచ్చినా అన్నిరంగులకూ



నూతన వధువు జమున

సరిపోయే హంగులు జమునలో అమరి వున్నవి.

ఉషా పరిణయం, ఇల్లరికం, గుండమ్మ కథ, పూజాఫలంలో గ్లామర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకొన్నట్లు 'కీలుబొమ్మలు'లో గ్లామర్ లెస్ పాత్రలోనూ కళాభిమానులను ఆకట్టుకొన్నారు. మేటి హీరోలనుంచి కొత్త హీరోలవరకు అందరితో నటించె సమప్రజ్ఞా చూపకలిగారు. అలానే తలనెరిసిన దర్శకుని నుంచి కొత్తగా చిత్రం తలపెట్టిన దర్శకుని వరకు అందరి యజ్ఞ యజ్ఞంగా సమిధ వేశారు.

మొన్న అదుర్తి సన్మాన సభలో జమున అన్నారు. "తెనెమనసులు తారలు సరాసరి టిక్కెట్టుతో స్టార్ డమ్ అందుకొన్నారు. మేము చిన్న పాత్రలనుంచి ఒక్కొక్క మెట్టు ఎక్కి దిగుతూ, పడుతూ, ఎక్కుతూ పైకి వచ్చాము" అని.

డాక్టర్ రాజారావు శిక్షణతో జమున వెండితెర చూసేటప్పటికి భానుమతి, అంజలి, జి. వరలక్ష్మి, జానకి రంగంలో మంచి స్థానంలో వున్నారు. సావిత్రి, కృష్ణకుమారి పైకి వస్తున్నారు

వారిముందు "అప్రెంటిస్" వంటి సినీ తారా జీవితం ప్రారంభించిన జమున, ఎదిరించి మాట్లాడే స్వభావం కల "మూగమనసు", తన పంత మెన్నెగ్గాలనే "మంగమ్మ", తాపట్టిన కుందేటికి మూడు, ఏడూ-బై-ఎనిమిది (3 7/8) కాళ్ళే వున్నవనే "ఉష" దాదాపు పధ్నాలుగేళ్ళు సినిమా రంగంలో వుండగలిగి రత్నమాత, రంభ, రక్కసి పాత్రలకు రమ్యగమ్యం (స్థానం) సంపాదించుకో గలిగారూ అంటే అదే ఆ అబల సబలత్వానికి ప్రబల నిదర్శనం.

దేవత

ఏకో ఒక కొత్తదనం — కొట్టవచ్చినట్టు కనిపించే కొత్తదనం- వుంటే సాంఘిక చిత్రం విజయవంతం కాక మానదు.


రేఖా అండ్ మురళీ ఆర్ట్స్ తెలుగు రంగంలో — స్ట్రెయిట్ టేక్ చిత్రాలలో—సావిత్రి ద్విపాత్రాభినయం ఒక కొత్త (ఫస్ట్).

సినిమా హీరోలు కావాలని కలలు కనేవారు, గణిత శాస్త్రలోకంలో తారలు నటించిన చిత్రాల సంఖ్యా శాస్త్రంలో దిట్టలైనవారు, మేటి తారలతో వారి వారి వారి ఇళ్ళలో గోష్ఠి జరిపినవారు, కలలు నిజ జీవితంలో ఫలించనివారు, తెలుగు నాడులో కోకొల్లలుగా వున్నారు. అయితే అటువంటివారి కలలు, కఠిక సత్యాలు తెరపై చూపించడం ఒక కొత్త (ఫస్ట్)

"దేవత" లో ఈ కొత్తలు ఉత్తమం. 4991 మీటర్ల నిడివి చిత్రంలో సగానికిపైగా ఆక్రమించినవి ఇవే.

చిత్ర విజయానికి ఈ కొత్తదనాలే మెత్తటి మెట్లు అయినవి.

స్త్రీలను దేవతగా ఆరాధించిన పరమ పురుషుని గాథ "దేవత". మనిషిని పోలిన ఈ మంచిమనిషి ప్రభావం వలన దేవతకు అసలు నిర్వచనం తెలుసుకొని తనూ దేవత స్థాయి నందుకునేందుకు మొదటి అడుగు వేసింది.



ప్రసాద్ ప్రొడక్షన్స్ "ఇల్లాలు"లో,
గీతాంజలి, కొత్తనటుడు కె. వి. నాగేశ్వరరావు

విశిష్టతలు: హాస్యనటుడు 'ప్రేమ' పద్మనాభం సమర్పించిన ఈ చిత్రానికి ముఖ్య ప్రాణాలు రెండింటి గురించి ఆరంభంలోనే ఉదహరించడమైనది కాగాపోగా చెప్పదగినవి టైటిల్సు. సాంకేతిక నిపుణుల పనితనం వాటితోనే సూచించారు. ప్రతి ఫ్రేమును స్ఫటిక స్వచ్ఛతతో పద్మవు సౌందర్యంతో తీర్చిదిద్దారు.

ఇతర ఆకర్షణలు ఎన్నివున్నా కథను సంసారపక్షంగా లాగుకొని వెళ్ళతంతో, కుటుంబ బంధాల మాధుర్యం చిత్రించడంలో రచయితయొక్క, దర్శకునియొక్క విన్నాణం కానవస్తుంది.

లెక్చరర్ జీవిత కథా ఘట్టంలోని పరిణామాన్ని రామాయణ కథా ఘట్టంతో కలపడంలో నేర్పు కనిపిస్తుంది.

రెండు మూడు పాటలు, వాటి సాహిత్య సంగీతాలూ మధురం.

నటీ నటులలో దేవత పేరును సార్థకం చేసేటట్లుగా నటన సాగిం

వారు సావిత్రి. ఒకేపోలిక కల ఇద్దరు తరుణులమధ్య అనేక సమస్యలకు లోనైన పురుషోత్తముడుగా రామారావు ఉత్తమంగా నటించారు.

పద్మనాభం అన్ని చిత్రాలలో నటన ఒక ఎత్తు, ఈ చిత్రంలో నటన ఒక ఎత్తు

* ప్రత్యేకించి పేర్కొనదగు సాంకేతిక నిపుణులు :

నిర్మాత : బి. పురుషోత్తం, దర్శకుడు : కె. హేమాంబరధరరావు, కళా దర్శకుడు : బి. యస్. కృష్ణ, ఛాయాగ్రహణ దర్శకుడు : ఎమ్. జి. సింగ్, రచయిత : వీటూరి

చిన్న సాంకేతిక వర్గంతో వచ్చిన పెద్ద చిత్రం "దేవత".

'నందీ అవార్డులు'

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు నందీ అవార్డులు "డాక్టర్ చక్రవర్తి", "కీలుబొమ్మలు", "గుడిగంటలు" అందుకొన్నవి. ఆ వరసలోనే గణ్యస్థానాలు నిర్ణయమైనవి.

• • •

హరిబాబు మృతి

వాహినీ కాలంనుంచి వెలుగులో వుండి, 1965 వరకు అగ్రస్థానంలో వున్న ఆహార్య నిపుణుడు హరిబాబు ఆగస్టు మూడవ తేదీ రాత్రి మద్రాసులో పరమపదించారు.

చలన చిత్ర వార్తలు

రహస్యం చిత్రానికి మద్రాసు సామాగ్రి

ఆగస్టు ఆరవ తేదీన హైదరాబాద్‌లోని కొత్త స్టూడియో సదరన్‌మూవీటోన్‌లో "రహస్యం" జానపద చిత్రం షూటింగ్ ప్రారంభించడానికి చివరక్షణంవరకు నిర్మాతలు మద్రాసు హైదరాబాద్‌లమధ్య "విమానం-పరుగులు" సాగిస్తూనే వున్నారు. ముందు తారలను, టెక్నిషియనులను 20 మందికిపైగా మద్రాసునుంచి ఒక్క విమానంలో పంపారు. ఈస్ట్‌మన్ కలర్ చిత్రం కాబట్టి, మూవీటోన్ కొత్త స్టుడియో కాబట్టి మద్రాసునుంచి భారీ లైట్లు, ఇతర పరికరాలు హుటాహుటిగా తరలించవలసి వచ్చింది. ముహూర్తం వేళకు వాటిని మద్రాసునుంచి హైదరాబాదుకు చేర్చేందుకు కార్లను "జెట్" ధోరణిలో నడిపారు. ముందు ఎంత ఆందోళన చెందితే ప్రారంభోత్సవం అంత పసందుగా ప్రశాంతంగా జరిగింది. ప్రణాళికామంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి శుభం పలికారు. ముఖ్యసహకార ఛాయాగ్రహణ దర్శకుడు కె. ఎస్. రామకృష్ణారావు మొదటి షాట్‌కు నాగేశ్వరరావుపై లైట్ ఎరేంజిచేసి, దూరములు కొలిచి డైరెక్టర్ ఆఫ్



శ్రీ దేవి ప్రొడక్షన్స్‌వారి "పరమానందయ్య శిష్యులు కథ"లో ఎన్. టి. రామారావు, ఎల్. విజయలక్ష్మి

సినిమటోగ్రఫీ పి. ఎల్. రాయ్‌చే "గ్రీన్ సిగ్నల్" తీసుకొన్నారు. చెన్నారెడ్డి, శంకరరెడ్డి చిత్రం కెమెరాకు స్విచ్ ఆన్ చేయగా నాగేశ్వరరావు రంగుల బింబం ఫిల్ముకు అమూల్యాభరణమైనది. దర్శకుడు వేదాంతం రాఘవయ్య, సంభాషణలు : సదాశివబ్రహ్మం, పాటలు : మల్లాది రామకృష్ణశాస్త్రి, సంగీతం : ఘంటసాల, కళ : టి. వి. ఎస్. శర్మ. నాయికలు బి. సరోజాదేవి, తారాగణంలో ఇంకా ఎస్. వి. రంగారావు, నాగయ్య, లింగమూర్తి, కాంతారావు, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి లంకసత్యం, సి హెచ్. నారాయణరావు, కృష్ణకుమారి, జి వరలక్ష్మి, గిరిజ వున్నారు.

"చిలకా గోరింక"

కొత్త సంస్థ, కొత్తనటుడు వెరసి "చిలకా గోరింకా" అయినారు. ఆత్మ

ఆర్ట్స్‌వారి ఆ చిత్రం కృష్ణంరాజు అనే నూతన నటుని పరిచయం చేస్తున్నది. ఆగస్టు ఆరవ తేదీని సారధి స్టుడియోలో షూటింగ్ ప్రారంభమైంది. శ్రీ ఎ. వి. సుబ్బారావు (పి. ఏ. పి.) ఎమ్. కె. రాజు కెమెరాకు స్విచ్ ఆన్ చేశారు. శ్రీ శ్రీ క్లాప్ కొట్టారు. పినిశెట్టి మొదటి షాట్ తీశారు. నిర్మాత, దర్శకుడు కె. ప్రత్యగాత్మ, రచన: ఆత్రేయ, సంగీతం: రాజేశ్వరరావు, కళ: జి. వి. సుబ్బారావు, కూర్పు: సంజీవరావు, తారాగణంలో రంగారావు, అంజలి, కృష్ణకుమారి, వాసంతి, రమణారెడ్డి కలరు. 10 వ తేదీతో షూటింగ్ షెడ్యూలు పూర్తి అయింది.

హైదరాబాద్ చలనచిత్ర విశేషాలు

హైదరాబాద్ సారథీ స్టుడియోస్ చలన చిత్రాల వివరాలివి:

ఆత్మ గౌరవం

అన్నపూర్ణావారు "ఆత్మగౌరవం" నిర్మిస్తున్నారు. సంక్రాంతికి విడుదల చెయ్యాలని నిర్మాత డి. మధుసూదనరావు సంకల్పం. దర్శకుడు: కె. విశ్వనాథ్. ఈ యూనిట్‌లో నాగేశ్వరరావు, కాంచన, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, చ[illegible] అల్లు [illegible]మలింగయ్య, రాజశ్రీ, సూర్యకాంతం, సెల్వరాజ్, రాజేశ్వరరావు, భమిడిపాటి రాధాకృష్ణ, దాశరధి, ఆరుద్ర, సి. నారాయణరెడ్డి, కొపరాజు, జి. వి. సుబ్బారావు వుండగలరు.

పూలరంగడు

అన్నపూర్ణావారి "ఆత్మగౌరవం" తదుపరి చిత్రం "పూలరంగడు" ఆదుర్తి సుబ్బారావు, నాగేశ్వరరావు, ముళ్ళపూడి యూనిట్ ముఖ్యులు.

కన్నె మనసులు

బాబూ మూవీస్ చిత్రం — "కన్నె మనసులు". కథ: ఆదుర్తి, ముళ్ళపూడి, సంభాషణలు: ముళ్ళపూడి, ఆదుర్తి, పి. ఎల్. రాయ్, జి. వి. సుబ్బారావు, రామమోహన్, కృష్ణ, సుకన్య, సంధ్య యూనిట్‌లో ముఖ్యులు. సారథి: సి. సుందరం. అత్యధికభాగం ఔట్‌డోర్‌లో — బహుశా శ్రీశైలం వనప్రాంతంలో — షూట్ చెయ్యబడుతోంది. రియలిస్టిక్ పిక్చర్‌గా పేరు సంపాదించగలదు.

ఆస్తిపరులు

జగపతివారి "ఆస్తిపరులు" స్క్రిప్టు ఒక రూపానికి వచ్చింది. రాజేంద్రప్రసాద్, వి. మధుసూదనరావు, ఆత్రేయ, అక్కినేని నాగేశ్వరరావు య[illegible]నిట్ ముఖ్యులు.



జెమినివారి "ఆడబ్రతుకు"లో దేవిక, కాంతారావు

రవీంద్ర ఆర్ట్స్

రవీంద్ర ఆర్ట్స్ వారు తమ్మారెడ్డి కృష్ణమూర్తి సారధ్యంలో నిర్మిస్తున్న సాంఘికంలో ఆగస్టు రెండవ వారంలో మరొక షూటింగ్ షెడ్యూల్ జరిగింది. ఎ. నాగేశ[illegible]రావు, గుమ్మడి, రేలంగి, లింగమూర్తి, కృష్ణకుమారి, సూర్యకాంతం, హేమలత, టి. చల[illegible]రావు, ముళ్ళపూడి, సి. నాగేశ్వరరావు యూ[illegible]ట్ ముఖ్యులు. దర్శకుడు: వి. [illegible]ధుసూదనరావు.

పద్మశ్రీ తదుపరి చిత్రం

"ప్రేమించి చూడు" నిర్మాతలు వెంటనే "పెళ్ళాడి చూడు" తరహా చిత్రం తీయబోతున్నారు. వి. వెంకటేశ్వర్లు, పి. పుల్లయ్య, ముళ్ళపూడి ఇప్పటికి "పెళ్ళి పెద్దలు"

"[illegible]టి యుద్ధం"

అనుపమవారి "[illegible]" [illegible]

((హరనాథ్) వివాహం, శోభనపు రాత్రి అతడు వేశ్య పెళ్ళాయ్ (విజయలక్ష్మి) గృహానికి వెళ్ళడం మొదలైన దృశ్యాల్ని మెజస్టిక్ స్టూడియోలో చిత్రీకరించారు. బ్రహ్మన్నగా రామారావు, నలగామ రాజుగా గుమ్మడి, నాగమ్మగా భానుమతి, మాంచాలగా జమున నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు గుత్తా రామినీడు. నిర్మాతలు : డి. సూర్యనారాయణ, వై. లక్ష్మయ్య చౌదరి, టి హనుమంతరావు

మరికొన్ని చిత్రాల షూటింగ్

శ్రీ శంభూ ఫిలిమ్స్ వారి 'ఆంధ్ర మహావిష్ణు కథ' నిర్మాణం మెజస్టిక్‌లో శరవేగంతో సాగుతున్నది. ఆంధ్ర నాయక శత్రుకూటంలోని దుష్ట మంత్రి (లింగమూర్తి) పరివారంలో కొన్ని దృశ్యాలు చిత్రీకరించారు రంగారావు, రామారావులపై కొన్ని దృశ్యాల చిత్రీకరణ ఇతకుముందు జరిగింది. జమున వర్క్ చాలా జరుగవలసి వున్నది. రచన పింగళి నాగేంద్రరావు, దర్శకుడు శేఖర్. నిర్మాత దగ్గుబాటి లక్ష్మీనారాయణ చౌదరి.

• • •

రాజ్యం ప్రొడక్షన్స్ 'శకుంతల'లో (మెజెస్టిక్ స్టుడియోస్) ద్వితీయార్థంలో, సెప్టెంబర్‌లో రామారావు (దుష్యంతుడు) కాల్‌షీట్‌లను ఏకధాటిగా వినియోగించు కొంటున్నారు. అదే సమయానికి సరోజాదేవి (శకుంతల) కాల్‌షీట్లు కూడా లభించినవి. ఏడెనిమిది పెద్ద సెట్‌లమీద సెప్టెంబర్ అంతంలోగా షూటింగ్ శరవేగంతో సాగవలసి వున్నది. నవంబర్‌లో చిత్రం విడుదల చెయ్యాలని నిర్మాతల సంకల్పం. తప్పితే మార్చినెలే. దర్శకుడు : కమలాకర కామేశ్వరరావు. నిర్మాతలు : లక్ష్మీరాజ్యం, శ్రీధరరావు, రచన : సముద్రాల రాఘవాచార్య.

• • •

'శ్రీకృష్ణ పాండవీయం': ఎన్. ఏ. టి. అండ్ రామకృష్ణా కంబైన్స్ వారి ఈ చిత్రం వాహినిలో ఆగస్టు ప్రథమార్థ మంతటా షూటింగ్ జరిగింది. సంక్రాంతి విడుదల. దర్శకుడు : రామారావు, నిర్మాత : త్రివిక్రమరావు, రచన : సముద్రాల రాఘవాచార్య

• • •

అలయా వారి "పీలునామా"లో (వీనస్) ముసుగు మనిషితో జగ్గయ్య భయంకర పోరాటం ఆగస్టులో చిత్రీకరించారు. సెప్టెంబర్‌లో విడుదల. దర్శకుడు : హేమాంబరధరరావు.

• • •

చిన్ని బ్రదర్స్ వారి "సతి సక్కుబాయి"లో (వీనస్) సక్కుబాయి (అంజలి) వివాహానంతరం తల్లిదండ్రులు (పుష్పవల్లి, మహంకాళి)



ప్రసాద్ ఆర్ట్సు పిక్చర్సువారి "మనుష్యులు-మమతలు" చిత్రంలో నాగేశ్వరరావు, సావిత్రి

కాశీపతి (రంగారావు) ...ంటు పంపడం మొదలైన ఘట్టాలు చిత్రీకరించారు. చిత్రం విడుదల – సెప్టెంబర్. దర్శకుడు : వేదాంతం రాఘవయ్య.

• • •

జగ్గయ్య విదేశ పర్యటన

సెప్టెంబర్ ... కార్క్ (ఐర్లెండు)లో జరిగే అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి పంపె నిమిత్తం 'ఆకిలు బొమ్మలు' ... (9 ... అడుగులలోపు) చిత్రం తయారైంది. ఆగస్టుమధ్యకు బొంబాయిలో ఆంగ్లం సబ్ టైటిల్సు వేసి 'ప్రతి'సిద్ధం చేశారు. ఆంగ్లంలోకి సంభాషణలను అనువదించింది గుడుగు రామారావు. ఎస్. ఎన్. రావు, గంగాధరరావు, జగ్గయ్య ఐర్లాండు వెళ్ళగలరు.

ఫిలింఫాన్స్ బహుమతులు

మద్రాసు ఫిలిం ఫాన్స్ ... వారు 1964 లో ...

ఉత్తమ చిత్రాలకు, కళాకారులకు ఆరవ తేదీన మద్రాసులో అవార్డులు అందజేశారు, స్వయంగా రాలేక పోయినవారు తమ ప్రతినిధులచే బహుమానాలు తెప్పించుకొన్నారు. ఉత్తమ చిత్రంగా 'అమరశిల్పి జక్కన్న' ఉత్తమ దర్శకుడుగా ఆదుర్తి (మూగమనసులు), ఉత్తమ నటుడుగా నాగేశ్వరరావు (జక్కన్న) ఉత్తమ నటిగా జమున (మూగమనసులు) ఎన్నికైనారు.

□□□
